LGTV

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్

ఎడిటర్: చిలకమర్రి రెంరెడ్డి

ద్విభాషా దినపత్రిక

www.localguidenews.com

లోకల్ గైడ్ www.localguidenews.com తెలంగాణ

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.

ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి



8977761499/9110308094

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,293 | పేజీలు -12 | మంగళవారం - 17 - నవంబర్ - 2026 | వెల రూ.2/-

కరువును అధిగమించేందుకు ప్రత్యేక ఆర్థిక సాయం చేయండి

రాష్ట్రంలో 365 మండలాల్లో కరువు పరిస్థితులు

- ప్రధాని మోదీకి సీఎం రేవంత్‌రెడ్డి వినతి
- పంటలు నష్టపోయిన రైతన్నలను ఆదుకోవడానికి, గ్రామీణ ఉపాధిని పెంచడానికి సహకరించాలి
- రాష్ట్ర సాగునీటి ప్రాజెక్టుల వివాదాల పరిష్కారానికి, అనుమతుల విషయంలో చొరవ చూపండి
- తుమ్మిడిహెట్టి నిర్మాణానికి మహారాష్ట్రను ఒప్పించండి
- సమ్మక్క--సారలమ్మ బరాజ్‌కు ఛత్తీస్‌గఢ్ నుంచి ఎన్‌వోసీ ఇప్పించండి
- ఎఫ్ఆర్‌బీఎం రుణ పరిమితిని 3.5 శాతానికి పెంచాలన్న సీఎం



న్యూఢిల్లీ: ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలో నెలకొన్న తీవ్ర కరువు పరిస్థితులను అధిగమించేందుకు తక్షణమే రూ.30 వేల కోట్ల ప్రత్యేక ఆర్థిక సాయం అందించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఆదివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మిగతా 2 లో



ఏపీలో రెండో విడత పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

- నవంబర్ 29న పోలింగ్, అదే రోజు ఓట్ల లెక్కింపు
- ఈ నెల 18 నుంచి 20 వరకు నామినేషన్ల స్వీకరణ
- రెండో దశలో 4,960 సర్పంచ్, 49,224 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు
- మొత్తం మూడు విడతల్లో రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ ఎన్నికల నిర్వహణ

కాంగ్రెస్, భాజపా తెలంగాణ నేతలకు

ఆత్మగౌరవం లేదా?: కేటీఆర్



హైదరాబాద్: భాజపా, కాంగ్రెస్ పార్టీలకు చెందిన తెలంగాణ నేతల్లో పదవీ గౌరవం, ఆత్మగౌరవం, హుందాతనం అనేవి అరుదైన లక్షణాలుగా మారిపోయాయని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. ఈ అంశంపై ఆయన ఎక్స్‌లో ఆదివారం పోస్టు పెట్టారు. "గాంధీ కుటుంబానికి ముఖ్యమంత్రి అంగరక్షకుడిలా వ్యవహరించడం, రాహుల్‌గాంధీ బైక్ వెనుక పీసీసీ అధ్యక్షుడు, మంత్రులు సహాయకుల లాగా పరుగులు తీయడం ఒకవైపు ఉంటే.. మరోవైపు రాష్ట్ర భాజపా నాయకులు కేంద్ర మంత్రి అమిత్‌షా పాదాలకు మొక్కడం, ఆయన చెప్పులు మోసుకెళ్లడం వంటి చర్యలు రాజకీయ నేతల పదవీ గౌరవానికి, ప్రజాప్రతినిధుల హుందాతనానికి ఏమాత్రం తగవు. ఆత్మగౌరవం అనే పునాదిపై తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. దీనిని ఈ రెండు జాతీయ పార్టీలు ఎప్పటికీ అర్థం చేసుకోలేవు" అని కేటీఆర్ విమర్శించారు.



కేంద్ర మంత్రులతో సమావేశం.. ఖరారైన చంద్రబాబు ఢిల్లీ టూర్

- ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులతో భేటీ అయ్యే అవకాశం
- రాష్ట్రానికి సంబంధించిన కీలక అంశాలపై చర్చించనున్న ముఖ్యమంత్రి
- ఒక్కరోజు పర్యటన ముగించుకుని రాత్రికి తిరుగు ప్రయాణం

గాజా విషయంలో నెతన్యాహు మోసం: ఆత్మకథలో బైడెన్ కీలక వ్యాఖ్యలు



ఏపీకి మరో తుపాను గండం.

. ఈ నెల 20న విశాఖ-బాపట్ల మధ్య తీరం దాటే అవకాశం



బంగాళాఖాతంలో బలపడుతున్న వాయుగుండం

తీవ్ర తుపానుగా మారి ఏపీ తీరం వైపు రాక

కోస్తాంధ్ర, రాయలసీమలో భారీ నుంచి అతి భారీ వర్షాలు

గంటకు 145 కి.మీ వేగంతో బలమైన గాలుల ముప్పు

అమరావతి: ఏపీకి మరో తుపాను ముప్పు పొంచి ఉంది. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం బలపడి తీవ్ర తుపానుగా మారనుందని, ఇది ఈ నెల 20వ తేదీన విశాఖపట్నం-బాపట్ల మధ్య తీరాన్ని దాటే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించింది. ఈ తుపాను ప్రభావంతో రాష్ట్రంలోని కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో భారీ వర్షాలు, బలమైన గాలులు వీచే ప్రమాదం ఉందని హెచ్చరించింది. ప్రస్తుతం ఈ వాతావరణ వ్యవస్థ ఆగ్నేయ, నైరుతి బంగాళాఖాతంలో కేంద్రీకృతమై ఉంది. ఇది విశాఖపట్నానికి సుమారు 960 కిలోమీటర్ల దూరంలో ఉందని అధికారులు తెలిపారు. ఈ వ్యవస్థ వాయవ్య దిశగా కదులుతూ సోమవారం (నవంబర్ 16) నాటికి తుపానుగా, మంగళవారం (నవంబర్ 17) నాటికి తీవ్ర తుపానుగా మారనుందని ఐఎండీ అంచనా వేసింది. మిగతా 2 లో

ఈ నెల 20న కోస్తాంధ్రను తాకనున్న తీవ్ర తుపాను

ఆర్టీజీఎస్ కేంద్రంలో అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష

- అధికారులకు చంద్రబాబు కీలక ఆదేశాలు
- బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం
- ఈ సాయంత్రానికి తుపానుగా మారే అవకాశం
- గోదావరి, కృష్ణా, గుంటూరు సహా పలు జిల్లాలపై ప్రభావం
- ప్రభావిత ప్రాంతాలకు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు



అమరావతి: ఈ నెల 20వ తేదీన కోస్తాంధ్ర తీరాన్ని తీవ్ర తుపాను తాకనుందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. తుపాను ముప్పు పొంచి ఉన్నందున క్షేత్రస్థాయిలో అవసరమైన అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. అమరావతిలోని సచివాలయంలో ఉన్న ఆర్టీజీఎస్ (రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ) కేంద్రం నుంచి ఆయన అధికారులతో తాజా పరిస్థితిపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం బంగాళాఖాతంలో కేంద్రీకృతమై ఉన్న తీవ్ర వాయుగుండం క్రమంగా బలపడుతోందని, ఇవాళ సాయంత్రానికి ఇది తుపానుగా మారే అవకాశం ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. దీని ప్రభావంతో ఈ నెల 19, 20 తేదీల్లో కోస్తాంధ్ర తీర ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే వీలుందని తెలిపారు. గతంలో వచ్చిన అర్నబ్ తుపాను తరహాలోనే దీని తీవ్రత కూడా ఉండే అవకాశం ఉందని అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. రానున్న తుపాను ప్రభావం ప్రధానంగా అంబేద్కర్ కోనసీమ, కాకినాడ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాలతో పాటు మిగతా 2 లో

బిల్కిస్ బానో కేసు.. 17 ఏళ్ల జైలు తర్వాత ఇద్దరు దోషులకు సుప్రీంకోర్టు బెయిల్

17 ఏళ్లకు పైగా జైలులో ఉండటంతో జీవిత ఖైదు సస్పెండ్

దోషుల్లో ఒకరైన జోషి వికలాంగుడు కావడాన్ని పరిగణనలోకి తీసుకున్న కోర్టు



వీరి ముందస్తు విడుదలను 2024 జనవరిలో సుప్రీంకోర్టే రద్దు చేసిన వైనం

విజయవాడలో రామోజీ ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానోత్సవం.. హాజరైన అమిత్ షా, చంద్రబాబు, పవన్


విజయవాడలో రామోజీ ఎక్సలెన్స్ అవార్డుల వేడుక

ముఖ్య అతిథిగా విచ్చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా

చంద్రబాబు, పవన్ కల్యాణ్‌కు ఘన స్వాగతం

తొమ్మిది రంగాల్లో విశిష్ట వ్యక్తులకు పురస్కారాలు

అవార్డు గ్రహీతలకు పది లక్షల నగదు బహుమతి



సమాజ అభివృద్ధిలో ఉపాధ్యాయుల

భాగస్వామ్యం కీలకం

- ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వారి కుటుంబాలకు చేరేలా సూచనలు అందించాలి
- అభివృద్ధి చేయడమే లక్ష్యంగా 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను నిర్మిస్తున్నాం
- తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు విద్యారంగంలో గేమ్ ఛేంజర్లు అవుతాయి
- ఎస్టీఎఫ్ రాష్ట్ర విద్యా మహాసభల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



ఖైరతాబాద్, న్యూస్‌టుడే: విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దటంలో ఉపాధ్యాయులది కీలక పాత్ర అని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఉపాధ్యాయులు పాఠాలతో పాటు విద్యార్థులకు మానవీయ, కుటుంబ విలువలు నేర్పిస్తూ, సామాజిక స్పృహ పెంచుతూ సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ ఖైరతాబాద్‌లోని విశ్వేశ్వరయ్య భవన్‌లో నిర్వహించిన స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ (ఎస్టీఎఫ్) రాష్ట్ర విద్యా మహాసభలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'విద్యతోనే సామాజిక పరివర్తన సాధ్యం. ఉపాధ్యాయులు విద్యార్థులకు చక్కని విద్యాబోధనతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వారి కుటుంబాలకు చేరేలా సూచనలు అందించాలి. ప్రభుత్వ మిగతా 2 లో

శబరిమల యాత్రకు వేళాయె.. రోజుకు 80 వేల మందికి దర్శనం



- శబరిమలలో ప్రారంభమైన వార్షిక మండల-మకరవిళక్కు యాత్ర
- మంగళవారం వేకువజాము నుంచే అయ్యప్ప దర్శనానికి భక్తుల అనుమతి
- రోజుకు 80 వేల మంది దర్శించుకునేలా ఆలయ బోర్డు ఏర్పాట్లు
- పంబ, సన్నిధానం వద్ద 5 వేల మంది పోలీసులతో పటిష్ఠ బందోబస్తు

2లో

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చంద్రమౌళి రంగిశెట్టి
www.localguidenews.com

తెలంగాణకు పొంచి ఉన్న తాగునీటి ముప్పు..
శ్రీశైలంలో తగ్గుతున్న నీటి మట్టం

హైదరాబాద్: శ్రీశైలం జలాశయంలో నీటి నిల్వలు ప్రమాదకర స్థాయికి పడిపోవడం, కృష్ణా-గోదావరి నదీ యాజమాన్య బోర్డుల (కేఆర్ఎంబీ, జీఆర్ఎంబీ) సమావేశాలు నిరంతరం వాయిదా పడుతుండడం నేపథ్యంలో.. తెలంగాణలో తాగునీటి సంక్షోభం పొంచి ఉందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌తో నీటి పంపకాల సమస్యలు ఇంకా పరిష్కారం కాకపోవడంతో రానున్న వేసవిలో హైదరాబాద్‌తో పాటు దక్షిణ తెలంగాణ జిల్లాలకు నీటి ఇబ్బందులు తప్పవని భావిస్తున్నారు. ప్రస్తుతం శ్రీశైలం జలాశయం నీటిమట్టం 829.10 అడుగులకు చేరింది. పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా, కనీస నీటిమట్టం (834 అడుగులు) కంటే దిగువకు పడిపోయింది. మొత్తం 215.80 టీఎంసీల సామర్థ్యానికి గాను కేవలం 48.57 టీఎంసీలు మాత్రమే నిల్వ ఉన్నాయి. జూరాల, సుంకేసుల, హంద్రీ నదుల నుంచి ఇన్‌ఫ్లోలు పూర్తిగా నిలిచిపోయాయి. నవంబర్ మొదటి తొమ్మిది రోజుల్లోనే 3.03 టీఎంసీల మేర నిల్వలు తగ్గాయి. ఎల్‌నినో ప్రభావం వల్ల ఈ ఏడాది వార్షిక ప్రవాహాలు 218 టీఎంసీలకు మాత్రమే పరిమితమయ్యాయి. రానున్న రోజుల్లో ఆవిరి కావడం, వేసవి డిమాండ్ పెరగడం వల్ల రిజర్వాయర్‌పై ఒత్తిడి మరింత పెరిగే అవకాశం ఉంది. మరోవైపు, మే నెల నుంచి జరగాల్సిన 21వ కేఆర్ఎంబీ సర్వసభ్య సమావేశం వరుసగా వాయిదా పడుతూ వస్తోంది. చివరిసారిగా 2025 జనవరి 21న ఈ సమావేశం జరిగింది. అటు అజెండాపై రెండు రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో 18వ జీఆర్ఎంబీ సమావేశం కూడా నిలిచిపోయింది. దీంతో తాగునీటి కేటాయింపులపై కేఆర్ఎంబీ త్రిసభ్య కమిటీ ఎలాంటి నిర్ణయం తీసుకోలేకపోతోంది. జనాభా ప్రాతిపదికన లేదా 50:50 నిష్పత్తిలో నీటి కేటాయింపులు చేయాలని తెలంగాణ కోరుతోంది. కల్వకుర్తి, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ద్వారా ఉమ్మడి మహబూబ్‌నగర్‌కు 5 టీఎంసీలతో పాటు, జూలై వరకు హైదరాబాద్, నల్గొండ, ఖమ్మం అవసరాలకు మొత్తం 46 టీఎంసీల తాగునీటిని కేటాయించాలని తెలంగాణ పట్టుబడుతోంది.

బిర్సా ముండా పోరాట స్ఫూర్తి భావితరాలకు ఆదర్శం

రాంనగర్: భగవాన్ బిర్సా ముండా పోరాట స్ఫూర్తి భావితరాలకు ఆదర్శమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. బిర్సా జయంతి సందర్భంగా భాజపా తెలంగాణ రాష్ట్ర ఎస్టీ మోర్చా ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై జన్‌జాతీయ గౌరవ దివస్ ఉత్సవాల ర్యాలీ నిర్వహించారు. స్వామి వివేకానంద విగ్రహం నుంచి కొమురం భీం విగ్రహం వరకు ర్యాలీ సాగింది. అనంతరం కొమురం భీం విగ్రహం వద్ద బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. తాను కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రిగా ఉన్న సమయంలో రాంచీలోని పాత సెంట్రల్ జైలును బిర్సా ముండా స్మారక మ్యూజియంగా అభివృద్ధి చేయడంలో భాగస్వామికావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. బ్రిటిష్ పాలకులు బిర్సా ముండాను అదే జైలులోనే బంధించారని తెలిపారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి అద్దంకిగా మారిన నక్సలిజాన్ని కేంద్రం నిర్మూలించిందన్నారు. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు మాట్లాడుతూ.. బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా జల్, జంగల్, జమీన్ హక్కుల కోసం బిర్సా ముండా చేసిన పోరాటం చిరస్మరణీయమని కొనియాడారు. ఎంపీలు ఈటల రాజేందర్, లక్ష్మణ్ మాట్లాడుతూ.. గిరిజనుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షుడు రవినాయక్, మాజీ ఎంపీ సీతారామ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం..
సీఎం చంద్రబాబు సమీక్ష

అమరావతి: బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర వాయుగుండంపై సచివాలయంలో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. సాయంత్రానికి తుపానుగా బలపడే సూచనలున్నాయని అధికారులు ఆయనకు వివరించారు. ఈ నెల 19, 20 తేదీల్లో కోస్తాంధ్ర తీరంలో వర్ష సూచనలు ఉన్నట్లు తెలిపారు. పరిస్థితిని అంచనా వేస్తూ.. ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం సూచించారు. కేంద్ర బృందం సిఫారసులను అమలు చేయాలని ఆదేశించారు. అర్నబ్ తరహాలోనే ఈ తుపాను ప్రభావం చూపే అవకాశం ఉందని, కోనసీమ, కాకినాడ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు సహా వివిధ జిల్లాల్లో ప్రభావం ఉంటుందని అధికారులు ఆయనకు వివరించారు.

రైతులు, జాలర్లు అప్రమత్తంగా ఉండాలి: అచ్చెన్న

తుపాను దృష్ట్యా రైతులు, జాలర్లు అప్రమత్తంగా ఉండాలని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. తుపాను ప్రభావంతో పంటలకు నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 23.87 లక్షల హెక్టార్ల పంటలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. తీరప్రాంత 10 జిల్లాల్లో 9.51లక్షల హెక్టార్ల పంటల రక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. " 16 జిల్లాల్లోని 2.69 లక్షల హెక్టార్ల ఉద్యాన పంటలపై పర్యవేక్షణ ఉంటుంది. కోతకు సిద్ధమైన పంటలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి. ఇప్పటికే 30,635 బోట్లు సురక్షితంగా తీరం చేరాయి. ఉద్యాన పంటలకు నష్టం జరిగితే వారంలో పూర్తి వివరాలు ఇవ్వాలి" అని అచ్చెన్నాయుడు తెలిపారు.

ఎక్కడున్నా మిమ్మల్ని పట్టుకుంటాం
ఆ యూఎస్ కమాండర్లకు ఇరాన్ హెచ్చరిక

ఢిల్లీ: ఇరాన్ పై అమెరికా-ఇజ్రాయెల్ దాడి చేసిన తొలిరోజే మినాబ్‌లోని ఓ పాఠశాలను టార్గెట్ చేయడంతో 160 మందికి పైగా చిన్నారులు, 14మంది టీచర్లు ప్రాణాలు కోల్పోయారు. అమెరికా తప్పిదంతోనే ఆ దాడి జరిగినట్లు గతంలో పలుమార్లు వార్తలు వచ్చాయి. దీనిపై తాజాగా దక్షిణాఫ్రికాలోని ఇరాన్ రాయబార కార్యాలయం స్పందిస్తూ.. కీలక వ్యాఖ్యలు చేసింది. మినాబ్ పాఠశాలపై దాడి చేయాలని ఆదేశాలిచ్చిన అమెరికా యుద్ధనౌక ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జేఫ్రీ యా యార్క్, కమాండింగ్ ఆఫీసర్ లీ ఆర్ టేట్ ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. క్షిపణులు ప్రయోగించి.. చిన్నారుల మరణానికి కారణమైన వీరిని ఎక్కడున్నా తప్పకుండా పట్టుకుంటామని హెచ్చరించింది. "అమాయకులైన విద్యార్థుల ప్రాణాలు ఎలా తీయగలిగారు..? వారికి పిల్లలు లేరా?" అని రాయబార కార్యాలయం ప్రశ్నించింది. తమ అధికారులపై దాడి చేస్తే.. పరిస్థితులు మరింత తీవ్రంగా మారుతాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టెహ్రాన్‌ను హెచ్చరించిన మరుసటి రోజే ఇరాన్ నుంచి ఈ బెదిరింపు రావడం గమనార్హం. ఈ ఏడాది ఫిబ్రవరి 28న ఇరాన్‌లోని ఐఆర్‌జీసీ స్థావరాలపై దాడులు చేస్తుండగా మినాబ్‌లోని ఓ పాఠశాలను అమెరికాకు చెందిన తొమహాక్ క్షిపణి తాకిన సంగతి తెలిసిందే. ఈ పాఠశాల ప్రాంగణంలోనే ఐఆర్‌జీసీ స్థావరం ఉందని అమెరికా వాదిస్తోంది. అయితే, నిఘా వర్గాల తప్పుడు సమాచారంతోనే అగ్రరాజ్యం ఈ దాడి చేసినట్లు కథనాలు.

అమెరికాలో భారతీయులకు మరిన్ని అవకాశాలు..
ట్రంప్ వైఖరిపై ఐబీఎం సీఈఓ

ఢిల్లీ: భారత్-అమెరికా మధ్య దీర్ఘకాల స్నేహ సంబంధాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎంతో సానుకూలంగా ఉన్నారని ఐబీఎం ఛైర్మన్, సీఈఓ అరవింద్ కృష్ణ తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా, ముఖ్యంగా అమెరికాలో భారతీయులు సాధిస్తున్న విజయాల పట్ల కూడా ట్రంప్ ప్రశంసాభావంతో ఉన్నారని వెల్లడించారు. ఢిల్లీలో ఐఏఎన్ఎస్ సోమవారం నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో అడిగిన ప్రశ్నకు ఆయన ఈ మేరకు సమాధానమిచ్చారు. భారత్‌తో సంబంధాల విషయంలో ట్రంప్ ఎప్పుడూ సానుకూల దృక్పథంతోనే ఉంటారని చెప్పారు. ఇటీవల వైట్‌హౌస్‌లోని ఓవల్ ఆఫీస్‌లో నిర్వహించిన దీపావళి వేడుకల్లో ట్రంప్‌తో కలిసి అరవింద్ కృష్ణ పాల్గొన్నారు. అమెరికాలో భారత రాయబారి వినయ్ మోహన్ క్వాత్రా, ప్రముఖ చెఫ్ వికాస్ ఖన్నా, వ్యాపారవేత్త విశాల్ గొండాల్, అమెరికా నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్ డైరెక్టర్ జయ్ భట్టాచార్య కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సెమీకండక్టర్ తయారీలో ఐబీఎం సాధిస్తున్న పురోగతిని ట్రంప్ ఇటీవల ప్రశంసించారు. భారతీయ నైపుణ్యానికి అమెరికాలో అవకాశాలు ఉంటాయని ట్రంప్ గతంలోనూ పేర్కొన్నారు. జూన్‌లో ఫ్రాన్స్‌లో జరిగిన జీ7 సదస్సు సందర్భంగా ప్రతిభావంతులైన భారతీయులకు అమెరికాలో మరిన్ని అవకాశాలు లభిస్తాయని వ్యాఖ్యానించారు.

గాజా విషయంలో నెతన్యాహు మోసం
ఆత్మకథలో బైడెన్ కీలక వ్యాఖ్యలు



ఢిల్లీ: ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుపై అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్ తన ఆత్మకథలో తీవ్ర ఆరోపణలు చేశారు. గాజా యుద్ధ సమయంలో పౌరుల ప్రాణనష్టాన్ని తగ్గిస్తామని నెతన్యాహు పదేపదే హామీ ఇచ్చి మాట తప్పారని బైడెన్ విమర్శించారు. ఇజ్రాయెల్ దీర్ఘకాలిక ప్రయోజనాల కంటే, తన స్వల్పకాలిక రాజకీయ అవసరాలకే నెతన్యాహు ప్రాధాన్యత ఇచ్చారని ఆయన దుయ్యబట్టారు. నవంబర్ 17న విడుదల కానున్న తన ఆత్మకథ 'ప్రామిస్ మీ, అమెరికా'లో బైడెన్ ఈ విషయాలను వెల్లడించారు. ఈ పుస్తకంలోని కొన్ని కీలక భాగాలను సీఎన్ఎన్ ప్రచురించింది. అక్టోబర్ 7, 2023న హమాస్ దాడుల తర్వాత ప్రారంభమైన గాజా యుద్ధంలో, పౌరుల ప్రాణనష్టాన్ని తగ్గించాలని తాను నెతన్యాహును పలుమార్లు కోరినట్లు బైడెన్ తెలిపారు. "పౌర మరణాలను తగ్గించడానికి చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చేవారు. కానీ ఆ తర్వాత మరింత మంది పౌరులు ప్రాణాలు కోల్పోయేలా దాడులు జరిగేవి. నిలబెట్టుకోలేని హామీలు ఇవ్వడంలో నెతన్యాహుకు ఎలాంటి సంకోచం లేదు," అని బైడెన్ తన పుస్తకంలో రాశారు. హమాస్ దాడుల తర్వాత ఇజ్రాయెల్‌కు అండగా నిలిచినందుకు తాను ఎన్నటికీ చింతించనని బైడెన్ స్పష్టం చేశారు. అయితే, ఆ యుద్ధంలో అపారమైన సంఖ్యలో అమాయక పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోవడం తనను తీవ్రంగా కలిచివేసిందని పేర్కొన్నారు. ఒక రాజనీతిజ్ఞుడిలా ఆలోచించడంలో నెతన్యాహు విఫలమయ్యారని, ఆయన తీరు కొన్నిసార్లు డొనాల్డ్ ట్రంప్‌ను గుర్తుకు తెచ్చేదని బైడెన్ వ్యాఖ్యానించారు. కాగా, ఈ ఆరోపణలపై నెతన్యాహు కార్యాలయం నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక స్పందన రాలేదు.

కరువును అధిగమించేందుకు ప్రత్యేక ఆర్థిక సాయం చేయండి

న్యూఢిల్లీ: ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలో నెలకొన్న తీవ్ర కరువు పరిస్థితులను అధిగమించేందుకు తక్షణమే రూ.30 వేల కోట్ల ప్రత్యేక ఆర్థిక సాయం అందించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఆదివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి విజ్ఞప్తి చేశారు. వర్షాభావ పరిస్థితుల వల్ల రాష్ట్రంలోని 365 మండలాలను కరువు ప్రభావిత ప్రాంతాలుగా ప్రకటించాల్సి వచ్చిందని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న రాష్ట్ర సాగునీటి ప్రాజెక్టులకు అనుమతులు వచ్చేలా చూడాలని, అంతర్రాష్ట్ర వివాదాల పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు.

న్యూఢిల్లీలో 7, లోక్ కల్యాణ్ మార్గ్‌లోని ప్రధాని అధికారిక నివాసంలో ఆయనతో రేవంత్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. కేంద్ర మంత్రి మన్‌సుఖ్ మాండవీయ, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానిని వారు సత్కరించారు. గంటకు పైగా జరిగిన సమావేశంలో రాష్ట్రంలో కరువు పరిస్థితులు, ప్రాజెక్టులు, ఇతర అంశాల గురించి ప్రధానికి సీఎం వివరించారు.

'కరువు పరిస్థితుల్లో పంటలు నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు కేంద్రం తక్షణమే స్పందించాలి. కరువు సహాయక చర్యల కోసం రూ.30 వేల కోట్ల నిధులు ఇవ్వాలి. రాష్ట్ర ఎఫ్ఆర్‌బీఎం రుణ పరిమితిని 3 శాతం నుంచి 3.5 శాతానికి పెంచాలి. యాసంగి అవసరాల దృష్ట్యా 1,500 మెగావాట్ల అదనపు విద్యుత్ ఇవ్వడంతో పాటు రైతులకు సరిపడా ఎరువులను సకాలంలో కేటాయించాలి. గ్రామీణ వలసలను నివారించేందుకు ఉపాధి హామీ (వీబీజీ రాంజీ) పథకం కింద అదనంగా 50 పని దినాలను కల్పించాలి..' అని సీఎం కోరారు.

'ప్రాణహిత నదిపై 152 మీటర్ల ఎత్తుతో తుమ్మిడిహెట్టి బరాజ్ నిర్మాణానికి మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించండి. (ఇటీవల మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్‌తో భేటీ అయిన విషయాన్ని సీఎం ప్రస్తావించారు) ముంపు పరిహారం చెల్లించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం. ఈ ప్రాజెక్టుతో రాష్ట్రంలో వెనుకబడిన, గిరిజన ప్రాంతాల్లో సాగు, తాగునీటి అవసరాలకు గ్రావిటీ ద్వారా నీటిని అందించే అవకాశం కలుగుతుంది. సమ్మక్క--సారక్క బరాజ్ ప్రాజెక్టుకు సంబంధించి ఛత్తీస్‌గఢ్‌లో ముంపు సర్వే కోసం ఇప్పటికే రూ.9.88 కోట్లు చెల్లించాం. ఆ రాష్ట్రం నుంచి త్వరగా ఎన్ఓసీ జారీ అయ్యేలా చొరవ తీసుకోండి. సీడబ్ల్యూసీ అనుమతులు కూడా వచ్చేలా చూడండి.

పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకం (పీఆర్ఎల్ఐఎస్), సీతమ్మ సాగర్ ప్రాజెక్టు (ఎస్ఎస్ఎంపీ), డిండి ఎత్తిపోతల పథకం (డీఎల్ఐఎస్) కోసం తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే భారీగా వ్యయం చేసింది. అయినా ఇప్పటికీ పర్యావరణ, ఇతర చట్టబద్ధమైన అనుమతులు పెండింగ్‌లో ఉన్నాయి. పర్యావరణ అనుమతుల విషయమై ఇటీవల సుప్రీంకోర్టు సానుకూల తీర్పు ఇచ్?చన నేపథ్యంలో, ఆయా ప్రాజెక్టులకు సత్వరమే అనుమతులు ఇప్పించాలి. పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలి. లేదా తగిన ఆర్థిక సాయం అందించాలి. రాష్ట్రంలో 70 నుంచి 90 శాతం పూర్తయిన ప్రాజెక్టుల కోసం రాష్ట్రాలకు ప్రత్యేక ఆర్థిక సాయం పథకం (సాస్కీ) కింద అదనంగా రూ.5 వేల కోట్లు మంజూరు చేయాలి. ప్రధానమంత్రి కృషి సించాయీ యోజన (పీఎంకేఎస్‌వై) కింద ఇంటిగ్రేటెడ్ సమ్మక్క సాగర్--సీతారామ ఎత్తిపోతల పథకానికి రూ.5,183 కోట్లు, మోదికుంట వాగు ప్రాజెక్టుకు రూ.392 కోట్లు, చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.171 కోట్లు, చనాకా--కొరాటా బరాజ్‌కు రూ.103 కోట్లు మంజూరు చేయాలి. సమక్క--సారక్క ప్రాజెక్టు డీపీఆర్‌ను ఇప్పటికే సీడబ్ల్యూసీకి సమరి?పించాం. ఈ ప్రాజెక్టుతో ఛత్తీస్‌గఢ్‌లో ముంపునకు గురయ్యే భూమి తదితర అంశాలపై సమగ్ర సర్వే కోసం రూ.9.88 కోట్లు చెల్లించాం. ముంపు, నిర్వాసితులకు సంబంధించిన పరిహారం ఛత్తీస్‌గఢ్‌కు చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నాం..' అని ముఖ్యమంత్రి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి అదనపు నిధులు కేటాయించాలని కోరారు. హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణ ప్రాజెక్టుకు కేంద్రం తరఫున రుణ సదుపాయం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనున్న 'ఖేలో ఇండియా యూత్ గేమ్స్ -- 2026', 'గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్' సంబంధిత కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరుకావాల్సిందిగా ప్రధానిని సీఎం ఆహ్వానించారు. ఖేలో ఇండియా క్రీడలు డిసెంబర్ 11 నుంచి 22వ తేదీ వరకు జరగనున్నాయని తెలిపారు. ఈ క్రీడల ప్రారంభ, ముగింపు వేడుకలకు రావాలని పీఎంను కోరారు. అలాగే డిసెంబర్ 7 నుంచి మూడు రోజుల పాటు హైదరాబాద్ (భారత్ ఫ్యూచర్ సిటీ) వేదికగా జరగనున్న అంతర్జాతీయ పెట్టుబడిదారుల సదస్సు ప్రారంభోత్సవానికి రావాలని విజ్ఞప్తి చేశారు.

ఈ నెల 20న కోస్తాంధ్రను తాకనున్న తీవ్ర తుపాను..
అధికారులకు చంద్రబాబు కీలక ఆదేశాలు

అమరావతి: ఈ నెల 20వ తేదీన కోస్తాంధ్ర తీరాన్ని తీవ్ర తుపాను తాకనుందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. తుపాను ముప్పు పొంచి ఉన్నందున క్షేత్రస్థాయిలో అవసరమైన అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. అమరావతిలోని సచివాలయంలో ఉన్న ఆర్టీజీఎస్ (రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ) కేంద్రం నుంచి ఆయన అధికారులతో తాజా పరిస్థితిపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం బంగాళాఖాతంలో కేంద్రీకృతమై ఉన్న తీవ్ర వాయుగుండం క్రమంగా బలపడుతోందని, ఇవాళ సాయంత్రానికి ఇది తుపానుగా మారే అవకాశం ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. దీని ప్రభావంతో ఈ నెల 19, 20 తేదీల్లో కోస్తాంధ్ర తీర ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే వీలుందని తెలిపారు. గతంలో వచ్చిన అర్నబ్ తుపాను తరహాలోనే దీని తీవ్రత కూడా ఉండే అవకాశం ఉందని అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. రానున్న తుపాను ప్రభావం ప్రధానంగా అంబేద్కర్ కోనసీమ, కాకినాడ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాలతో పాటు పరిసర ప్రాంతాలపై ఎక్కువగా ఉండే అవకాశం ఉందని వాతావరణ విభాగం అంచనా వేసింది. తుపాను కదలికలను నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎప్పటికప్పుడు అంచనా వేయాలని సీఎం సూచించారు. గతంలో కేంద్ర బృందం చేసిన సిఫార్సులను పరిగణనలోకి తీసుకుని, వాటిని క్షేత్రస్థాయిలో పక్కాగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. తీవ్ర ప్రభావం ఉండే అవకాశమున్న ప్రాంతాలకు ముందస్తుగానే ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను తరలించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. తుపాను కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడితే ఏమాత్రం ఆలస్యం చేయకుండా, యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించేలా సిబ్బందిని, యంత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. అదే సమయంలో భారీ వర్షాల వల్ల వచ్చే వరద నీటిని సమర్థవంతంగా రిజర్వాయర్లకు మళ్లించేలా చర్యలు చేపట్టాలని సీఎం చంద్రబాబు అధికారులకు దిశానిర్దేశం చేశారు.

బిల్కిస్ బానో కేసు..
17 ఏళ్ల జైలు తర్వాత
ఇద్దరు దోషులకు సుప్రీంకోర్టు బెయిల్

ఢిల్లీ: బిల్కిస్ బానో సామూహిక అత్యాచారం కేసులో జీవిత ఖైదు అనుభవిస్తున్న ఇద్దరు దోషులకు సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. దోషులైన బిపిన్‌చంద్ జోషి, ప్రదీప్ మోధియాలకు బెయిల్ మంజూరు చేస్తూ, వారి జీవిత ఖైదును సర్వోన్నత న్యాయస్థానం సస్పెండ్ చేసింది. ఇప్పటికే 17 ఏళ్లకు పైగా జైలు జీవితం గడపడం, వారి అప్పీల్‌లో వాస్తవాలు, చట్టపరమైన అంశాలను పరిగణించాల్సి ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు న్యాయస్థానం ఉత్తర్వుల్లో కోర్టు పేర్కొంది. తమ శిక్షపై 2017 మేలో బాంబే హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ జోషి, మోధియా సుప్రీంకోర్టును ఆశ్రయించారు. విచారణ సందర్భంగా దోషుల్లో ఒకరైన జోషి తీవ్ర వికలాంగుడనే విషయాన్ని కూడా ధర్మాసనం పరిగణనలోకి తీసుకుంది. అయితే, నేర తీవ్రత దృష్ట్యా దోషులకు బెయిల్ ఇవ్వడాన్ని ప్రభుత్వ తరపు న్యాయవాది వ్యతిరేకించారు. దీనిపై దోషుల తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. ప్రాథమిక ఎఫ్ఐఆర్‌లో ఒక దోషి పేరు లేదని, ఘటన జరిగిన మూడేళ్ల తర్వాత కేసులో ఇరికించారని తెలిపారు. బాధితురాలు కూడా పోలీసులకు లేదా వైద్య పరీక్షల సమయంలో వీరి పేర్లను చెప్పలేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కేవలం గుంపులో ఉన్నారనే ఆరోపణ తప్ప, వారు నేరుగా నేరానికి పాల్పడినట్లు ఆధారాలు లేవని వాదించారు. ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఈ ఏడాది మార్చిలోనే నోటీసులు జారీ చేసింది. కాగా, 2024 జనవరిలో 11 మంది దోషుల ముందస్తు విడుదలను సుప్రీంకోర్టు రద్దు చేసిన విషయం తెలిసిందే. తాజా బెయిల్ పొందిన ఈ ఇద్దరు కూడా ఆ 11 మందిలో ఉన్నారు.

కేంద్ర మంత్రులతో సమావేశం..
ఖరారైన చంద్రబాబు ఢిల్లీ టూర్


అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రేపు (మంగళవారం) దేశ రాజధాని ఢిల్లీలో పర్యటించనున్నారు. ఆయన ఒక రోజు పర్యటనకు సంబంధించిన షెడ్యూల్‌ను అధికారులు సోమవారం అధికారికంగా ఖరారు చేశారు. ఈ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి, ప్రధాని నరేంద్ర మోదీతో పాటు పలువురు కేంద్ర మంత్రులతో సమావేశమై రాష్ట్రానికి సంబంధించిన కీలక అంశాలపై చర్చించనున్నారు. అధికారులు విడుదల చేసిన వివరాల ప్రకారం.. మంగళవారం ఉదయం 9:15 గంటలకు ఉండవల్లిలోని తన నివాసం నుంచి సీఎం చంద్రబాబు హెలికాప్టర్‌లో బయలుదేరి, 9:25 గంటలకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారు. అనంతరం ఉదయం 9:30 గంటలకు ప్రత్యేక విమానంలో ఆయన ఢిల్లీకి పయనమవుతారు. ఉదయం 11:30 గంటలకు ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న అనంతరం, రోడ్డు మార్గంలో మధ్యాహ్నం 12:10 గంటల కల్లా 1 జనపథ్‌కు చేరుకుంటారు. అక్కడ కేంద్ర ప్రభుత్వ పెద్దలతో చర్చలు జరిపిన తర్వాత, అదే రోజు సాయంత్రం తిరిగి రాష్ట్రానికి బయలుదేరతారు. సాయంత్రం 6:50 గంటలకు 1 జనపథ్ నుంచి బయలుదేరి, రాత్రి 7:30 గంటలకు ఢిల్లీ విమానాశ్రయం నుంచి విమానంలో పయనమై రాత్రి 9:30 గంటలకు విజయవాడ చేరుకుంటారు.

ఏపీకి మరో తుపాను గండం.. ఈ నెల 20న
విశాఖ-బాపట్ల మధ్య తీరం దాటే అవకాశం

అమరావతి: ఏపీకి మరో తుపాను ముప్పు పొంచి ఉంది. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం బలపడి తీవ్ర తుపానుగా మారనుందని, ఇది ఈ నెల 20వ తేదీన విశాఖపట్నం-బాపట్ల మధ్య తీరాన్ని దాటే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించింది. ఈ తుపాను ప్రభావంతో రాష్ట్రంలోని కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో భారీ వర్షాలు, బలమైన గాలులు వీచే ప్రమాదం ఉందని హెచ్చరించింది. ప్రస్తుతం ఈ వాతావరణ వ్యవస్థ ఆగ్నేయ, నైరుతి బంగాళాఖాతంలో కేంద్రీకృతమై ఉంది. ఇది విశాఖపట్నానికి సుమారు 960 కిలోమీటర్ల దూరంలో ఉందని అధికారులు తెలిపారు. ఈ వ్యవస్థ వాయవ్య దిశగా కదులుతూ సోమవారం (నవంబర్ 16) నాటికి తుపానుగా, మంగళవారం (నవంబర్ 17) నాటికి తీవ్ర తుపానుగా మారనుందని ఐఎండీ అంచనా వేసింది. ఆ తర్వాత ఇది ఏపీ తీరం వైపు పయనించనుంది. ఈ తుపాను ప్రభావంతో నవంబర్ 19, 20 తేదీల్లో కోస్తాంధ్రలోని పలు ప్రాంతాలతో పాటు రాయలసీమలోని కొన్నిచోట్ల భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ శాస్త్రవేత్త డాక్టర్ ఎస్. కరుణసాగర్ తెలిపారు. తీర ప్రాంతాల్లో గంటకు 90 నుంచి 100 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని, కొన్నిచోట్ల గాలి వేగం 110 నుంచి 145 కిలోమీటర్ల వరకు కూడా ఉండవచ్చని ఆయన వివరించారు. ముఖ్యంగా శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, బాపట్ల జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉంది. నెల్లూరు, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురవవచ్చని అంచనా వేస్తున్నారు. రానున్న గురు, శుక్రవారాల్లో ఉత్తరాంధ్ర తీర ప్రాంతాన్ని తీవ్ర తుపాను సమీపించనుందని, భారీ వర్షాలు, బలమైన గాలులు ఉంటాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్‌డీఎంఏ) కూడా హెచ్చరించిం

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: బాలకృష్ణ రెండెడ్ల

అర్హులైన లబ్ధిదారులకు నూతన చేయూత పింఛన్ల పంపిణీ



లోకల్ గైడ్ నవంబర్ 16. మహబూబాబాద్. : తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన నూతన చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈరోజు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని పీఎస్ఆర్ మినీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మహబూబాబాద్ శాసనసభ్యులు శ్రీ డాక్టర్ భూక్య మురళి నాయక్ మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు ఎంపీ పోరిక బలరాం నాయక్ మహబూబాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్ పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు నూతన చేయూత పింఛన్లను పంపిణీ చేశారు.మహబూబాబాద్ పట్టణంలోని మొత్తం 36 వార్డుల పరిధిలో వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, కల్లుగీత కార్మికులు, చేనేత కార్మికులకు సంబంధించి మొత్తం 1,485 పింఛన్ల దరఖాస్తులను స్వీకరించగా, వాటిలో అర్హత పొందిన 1,220 మంది లబ్ధిదారులకు నూతన పింఛన్లు మంజూరు చేసి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. సరైన ధ్రువీకరణ పత్రాలు లేని 91 దరఖాస్తులను తాత్కాలికంగా హోల్డ్‌లో ఉంచామని, అవసరమైన పత్రాలు సమర్పించిన వెంటనే వాటిని కూడా పరిశీలించి అర్హులకు పింఛన్లు అందించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కేటగిరీల వారీగా పింఛన్ల వివరాలు: - వితంతువులు -- 724 - దివ్యాంగులు -- 266 - ఒంటరి మహిళలు -- 189 - కల్లుగీత కార్మికులు -- 40 - చేనేత కార్మికులు -- 1 ఈ సందర్భంగా ప్రజలకు సామాజిక భద్రత కల్పించడం, అర్హులైన ప్రతి ఒక్కరికీ కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం ప్రభుత్వ లక్ష్యమని, ఎలాంటి అర్హత కలిగిన లబ్ధిదారుడు కూడా సంక్షేమ ఫలాలకు దూరం కాకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.పింఛన్ అనేది కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాకుండా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు మరియు వివిధ వృత్తులపై ఆధారపడిన నిరుపేద కుటుంబాలకు జీవన భరోసా అని, వారి ఆర్థిక అవసరాలకు అండగా నిలిచే విధంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సువర్ణపు సోమయ్య, మున్సిపల్ కమిషనర్ ఎం. వినోద్ కుమార్, 36 వార్డుల వివిధ పార్టీల కౌన్సిలర్లు, మున్సిపల్ శాఖ అధికారులు, సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా మరియు పట్టణ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, చీఖ× నాయకులు, లబ్ధిదారులు, పాత్రికేయ మిత్రులు తదితరులు పాల్గొన్నారు...

వెంకట్య తండాలో పేదల ఇళ్ల కల సాకారం..

సర్పంచ్ బానోత్ భూలి చేతుల మీదుగా పట్టాల పంపిణీ!

ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సహకారంతో ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు, స్మార్ట్ రేషన్ కార్డుల అందజేత



కారేపల్లి, నవంబర్ 16 (లోకల్ గైడ్ న్యూస్) : మండలంలోని వెంకట్య తండా గ్రామ పంచాయతీలో అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలను అందించే కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బానోత్ భూలి, ఉప సర్పంచ్ బానోత్ రమేష్, వార్డు సభ్యుల ఆధ్వర్యంలో చేనేత లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు, స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. స్థానిక ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ పేదల సంక్షేమం, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తున్నారు. ఆయన సహకారంతో గ్రామంలో సంక్షేమ పథకాల అమలుకు సర్పంచ్ బానోత్ భూలి ప్రత్యేక చొరవ చూపుతున్నారు. అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు, స్మార్ట్ రేషన్ కార్డులు అందించడం ద్వారా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రజలకు చేరువయ్యాయి. పేద కుటుంబాలకు సొంతింటి కల సాకారం కావడానికి ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతగానో దోహదపడుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తామని సర్పంచ్ బానోత్ భూలి పేర్కొన్నారు. గ్రామ ప్రజల సంక్షేమం, అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బానోత్ రమేష్, వార్డు సభ్యులు, మాజీ ఎంపీపీ బానోత్ దేవ్లా నాయక్, వాంకుడోత్ గోపాల్, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఇంటింటికీ ఆరోగ్య సేవలు..

ఆశాలకు మాత్రం అరకొర వేతనాలు!


కనీస వేతనం రూ.18 వేలు చెల్లించాలని డిమాండ్ -- బాదావత్ శ్రీను



కారేపల్లి, నవంబర్ 16 (లోకల్ గైడ్ న్యూస్) : గ్రామీణ ప్రజలకు ఇంటింటికీ తిరుగుతూ ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశా కార్యకర్తలకు మాత్రం అరకొర వేతనాలే దక్కుతున్నాయని, వారి శ్రమకు తగిన గుర్తింపు, గౌరవ వేతనం కల్పించాలని కామేపల్లి మండల సీఐటీయూ కార్యదర్శి బాదావత్ శ్రీను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశా కార్యకర్తలకు నెలకు కనీస వేతనం రూ.18 వేలు చెల్లించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 20 సంవత్సరాలుగా ఆశా కార్యకర్తలు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజారోగ్య పరిరక్షణకు నిరంతరం సేవలందిస్తున్నారని తెలిపారు. గర్భిణులకు వైద్య పరీక్షలు చేయించడం, సురక్షిత ప్రసవాల కోసం ఆసుపత్రులకు తీసుకెళ్లడం, తల్లీబిడ్డల ఆరోగ్య సంరక్షణ, చిన్నారులకు టీకాలు వేయించడం, కుటుంబ నియంత్రణపై అవగాహన కల్పించడం, అంటువ్యాధుల నివారణకు ప్రజలకు సూచనలు చేయడం వంటి కీలక బాధ్యతలను నిర్వహిస్తున్నారని వివరించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు సబ్ సెంటర్లలో విధులు నిర్వహించడంతో పాటు గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ అనేక రకాల ఆరోగ్య కార్యక్రమాలను అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖకు ఆశా కార్యకర్తలు కీలకమైన సేవలందిస్తున్నప్పటికీ, వారి కష్టానికి తగిన ప్రతిఫలం దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం అందుతున్న పారితోషికాలు కుటుంబ పోషణకు సరిపోకపోవడంతో ఆశా కార్యకర్తలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆశా కార్యకర్తల సమస్యలను పట్టించుకొని కనీస వేతనం అమలు చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే రూ.50 లక్షల జీవిత బీమా, విధి నిర్వహణలో మరణించిన వారి కుటుంబాలకు రూ.50 వేల అంత్యక్రియల ఖర్చులు, పదవీ విరమణ సమయంలో రూ.5 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్ అందించాలని కోరారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని, ఆశా కార్యకర్తల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని అన్నారు. సమస్యలు పరిష్కరించకపోతే డిసెంబర్ 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేపట్టేందుకు ఆశా కార్యకర్తలు సిద్ధమవుతున్నారని తెలిపారు. ఆశాల సేవలను గుర్తించి వారి హక్కులు, సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని బాదావత్ శ్రీను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశా వర్కర్స్ సీఐటీయూ యూనియన్ కామేపల్లి మండల అధ్యక్షురాలు కొర్ర నీల, కార్యదర్శి హాట్కర్ బుజ్జి, యూనియన్ ప్రతినిధులు అంగోత్ రాంబాయి, లావుడియా విజయ, కొర్ర రాంబాయి, గమ్మి, చిప్పలపల్లి నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే లక్ష్యం.. సర్పంచ్ గుగులోత్ వరలక్ష్మి రాజు చొరవతో పెన్షన్ పత్రాల పంపిణీ!

ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సహకారంతో అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు



కారేపల్లి, నవంబర్ 16 (లోకల్ గైడ్ న్యూస్) : మండలంలోని ఉసిరికాయలపల్లి గ్రామ పంచాయతీలో అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా పెన్షన్ పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ శ్రీమతి గుగులోత్ వరలక్ష్మి రాజు ఆధ్వర్యంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ పాలకవర్గ సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి సమక్షంలో లబ్ధిదారులకు పెన్షన్ పత్రాలను పంపిణీ చేశారు. స్థానిక ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చేస్తున్న కృషికి అనుగుణంగా గ్రామస్థాయిలో సర్పంచ్ గుగులోత్ వరలక్ష్మి రాజు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. పేదలు, వృద్ధులు, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడంతో పాటు గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరినప్పుడే సంక్షేమ పాలనకు సార్థకత చేకూరుతుందని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని గ్రామ సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పాలకవర్గ సభ్యులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, ఉద్యోగులు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు, పెన్షన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో అట్టహాసంగా యువజన ఉత్సవాలు

వివిధ పోటీల్లో 600 మందికి పైగా యువతీ యువకుల భాగస్వామ్యం

యువత దేశ భవిష్యత్తుకు దిక్సూచి కావాలి: జాతీయ యువజన అవార్డు గ్రహీత కె. సుధారాణి



కుత్బుల్లాపూర్ నవంబర్ 16 (లోకల్ గైడ్ ప్రతినిధి) : యువతలో దాగి ఉన్న సృజనాత్మక ప్రతిభను వెలికితీసి, కళలు, సంస్కృతి, సంప్రదాయాలను ప్రోత్సహించడమే లక్ష్యంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా స్థాయి యువజన ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో, జిల్లా కలెక్టర్ మనో చౌదరి, ఐఏఎస్ ఆదేశాల మేరకు కలెక్టరేట్ ప్రజావాణి హాల్‌లో ఉదయం 10 గంటలకు ప్రారంభమైన ఈ ఉత్సవాల్లో జిల్లావ్యాప్తంగా 600 మందికి పైగా యువతీ యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జాతీయ యువజన అవార్డు గ్రహీత కె. సుధారాణి జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. స్వామి వివేకానంద స్ఫూర్తితో యువతలో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, దేశభక్తి పెంపొందించేందుకు 1971 నుంచి యువజన ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని కళలు, సంస్కృతి, సంప్రదాయాలను పరిచయం చేస్తూ యువ కళాకారులకు గ్రామస్థాయి నుంచి జాతీయస్థాయి వరకు తమ ప్రతిభను చాటుకునే అవకాశం కల్పిస్తున్నారని పేర్కొన్నారు.స్వామి వివేకానంద సూక్తులను గుర్తుచేస్తూ.. "లేవండి.. మేల్కొండి.. లక్ష్యాన్ని చేరుకునే వరకు విశ్రమించకండి. బద్ధకం, భయం యువతకు ప్రధాన శత్రువులు. దేశ భవిష్యత్తును నిర్ణయించేది యువతరమే" అని పేర్కొన్నారు. ప్రతి యువకుడు స్వామి వివేకానంద జీవితాన్ని, ఆయన ఆశయాలను తెలుసుకుని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.జిల్లా యువజన వ్యవహారాల శాఖ అధికారి, కార్యక్రమ నిర్వాహకులు దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ.. జనవరి 12 నుంచి 18 వరకు నిర్వహించే జాతీయ యువజన వారోత్సవాల్లో భాగంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన విజేతలను రాష్ట్రస్థాయి పోటీలకు పంపిస్తామని, అక్కడ ఎంపికైన వారు జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనే అర్హత సాధిస్తారని వివరించారు. యువత తమ జీవితానికి స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధన కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు. పోటీలకు న్యాయనిర్ణేతగా వ్యవహరించిన ప్రముఖ డప్పు కళాకారుడు అందె భాస్కర్ మాట్లాడుతూ.. తాను సైతం యువజన ఉత్సవాల్లో డప్పు కళాకారుడిగా పాల్గొని విజయం సాధించానని, ఆ అనుభవం తన కళా ప్రయాణానికి ఎంతో స్ఫూర్తినిచ్చిందని తెలిపారు. నేడు దేశంలోని పలు రాష్ట్రాలతో పాటు విదేశాల్లోనూ ప్రదర్శనలు ఇచ్చే స్థాయికి ఎదగడానికి స్వామి వివేకానంద ఆశయాలు ప్రేరణగా నిలిచాయని పేర్కొన్నారు. యువత చెడు మార్గాలకు దూరంగా ఉంటూ ఒక ఆశయాన్ని ఏర్పరచుకుని ముందుకు సాగాలని సూచించారు. నారీశక్తి, నశాముక్త భారత్, డ్రగ్ ఫ్రీ లైఫ్ వంటి సామాజిక సందేశాలతో కూడిన పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు.ఈ ఉత్సవాల్లో భాగంగా జానపద నృత్యాలు, జానపద గీతాల బృంద ప్రదర్శనలు, కవిత్వం, రచన, చిత్రలేఖనం, నాటక రంగాల్లో పోటీలు నిర్వహించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులతో పాటు పెద్ద సంఖ్యలో యువత పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. పోటీల్లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విజేతలకు ముఖ్య అతిథులు, ప్రముఖుల చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందజేశారు.ఉదయం 10 గంటలకు ప్రారంభమైన ఈ పోటీలు సాయంత్రం 7 గంటల వరకు కొనసాగాయి. యువతలోని ప్రతిభను వెలికితీస్తూ, సంప్రదాయ కళలకు ప్రోత్సాహం అందించిన ఈ జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు ఘనంగా ముగిశాయి.

8వ ఖేలో ఇండియా యూత్ గేమ్స్ ను ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఘనంగా నిర్వహించాలి...

రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి


ఖేలో ఇండియా కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత ప్రచారం కల్పించి ప్రజలు, విద్యార్థులు, యువతను పెద్ద సంఖ్యలో భాగస్వాములను చేయాలి

ప్రతి జిల్లాలో పండుగ వాతావరణంలో కార్యక్రమాలు నిర్వహించాలి.. ఏర్పాట్లలో చిన్నపాటి లోటుపాట్లకు కూడా తావివ్వకూడదు

ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో ప్రారంభోత్సవాలు.. పట్టణాల్లో ముఖ్యమైన ప్రాంతాల్లో సెల్ఫీ పాయింట్ల ఏర్పాటు

డిసెంబర్ 11 నుంచి 22 వరకు 8వ ఖేలో ఇండియా యూత్ గేమ్స్ నిర్వహణ

ఖేలో ఇండియా యూత్ గేమ్స్ నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి వాకిటి శ్రీహరి





ఖమ్మం, నవంబర్ - 16లోకల్ గైడ్ బ్యూరో : తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించనున్న 8వ ఖేలో ఇండియా యూత్ గేమ్స్-- 2026ను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని, దేశ వ్యాప్తంగా రాష్ట్రానికి మంచి గుర్తింపు వచ్చేలా జిల్లాల్లో విస్తృత ప్రచారం కల్పిస్తూ, ప్రజలు, విద్యార్థులు, యువతను పెద్ద సంఖ్యలో భాగస్వాములను చేసి పండుగ వాతావరణంలో కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. సోమవారం రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, యువజనాభివృద్ధి, పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎ. వాణీ ప్రసాద్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎ. సోని బాలాదేవి తదితరులతో కలిసి ఖేలో ఇండియా యూత్ గేమ్స్ నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టివిస్ ఖమ్మం మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి కలెక్టరేట్ నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ ఖేలో ఇండియా కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత ప్రచారం కల్పించాలని, ప్రతి ఒక్కరికీ ఈ కార్యక్రమం గురించి తెలిసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలను పెద్ద సంఖ్యలో భాగస్వాములను చేసి, ప్రతి జిల్లాలో పండుగ వాతావరణంలో కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి కూడా హాజరుకానున్న నేపథ్యంలో ప్రతి అంశాన్ని అత్యంత ప్రాధాన్యతతో పర్యవేక్షించాలని, చిన్నపాటి లోటుపాట్లకు కూడా అవకాశం లేకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని స్పష్టం చేశారు. ఖేలో ఇండియా కార్యక్రమంపై ప్రతిరోజూ ప్రత్యేక కథనాలు, వ్యాసాలు వార్తాపత్రికల్లో ప్రచురితమయ్యేలా చూడాలని సూచించారు. ముఖ్యమంత్రి ఈ కార్యక్రమం పై ప్రత్యేక దృష్టి సారించారని, అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని ఘనవిజయంగా నిర్వహించాలని తెలిపారు. ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించాలని, పట్టణంలోని ముఖ్యమైన ప్రాంతాల్లో సెల్ఫీ పాయింట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రతి క్రీడా వేదికను, సంబంధిత ప్రాంతాలను క్షేత్రస్థాయిలో సందర్శించి, అవసరమైన మౌళిక సదుపాయాలు సిద్ధం చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ రాబోయే నెల రోజుల కాలం తెలంగాణ రాష్ట్రానికి అత్యంత కీలకమని, ఒకవైపు భారీ గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్ నిర్వహణకు సన్నద్ధమవుతుండగా, మరోవైపు 8వ ఖేలో ఇండియా యూత్ గేమ్స్ నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. సంబంధిత జిల్లాల కలెక్టర్లు ఖేలో ఇండియా కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకొని, పోటీలు సజావుగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు.హైదరాబాద్‌తో పాటు ఖమ్మం, హన్మకొండ, కరీంనగర్, నిజామాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యువతను క్రీడల వైపు మళ్లించేందుకు ఖేలో ఇండియా కార్యక్రమాన్ని ఒక ముఖ్యమైన అవకాశంగా భావిస్తున్నారని పేర్కొన్నారు. యువత మాదకద్రవ్యాలు, ఇతర వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.రాష్ట్రంలోని ప్రతి గురుకుల పాఠశాల, విద్యాసంస్థకు ఖేలో ఇండియా కార్యక్రమం గురించి తెలియజేయాలని, విద్యార్థులు, యువతను పెద్ద సంఖ్యలో భాగస్వాము లనుచేస్తూ టార్చ్‌లైట్ ర్యాలీలు నిర్వహించా లని సూచించారు. ఈ ర్యాలీల ద్వారా క్రీడలపై అవగాహన కల్పించి, యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలని తెలిపారు. ఖేలో ఇండియా కార్యక్రమ నిర్వహణకు సంబంధించి ప్రస్తుతం జిల్లాలకు రూ.5 లక్షలు విడుదల చేశామని, మరో 15 రోజుల్లో అదనంగా రూ.5 లక్షలు విడుదల చేయనున్నట్లు తెలిపారు. జిల్లాల అవసరాలు, అంచనాల ఆధారంగా అదనపు నిధులు కూడా కేటాయించనున్నట్లు పేర్కొన్నారు. విడుదలైన నిధులను సమర్థవంతంగా వినియోగించుకొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని కలెక్టర్లకు సూచించారు. ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎ. వాణీ ప్రసాద్ మాట్లాడుతూ భారతదేశపు ప్రతిష్టాత్మక జాతీయ యువ క్రీడా సంబరమైన 8వ ఖేలో ఇండియా యూత్ గేమ్స్ -- 2026కు తెలంగాణ రాష్ట్రం ఆతిథ్యం ఇస్తోందని తెలిపారు. డిసెంబర్ 11 నుంచి 22 వరకు 12 రోజుల పాటు ఈ క్రీడా సంబరాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. దేశంలోని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, వివిధ సంస్థల జట్ల నుంచి యువ క్రీడాకారులు, సహాయక సిబ్బంది పాల్గొననున్నారని వివరించారు. ఖమ్మం జిల్లాలో ఆర్చరీ పోటీల నిర్వహణకు అవసరమైన క్రీడా వేదికలు, మౌళిక సదుపాయాలు, వసతి, రవాణా తదితర ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డివైఎస్ఓ టి. సునీల్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కాపుల ఐక్యతే ప్రధాన ఎజెండా

వన సమారాధనను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు

తెలంగాణ మున్నూరు కాపు సంక్షేమ సంఘం అధ్యక్షుడు గుండాల కృష్ణ




సామాజికంగా, రాజకీయంగా క్షేత్ర స్థాయిలో అనేక సమస్యలను ఎదుర్కొంటున్న మున్నూరు కాపు కుటుంబ సభ్యుల సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా మున్నూరు కాపు సంక్షేమ సంఘం మనుగడ సాగిస్తోందని, ఇందుకు కాపుల ఐక్యతే ప్రధాన ఎజెండా అని తెలంగాణ మున్నూరు కాపు సంక్షేమ సంఘం అధ్యక్షుడు గుండాల కృష్ణ పేర్కొన్నారు. సంక్షేమ సంఘం, కాపు జేఏసీల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కాపు వన సమారాధనకు విచ్చేసి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో సంక్షేమ సంఘాన్ని మరింత బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు ఆయన ఒక ప్రకటనలో ప్రకటించారు. ఈక్రమంలో కాపుల ఐక్యత దిశగా కలిసి వచ్చే సానుకూల శక్తులను కలుపుకుని ముందుకు సాగాలని నిర్ణయించినట్లు స్పష్టం చేశారు. జిల్లాలో కాపు కులస్తులకు ఎలాంటి ఆపద వచ్చినా రాజకీయాలకు, వర్గాలకు అతీతంగా ఆదుకోవడానికి, వెన్నుదన్నుగా నిలవడానికి సంక్షేమ సంఘం అనునిత్యం పని చేస్తుందని పేర్కొన్నారు. భవిష్యత్ కార్యాచరణ దిశగా సభ్యత్వ నమోదు ప్రక్రియ, అన్ని నియోజకవర్గ స్థాయిల్లో కమిటీల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. కాపు కార్తీక వన సమారాధనకు అతిథులుగా విచ్చేసి విజయవంతం చేసిన ఏపీ మాజీ మంత్రి అంబటి రాంబాబు, కాపు జేఏసీ చైర్మన్ చందు జనార్ధన్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని తెలిపారు. అలాగే జిల్లాకి చెందిన కాపు నేతలు లక్కినేని రఘు, బచ్చు విజయ్ కుమార్, లక్కినేని సుధీర్, ఆకుల మూర్తి, పిన్ని కోటేశ్వరరావు, తోట కనకరావు, గుండా బ్రహ్మం, కనకం భద్రయ్య, ఎర్ర జ్ఞానేశ్, మాటేటి కిరణ్, ముగాల శ్రీను, జేఏసీ నాయకులు బచ్చు మధు, మదూరి సైదారావు, రాపర్తి రాజా, నరాల నరేష్, మాటేటి రవి తదితరుల కృషిని మరువలేనని వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని పేర్కొన్నారు.

చేనేత సంఘం స్థలం 20 ఏళ్లకు లీజు.. కార్మికుల ఆగ్రహం!

కార్మికులకు తెలియకుండానే ఒప్పందం చేశారని ఆరోపణ

వివాదాస్పద స్థలంపై మున్సిపల్ అనుమతులు నిలిపివేయాలని వినతి



లోకల్ గైడ్అమనగల్లు, నవంబర్ 16: ష్ణఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని చేనేత సహకార సంఘానికి చెందిన విలువైన స్థలాన్ని కార్మికులకు తెలియకుండా 20 సంవత్సరాల పాటు లీజుకు ఇచ్చారని ఆరోపిస్తూ చేనేత కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, వివాదంలో ఉన్న స్థలంలో ఎలాంటి నిర్మాణాలకు మున్సిపల్ అనుమతులు మంజూరు చేయవద్దని కోరుతూ సోమవారం మున్సిపల్ కమిషనర్ రాఘవేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పద్మ నాయక్ కు వినతిపత్రాలు అందజేశారు.వివరాల్లోకి వెళితే.. ఆమనగల్లు మున్సిపాలిటీ ఏడో వార్డులోని వెంకటేశ్వర కాలనీ (సినిమా టాకీస్ ఎదురుగా) సర్వే నంబర్ 667, ప్లాట్ నంబర్ 12లో చేనేత సహకార సంఘానికి (రిజిస్ట్రేషన్ నంబర్ 20145) చెంద

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చలకపల్లి రెండెన్న

నిరుద్యోగ యువతకు అండగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండీ ఖాదర్ బాబా

-- పోటీ పరీక్షల అభ్యర్థులకు ప్రత్యేక మోటివేషన్ క్లాస్

59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా వినూత్న కార్యక్రమం





ఖమ్మం: లోకల్ గైడ్ బ్యూరో : 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లిఎండీ ఖాదర్ బాబా గారి ప్రత్యేక చొరవతో, వారి ఆధ్వర్యంలోలి జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వివిధ ప్రభుత్వ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువత కోసం ప్రత్యేక మోటివేషన్ క్లాస్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సైకాలజీ లెక్చరర్ మరియు కాంపిటేటివ్ ఎగ్జామ్స్ నిపుణులు తాళ్లూరి సృజన్ కుమార్ గారు పాల్గొని గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3, గ్రూప్-4, ణూజ, ౫×, కానిస్టేబుల్ తదితర ప్రభుత్వ ఉద్యోగ పోటీ పరీక్షలకు సంబంధించిన సిలబస్, పరీక్షా విధానం, ప్రిపరేషన్, ప్రాక్టీస్, ప్రజెంటేషన్ మరియు సమయ నిర్వహణ వంటి అంశాలపై యువతకు విలువైన సూచనలు, దిశానిర్దేశం చేశారు. ప్రముఖ చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ గారు మాట్లాడుతూ పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులు చదువుతో పాటు ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. తగినంత నిద్ర, పౌష్టికాహారం, వ్యాయామం మరియు మానసిక ప్రశాంతత ఎంతో అవసరమని వివరించారు. పరీక్షల ఒత్తిడిని అధిగమించి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని తెలిపారు. ఈ సందర్భంగా లిజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండీ ఖాదర్ బాబా గారులి మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు సరైన మార్గదర్శకత్వం, నిపుణుల సూచనలు అందించాలనే లక్ష్యంతో ఇటువంటి ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. యువతకు అవసరమైన పఠన వాతావరణం, గ్రంథాలయ సదుపాయాలను మరింత మెరుగుపరిచేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. నిరుద్యోగ యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుంటూ పట్టుదల, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసంతో ప్రభుత్వ ఉద్యోగాల లక్ష్యాన్ని సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీమతి పి. పద్మజ, గ్రేడ్-1 లైబ్రేరియన్ శ్రీ సిహెచ్. మాల్సూర్, గ్రేడ్-3 లైబ్రేరియన్లు శ్రీ బాబు, శ్రీ వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్ శ్రీ పి. సంతోష్, కార్యాలయ సిబ్బంది మరియు సుమారు 400 మంది నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

కంటి చూపు మందగించిన వారికి కొండంత అండగా లయన్స్ క్లబ్!

ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

52 మందికి కంటి పరీక్షలు.. 18 మందికి శస్త్రచికిత్సల కోసం తరలింపు



లోకల్ గైడ్ ఆమనగల్లు, నవంబర్ 16 : కంటి చూపు మందగించిన వృద్ధులు, పేదలకు లయన్స్ క్లబ్ కొండంత అండగా నిలుస్తోందని లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ లయన్ నటరాజ్ బి. యాదయ్య గుప్త అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు, రామ్‌రెడ్డి లయన్స్ కంటి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో పట్టణంలోని రామ్‌రెడ్డి లయన్స్ విజన్ సెంటర్‌లో సోమవారం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ కళ్ల పరిశుభ్రత పాటిస్తూ చూపును కాపాడుకోవాలని, క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అదేవిధంగా మరణానంతరం నేత్రదానం చేయడం ద్వారా చూపులేని వారికి కొత్త జీవితాన్ని ప్రసాదించిన వారమవుతామని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ నేత్రదానానికి ముందుకు వచ్చి కంటి చూపులేని వారికి ఈ అందమైన ప్రపంచాన్ని చూపించేందుకు తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ శిబిరంలో కంటి వైద్యులు ఎం. చంద్రశేఖర్ 52 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. వీరిలో 18 మందిని కంటిలో కృత్రిమ కటకం అమర్చే శస్త్రచికిత్సల నిమిత్తం రామ్‌రెడ్డి లయన్స్ కంటి ఆసుపత్రికి తరలించినట్లు క్లబ్ ప్రజాసంబంధాల అధికారి పాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఎంగలి బాలకృష్ణ, కార్యదర్శి గంగుల శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి గంప శ్రీనివాస్, లయన్స్ క్లబ్ సభ్యులు మోహన్ రెడ్డి, ఏలే శివకుమార్, ఆసుపత్రి సిబ్బంది శిరీష తదితరులు పాల్గొన్నారు.

"ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టే దిశగా అడుగు.. ఆమనగల్లులో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు భూమిపూజ!"

ప్రజలకు మరిన్ని ప్రభుత్వ కార్యాలయాలు అందుబాటులోకి తీసుకొస్తాం

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో పట్టణ అభివృద్ధికి కృషి: మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్



లోకల్ గైడ్ ఆమనగల్లు, నవంబర్ 16: ఆమనగల్లు పట్టణంలో ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలనే లక్ష్యంతో నూతన ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికి సోమవారం మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్ భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఆమనగల్లు పట్టణ అభివృద్ధికి ప్రత్యేక కృషి జరుగుతోందన్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువయ్యేలా రానున్న రోజుల్లో పట్టణానికి మరిన్ని ప్రభుత్వ కార్యాలయాలు తీసుకురావడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. నూతన ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ భవనం అందుబాటులోకి వస్తే పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణతో పాటు ప్రజలకు పోలీస్ సేవలు మరింత సులభతరం అవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తల్లోజు గీత ఆచారి, కౌన్సిలర్లు సునీత, ప్రశాంత్ నాయక్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు చుక్క అల్లాజిగౌడ్, కండె భాస్కర్, మాజీ వార్డు సభ్యుడు పూసల సత్యం, సురేష్ నాయక్, కొండల్ రెడ్డి, ధోని కుమార్, శివ నేత, ట్రాఫిక్ కానిస్టేబుల్ శీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కొండుర్గ్ బస్టాండ్ పరిసరాలలో ప్రమాదాలకు తావులేకుండా చూడాలి

నీటివసతి కల్పించి రోడ్ పై గుంతలను పూడ్చాలను ప్రజావాణిలో పిర్యాదు..

టీఆర్ఎస్ కొండుర్గ్ మండల అధ్యక్షులు దర్గా వెంకటయ్య



లోకల్ గైడ్ న్యూస్ 16 కొండుర్గ్ : రంగారెడ్డి జిలా కొండుర్గ్ మండలంలోని స్థానిక బస్టాండ్ పరిసరాలలో ప్రజా ప్రయాణికుల అవసరాలకు సరిపడ నీరు లేఖ ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతూ ఉన్నారని,గుంతల మయమైన రోడ్ లో అనేక ప్రమాదాలకు గురవుతూ అకాల మరణం చెందుతున్నారని సోమవారం మండల ప్రజావాణిలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు ఉన్నతాధికారులకు పిర్యాదు చేశారు.ఈసందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ కొండుర్గ్ బస్టాండ్ ఆవరణలోని మూత్ర శాలలకు సంబంధించిన బోరు గత వారం రోజులుగా పనిచేయకపోవడం వలన ప్రయాణికులు నీటి అవసరం కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రయాణికులు మల మూత్ర శాలలకు వచ్చి నీరు లేకపోవడం వలన అక్కడి వాతావరణం చాలా దుర్గంధ బరితంగా మారిందని ప్రయాణికుల అవసరాలకు సరిపడ నీటిని అందించలేక బిందెలతో మోసు కోస్తున్న అక్కడి వ్యక్తి మూత్రశాలకు వచ్చేప్రయాణికులకు నీటిని సరిపెట్ట లేఖ పోతున్నారు కావున సంబంధిత అధికారులు అక్కడ పరిశీలన చేసి బోరు మోటారు మోటారును వెంటనే రిపేరు చేయించి ప్రయాణికుల అవసరాలను తీర్చాలని బస్టాండ్ పరిసరాలలో రోడ్లు చాలా మట్టుకు గుంతల మయంగా మారి తరచూ ప్రమాదాలు జరిగి ప్రయాణికులు అకాల మరణం చెందుతున్నారు కాబటి కొండుర్గ్ ఆర్ టి సి బస్టాండ్ లో చక్కటి వాతావరణంతో మంచి సౌకర్యాలను.ఏర్పాటు చేయాలని ప్రమాదాలకు తావు లేకుండా చూడాలని ఆయన మీడియాకు తెలిపారు. .. ఈ కార్యక్రమంలోదర్గ వెంకటయ్య మండలాధ్యక్షులు,మిద్దె ఎల్ల రాజు మండల ఉపాధ్యక్షులు,కాశ యాదయ్య, వడ్ల నర్సిములు పాల్గొన్నారు..

హస్తకళ.. శారీరక, మేధోపరమైన అన్వేషణ

చేతివృత్తి మనస్సు, శరీరాన్ని తీర్చిదిద్దే సృజనాత్మక ప్రక్రియ.. డాక్టర్ ఎరిన్ ఓ'కానర్



పఠాన్ చేరు, నవంబర్ 16 (లోకల్ గైడ్ ప్రతినిధి బిఎన్ చంద్ర) : హస్తకళ అనేది కేవలం చేతులతో చేసే పని మాత్రమే కాదని, అది శారీరక, మేధోపరమైన అన్వేషణతో కూడిన సృజనాత్మక ప్రక్రియ అని ప్రముఖ సామాజిక శాస్త్రవేత్త, గాజు తయారీ నిపుణురాలు డాక్టర్ ఎరిన్ ఓ'కానర్ పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్‌లోని స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో సోమవారం 'హస్తకళల్లో లీనమవ్వడం: మనస్సు, శరీరంపై ప్రభావాలు' అనే అంశంపై నిర్వహించిన ఆతిథ్య ఉపన్యాసంలో ఆమె ఆన్‌లైన్ ద్వారా ప్రసంగించారు. గాజు కళాకారిణిగా తనకున్న అనుభవంతో పాటు, చేతివృత్తులపై చేసిన విస్తృత పరిశోధన ఆధారంగా హస్తకళలోని శారీరక కోణాలను, శారీరక జ్ఞానం యొక్క ప్రాధాన్యతను ఆమె వివరించారు. ముఖ్యంగా గాజు తయారీ ప్రక్రియలో కళాకారులు ఎదుర్కొనే సవాళ్లు, అవసరమైన శారీరక ఓర్పు, మేధోపరమైన నైపుణ్యం, సృజనాత్మక ఆలోచనల గురించి వివరించారు. కళాకారులు తమ పనిలో ఎదురయ్యే తప్పులు, అనిశ్చిత పరిస్థితులు, వైఫల్యాలను అధిగమిస్తూ అనుభవం ద్వారా నైపుణ్యాన్ని ఎలా పెంపొందించుకుంటారో విశ్లేషించారు. హస్తకళతో నిరంతర అనుబంధం కళాకారుడి ఆలోచనా విధానాన్ని, శారీరక సామర్థ్యాన్ని క్రమంగా ప్రభావితం చేస్తుందని, మనస్సు, శరీరం, ఉపయోగించే పదార్థాల మధ్య విడదీయలేని సంబంధం ఉంటుందని పేర్కొన్నారు. సృజనాత్మక అభ్యాసంలో శారీరక అనుభవానికి ఉన్న ప్రాధాన్యతను ఆమె వివరించారు. ఈ ఉపన్యాసం ద్వారా శరీరం, మనస్సు, పదార్థ స్వభావం, సృజనాత్మకత మధ్య ఉన్న సంక్లిష్ట సంబంధాలపై విద్యార్థులు, అధ్యాపకులకు విలువైన అవగాహన లభించింది. "డాక్టర్ ఎరిన్ ఓ'కానర్ పరిచయం" డాక్టర్ ఎరిన్ ఓ'కానర్ హస్తకళా అధ్యయనాల్లో అంతర్జాతీయ గుర్తింపు పొందిన పరిశోధకురాలు. గాజు, పదార్థ స్వభావం, దేహధారణ, కళ, పర్యావరణం వంటి అంశాల్లో ఆమెకు విశేష నైపుణ్యం ఉంది. ప్రస్తుతం న్యూయార్క్ నగరంలోని నార్త్ ఈస్టర్న్ విశ్వవిద్యాలయంలో సోషియాలజీ, ఆంత్రోపాలజీ విభాగంలో అధ్యాపకురాలిగా పనిచేస్తున్నారు. గతంలో 17 ఏళ్లపాటు మేరీమౌంట్ మాన్‌హట్టన్ కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా, విభాగాధిపతిగా సేవలందించారు. గాజు తయారీలోని శారీరక అనుభవాలపై పరిశోధనాత్మక గ్రంథమైన 'ఫైర్ క్రాఫ్ట్: ఆర్ట్, బాడీ అండ్ వర్క్ అమాంగ్ గ్లాస్ బ్లోయర్స్' అనే పుస్తకాన్ని 2025లో కొలంబియా యూనివర్సిటీ ప్రెస్ ద్వారా ప్రచురించారు. 2023లో కార్నింగ్ మ్యూజియం ఆఫ్ గ్లాస్ నుంచి రాకోవ్ గ్లాస్ రీసెర్చ్ గ్రాంట్ అందుకున్నారు. ప్రస్తుతం 'ది మిడిల్ మినరల్ అండ్ ది మైన్: ఎ జియో ఆంత్రోపాలజీ ఆఫ్ స్టూడియో గ్లాస్' అనే మరో పరిశోధనాత్మక గ్రంథాన్ని రచిస్తున్నారు.

వంగవీటి రంగా ఆశయాలు, ప్రజాసేవను కొనియాడిన..మిర్యాల రాఘవరావు, ప్రీతం

రంగా కుటుంబ వారసురాలు వంగవీటి ఆశా కిరణ్ రాకతో ప్రత్యేక కార్యక్రమాలు

పేదలు, బడుగు బలహీన వర్గాల కోసం రంగా చేసిన సేవలను స్మరించుకున్న నాయకులు



సైబరాబాద్, నవంబర్ 16 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : శేరిలింగంపల్లి మండలానికి చెందిన మిరియాల రాఘవరావు, ప్రీతం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ప్రజానాయకుడిగా ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న దివంగత వంగవీటి మోహన రంగా సేవలు, ఆయన ప్రజా పోరాటాలు నేటికీ ప్రజల హృదయాల్లో నిలిచిపోయాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ప్రముఖ సంఘ సేవకుడు, బిల్డర్ మిర్యాల రాఘవరావు పేర్కొన్నారు. రంగా కుటుంబ వారసురాలు వంగవీటి ఆశా కిరణ్ పర్యటన సందర్భంగా మిర్యాల రాఘవరావు, ఆయన తనయుడు కాంగ్రెస్ యువ నాయకుడు మిర్యాల ప్రీతం రంగా సేవలను గుర్తుచేస్తూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 1947 జూలై 4న కృష్ణా జిల్లా కాటూరులో జన్మించిన వంగవీటి మోహన రంగా 1985లో విజయవాడ తూర్పు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. పేదలు, కార్మికులు, బడుగు బలహీన వర్గాల సమస్యలపై గళమెత్తుతూ ప్రజలతో మమేకమైన నాయకుడిగా గుర్తింపు పొందారు. ప్రజా సమస్యల పరిష్కారం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటాలు రాజకీయ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నాయి. 1988 డిసెంబర్ 26న విజయవాడలో ఆయన హత్యకు గురయ్యారు. అయినప్పటికీ ఆయన ఆశయాలు, ప్రజా పోరాటాల జ్ఞాపకాలు అభిమానుల్లో కొనసాగుతున్నాయి. వంగవీటి రంగా సతీమణి చెన్నుపాటి రత్నకుమారి, కుమారుడు వంగవీటి రాధాకృష్ణ, కుమార్తె వంగవీటి ఆశా కిరణ్. ప్రస్తుతం ఆశా కిరణ్ తన తండ్రి ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు, రాధా-రంగా మిత్రమండలి కార్యక్రమాలను బలోపేతం చేసేందుకు ప్రజాజీవితంలో చురుకుగా పాల్గొంటున్నారు. ఈ నేపథ్యంలో మిర్యాల రాఘవరావు, మిర్యాల ప్రీతం రంగా చేసిన ప్రజాసేవ, ఆయన పోరాట స్ఫూర్తి, పేదల పట్ల చూపిన అంకితభావాన్ని వివరిస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రంగా ఆశయాలను భావితరాలకు పరిచయం చేయడం, ఆయన సేవలను స్మరించుకోవడం, సామాజిక ంసేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు చేరువ చేయడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ సందర్భంగా మిర్యాల రాఘవరావు మాట్లాడుతూ.. వంగవీటి మోహన రంగా అంటే కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదని, పేదల కష్టాలను తన కష్టాలుగా భావించి వారి హక్కుల కోసం పోరాడిన ప్రజానాయకుడని కొనియాడారు. ముఖ్యంగా నిరుపేదలు, కార్మికులు, సామాన్య ప్రజలకు అండగా నిలవడం, వారి సమస్యలపై నిరంతరం పోరాటం చేయడం రంగా ప్రత్యేకత అని పేర్కొన్నారు. ప్రజల మధ్య ఉంటూ ప్రజల కోసం పనిచేసిన ఆయన జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. అదేవిధంగా రంగా కుమార్తె ఆశా కిరణ్ తన తండ్రి ఆశయాలను, సేవా స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లేందుకు చేస్తున్న ప్రయత్నాలను మిర్యాల రాఘవరావు, మిర్యాల ప్రీతం అభినందిస్తున్నారు. కుటుంబ వారసత్వాన్ని కేవలం పేరుకే పరిమితం చేయకుండా ప్రజలతో మమేకమై తండ్రి ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం అభినందనీయమని కొనియాడుతున్నారు. రంగా అభిమానులను, యువతను ఒకే వేదికపైకి తీసుకువచ్చి సేవా కార్యక్రమాలు, సామాజిక కార్యక్రమాల ద్వారా ఆయన ఆశయాలను కొనసాగించాలని ఆకాంక్షిస్తున్నారు. తండ్రి మిర్యాల రాఘవరావు సంఘ సేవా స్ఫూర్తితో ముందుకు సాగుతున్న మిర్యాల ప్రీతం, వంగవీటి రంగా వంటి ప్రజానాయకుల సేవలను గుర్తుచేసే కార్యక్రమాల్లో పాల్గొంటూ తన రాజకీయ, సామాజిక కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. ప్రజాసేవే నిజమైన నాయకత్వానికి గుర్తింపు అనే భావనతో ముందుకు సాగుతున్న మిర్యాల రాఘవరావు, మిర్యాల ప్రీతం రంగా ఆశయాలను స్మరించుకుంటూ నిర్వహిస్తున్న కార్యక్రమాలు స్థానికంగా చర్చనీయాంశంగా మారుతున్నాయి.

పైవేటు ఆసుపత్రుల అధిక వసూళ్లపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి

తెలంగాణ జనతా పార్టీ డిమాండ్



కరీంనగర్ నవంబర్ 16 లోకల్ గైడ్ ప్రతినిధి : రోగులకు అవసరం లేని వైద్య పరీక్షలు నిర్వహిస్తూ, లేని జబ్బులను ఉన్నట్లు చెబుతున్న ఆసుపత్రులపై విచారణ చేపట్టాలి కఠినంగా శిక్షించాలి. తెలంగాణ జనతా పార్టీ (టిజేపి) రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ డిమాండ్ కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా కొన్ని ప్రైవేటు ఆసుపత్రుల్లో రోగుల నుంచి వైద్య పరీక్షలు, చికిత్సల పేరుతో అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నట్లు ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని తెలంగాణ జనతా పార్టీ (టిజేపి) రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ పేర్కొన్నారు. కొన్ని ఆసుపత్రుల్లో రోగులకు అవసరం లేని వైద్య పరీక్షలు నిర్వహిస్తూ, లేని వ్యాధులను ఉన్నట్లు చెబుతూ ప్రజలను ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారనే ఆరోపణలపై ప్రభుత్వం సమగ్ర విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. పేద, మధ్యతరగతి కుటుంబాలు అనారోగ్య సమస్యలతో ప్రైవేటు ఆసుపత్రులకు వెళితే వైద్యం పేరుతో లక్షల కొద్ది భారీ బిల్లులు విధించడం వల్ల అప్పులపాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్య సేవలు వ్యాపారంగా మారకుండా ప్రభుత్వం ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని డిమాండ్ చేశారు. కరీంనగర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అవినీతి మత్తులో మునిగిపోయారని తెలంగాణ జనతా పార్టీ (టిజేపి) రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ అన్నారు. ప్రైవేటు ఆసుపత్రులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, వైద్య పరీక్షల ధరలు, చికిత్సల బిల్లులు, రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించాలని డిమాండ్ చేశారు. రోగులను అనవసర పరీక్షలకు గురిచేస్తూ, తప్పుడు వైద్య నిర్ధారణలు చేస్తున్న డాక్టర్స్ ప్రైవేట్ హాస్పటల్ యజమానులపై కఠినంగా శిక్షించాలని వారిని జైలుకు పంపాలని హాస్పిటల్ ను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. విచారణలో నిర్ధారణ అయితే సంబంధిత ఆసుపత్రుల యాజమాన్యాలపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే ప్రైవేటు ఆసుపత్రుల అనుమతులను రద్దు చేసి సీజ్ చేయాలని తెలంగాణ జనతా పార్టీ (టిజేపి) రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడే విధానాలను సహించేది లేదని, పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందే వరకు తెలంగాణ జనతా పార్టీ (టిజేపి) ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు.. ఈ సమావేశంలో తెలంగాణ జనతా పార్టీ టిజేపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మొగురం మిరియా. కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కాశిపాక అజయ్. జిల్లా ఉపాధ్యక్షుడు బెజ్జంకి అంజయ్య. తడిగొప్పుల వినోద్ కుమార్. కొమురయ్య ముదిరాజ్. ఉపేందర్. శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

నిష్పక్షపాత జర్నలిజంతో సమాజ శ్రేయస్సుకు కృషి చేయాలి

జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా పాత్రికేయ మిత్రులకు శుభాకాంక్షలు

తెలిపిన..డాక్టర్ సుకుమార్



హైదరాబాద్, నవంబర్ 16: సైబరాబాద్, నవంబర్ 16 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా సమాజ శ్రేయస్సును కాంక్షిస్తూ, నిష్పక్షపాతంగా ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తున్న పాత్రికేయ మిత్రులందరికీ డాక్టర్ సుకుమార్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ సుకుమార్ మాట్లాడుతూ.. సమాజంలోని ఆర్థిక, రాజకీయ, సామాజిక తదితర అన్ని వర్గాల సమస్యలను సమన్వయం చేస్తూ, ప్రజల పక్షాన నిలబడి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావడంలో పాత్రికేయుల పాత్ర ఎంతో గొప్పదని అన్నారు. సమాజంలో జరిగే మంచి, చెడులను నిష్పక్షపాతంగా విశ్లేషించి ప్రజలకు తెలియజేయడం ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకువస్తున్నారని కొనియాడారు. ఎలాంటి స్వార్థ ప్రయోజనాలు ఆశించకుండా, వ్యక్తిగత ప్రయోజనాలకు అతీతంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం జర్నలిస్టులు నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజల గొంతుకను పాలకుల దృష్టికి తీసుకెళ్లడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్తంభంగా మీడియా ఎంతో ప్రాధాన్యత కలిగి ఉందని, ప్రజలకు సరైన సమాచారం అందించడంతో పాటు సమాజ అభివృద్ధికి దోహదపడే అంశాలను వెలుగులోకి తీసుకురావాలని ఆకాంక్షించారు. అనేక సవాళ్లను ఎదుర్కొంటూ వృత్తి నిబద్ధతతో పనిచేస్తున్న పాత్రికేయుల సేవలు అభినందనీయమని తెలిపారు. సమాజ శ్రేయస్సే లక్ష్యంగా, ప్రజా ప్రయోజనాల కోసం నిరంతరం అక్షర యోధులుగా పనిచేస్తున్న పాత్రికేయ మిత్రులందరికీ జాతీయ పత్రికా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు డాక్టర్ సుకుమార్ పేర్కొన్నారు.

వట్టిమర్తి హైవే పక్కన నిర్మిస్తున్న భారీ హోటల్

నిర్మాణంపై సమగ్ర విచారణ జరిపించాలి . మేడి హరికృష్ణ .

ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేత.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ : చిట్యాల మండలం. వట్టిమర్తి గ్రామ హైవే రోడ్డు పక్కన నిర్మిస్తున్న భారీ హోటల్ భవన నిర్మాణంపై సమగ్ర విచారణ జరిపించాలని ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక చైర్మన్, వట్టిమర్తి గ్రామ 8వ వార్డు సభ్యుడు మేడి హరికృష్ణ డిమాండ్ చేశారు.సోమవారం నల్గొండ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మేడి హరికృష్ణ మాట్లాడుతూ, వట్టిమర్తి హైవే పక్కన నిర్మిస్తున్న భారీ హోటల్ భవనానికి సంబంధించి గ్రామ పంచాయతీ నుంచి తీసుకున్న అనుమతులు, నిర్మాణానికి అనుమతించిన అంతస్తులు, భవన నిర్మాణ నిబంధనల అమలు తదితర అంశాలపై అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు.గ్రామ పంచాయతీ అనుమతులకు విరుద్ధంగా, నిబంధనలను పాటించకుండా భారీ నిర్మాణం చేపడుతున్నట్లు అనుమానాలు ఉన్నాయని పేర్కొన్నారు. సదరు హోటల్ నిర్మాణానికి సంబంధించిన అనుమతుల పత్రాలు, చెల్లించిన ఫీజుల వివరాలు, గ్రామ పంచాయతీకి వచ్చిన ఆదాయ వివరాలను ప్రజలకు బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి, నిర్మాణంలో ఏవైనా అక్రమాలు లేదా నిబంధనల ఉల్లంఘనలు జరిగినట్లు తేలితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు.ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ విషయంపై అధికారులు తక్షణమే స్పందించి న్యాయం చేయాలని మేడి హరికృష్ణ విజ్ఞప్తి చేశారు.

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

చండూరులో శ్రీ శ్రీ శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి ఆలయాన్ని పూర్తి చేసుకోవడం సంతోషకరం.

హరిహర పుత్ర అయ్యప్ప స్వామి ప్రతిష్ట కార్యక్రమంలో అయ్యప్ప దీక్షలో సతి సమేతంగా పాల్గొన్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.

అయ్యప్ప దీక్షలో సతీమణి లక్ష్మీ తో కలిసి యంత్ర ప్రతిష్ట విగ్రహ ప్రతిష్టల క్రతువులో పాల్గొన్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి.





నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ : చండూరులో నూతనంగా నిర్మించే శ్రీశ్రీశ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ప్రతిష్టా కార్యక్రమంలో అయ్యప్ప దీక్షలో సతీసమేతంగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి పాల్గొన్నారు. అయ్యప్ప దీక్షలో సతీమణి లక్ష్మి తో కలిసి యంత్ర ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట ల క్రతువులో ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ చండూరులో శ్రీ శ్రీ శ్రీ హరి హరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయాన్ని పూర్తి చేసుకోవడం సంతోషకరం అని అన్నారు.గుడి నిర్మానంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరిని అభినందిస్తున్న అన్నారు. రెండు రోజుల క్రితం నా వంతుగా 20 లక్షలు ఈ గుడికి సహకారం చేసిన. సోమవారం మరో 10 లక్షలు సహాయం చేస్తా అన్నారు.భగవంతుడు ఇచ్చిన శక్తి కొలది అందరూ దీంట్లో భాగస్వాములు కావాలి అని కోరారు.విరాళాలు అందించి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. దేవుడు కొందరివాడు కాదు అందరివాడు.దైవం విషయంలో రాజకీయాలు, కులం అనేది లేదు మనందరం ఒకటే అన్నారు .దేవుడు ఆశీస్సులు అందరికీ ఉండాలి అని కోరారు.

వరలక్ష్మి మాత వ8గ్రహానికి 12 గ్రాముల వెండి వితరణ



నారాయణపేట నవంబర్ 16 : శ్రీ శ్రీ లోకపల్లి లక్ష్మమ్మ మాత దేవాలయ కమిటీ అధ్యక్షులుగా సేవలు అందించిన కీర్తిశేషులు డాక్టర్ రాంబాబు కూతురు డాక్టర్ కుమారి ఐశ్వర్య, వారి సతీమణి సురేఖ వరలక్ష్మీ మాత వెండి విగ్రహం చేయుటకు గాను 12 గ్రాముల వెండి కి గాను 21000=00 రూపాయలు ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రెడ్డి కి సోమవారం అంగజేశారు. వారి కుటుంబ సభ్యులకు అమ్మవారి దివ్య ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు.

నేడు డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమం



నారాయణపేట నవంబర్ 16 : ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కా రానికి చర్యలు తీసుకో వడంలో భాగంగా ఈ నెల 17న జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆధ్వర్యంలో "డయ ల్ యువర్ ఎస్పీ" కార్యక్ర మం నిర్వహిస్తున్నారు. ప్రజలు తమ ఫిర్యాదులు, సమస్యలు,సూచనలు,అభ్యంతరాలను ఎస్పీ కార్యాలయ ఫోన్ నంబర్ 0850-6281182కు మధ్యాహ్నం 12:00 గంటల నుండి 1:00 గంటల వరకు కాల్ చేసి నేరుగా తనకు ఫోన్ చేసి తెలియజేయాలని జిల్లా ఎస్పీ వినీత్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ స్వయంగా ప్రజలతో మాట్లాడి వారి ఫిర్యాదులను స్వీకరించి, సంబంధిత అధికారులకు తక్షణ పరిష్కారానికి అవసరమైన ఆదేశాలు జారీ చేస్తానని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవా లని జిల్లా ఎస్పీ కోరారు.

138 రోజులకు చేరిన లయన్స్ క్లబ్ నిత్య 'అన్న దానం'



నారాయణపేట నవంబర్ 16 : మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో లయ న్స్ క్లబ్ ఆఫ్ నారాయణ పేట ఆధ్వ ర్యంలో ఏడాది పాటు నిర్వహిస్తున్న విల్స్ అండ్ మిల్స్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న అన్నదానము కార్యక్రమ ములో భాగంగా సోమ వారం నాటికి 138వరోజుల కు చేరింది. అన్నదాన కార్యక్రమాన్ని ఆవుటి వీరేష్ కుమార్ (అప్పి) స్పాన్సర్ చేశారు .అన్నదాన కార్యక్రమం సత్యనారాయ ణ స్వామి చౌరస్తాలో నిర్వ హించారు.ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రవికుమార్ గౌడ్ మాట్లాడు తూ సమా జంలో అవసర మైన వారికి అండగా నిల వడం, సామా జిక బాధ్యత గా భావి స్తూ,లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్య క్రమాలు కొన సాగిస్తున్నామని తెలి పారు.ఈ కార్యక్ర మంలో యులయన్స్ సరిత బట్టాడ్ , శ్రీనివాస్ లాహోటి, కన్నా జగదీష్, పుత్పాక్ రమేష్, డాక్టర్ సచిన్ , కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల ఆత్మగౌరవం కోసం రిటైర్మెంట్ పెంచన్ అమలు చేయాలి

కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది నందు



నారాయణపేట నవంబర్ 16 : మండల స్థాయి నుంచి జిల్లా,రాష్ట్ర,జాతీయ ఎల్ స్థాయి వరకు ప్రజల కోసం పని చేస్తున్న జర్నలిస్టులకు రిటైర్మెంట్ పింఛన్ అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది నందు నామాజీ ఒక ప్రకట నలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వా లను డిమాండ్ చేశారు. సోమవారం జాతీయ పత్రిక దినోత్సవం సందర్భంగా ఆయన విలేకరులకు శుభా కాంక్షలుతె లిపారు. సమాజంలోని ప్రతి సమస్యను జర్నలిస్టులు తమ కలం, గళం ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కా రంలో కీలక పాత్ర పోషిస్తు న్నారని అన్నారు.కానీ జర్నలిస్టుల జీవితాలు చాలా ఇబ్బందుల్లో ఉన్నా యని అన్నారు.వారి సంపా దనతో పిల్లల మంచి చదు వులను నేర్పించ లేక పోతున్నారని ఇలాంటి పరిస్థితుల్లో వృద్ధాప్యంలో సంపాదన లేని పిల్లలపై ఆదారపడలేక ఇబ్బందులు పడుతున్న సందర్భాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.వారిని ఆదుకోవడం కోసం జర్నలిస్టులకు రిటై ర్మెంట్ పింఛన్ అమలు చేయాలని కోరారు.

పీపుల్స్ ప్లాజాలో ఈజిప్టు అద్భుత ప్రపంచం.. ఘనంగా ప్రారంభమైన వింటర్ ఉత్సవ్--2026

ప్రారంభోత్సవానికి హాజరైన ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మాజీ మంత్రి దానం నాగేందర్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్

పిరమిడ్లు, ప్రాచీన కళలు, సర్కస్ విన్యాసాలతో సందర్శకులకు సరికొత్త అనుభూతి



కుత్బుల్లాపూర్ నవంబర్ 16 (లోకల్ గైడ్ ప్రతినిధి) : నగరవాసులకు సరికొత్త వినోదాన్ని, విభిన్న అనుభూతులను అందించే లక్ష్యంతో సాగర తీరంలోని పీపుల్స్ ప్లాజాలో ఏర్పాటు చేసిన 'వింటర్ ఉత్సవ్ మేళా--2026' ఆదివారం అట్టహాసంగా ప్రారంభమైంది. ప్రాచీన ఈజిప్టు నాగరికత, చరిత్ర, సంస్కృతి, కళా వైభవాన్ని ప్రతిబింబించేలా ప్రత్యేకంగా రూపొందించిన ఈ మేళా సందర్శకులను ఆకట్టుకునేలా కొలువుదీరింది.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మాజీ మంత్రి దానం నాగేందర్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే అభ్యర్థి పి. విజయారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మేళా నిర్వాహకుడు మిర్జా రఫీక్ బేగ్ మాట్లాడుతూ.. ప్రపంచ ప్రసిద్ధి చెందిన ఈజిప్టు నాగరికతకు ప్రతీకలైన పిరమిడ్లు, ప్రాచీన కళలు, హైరోగ్లిఫిక్ చిత్రలిపి తదితర విశేషాలను ప్రతిబింబించేలా పీపుల్స్ ప్లాజాలో ప్రత్యేక ఈజిప్టు నగరాన్ని నిర్మించినట్లు తెలిపారు. ఉత్తర ఆఫ్రికాలోని ప్రాచీన ఈజిప్టు అందాలను హైదరాబాద్‌లోనే వీక్షించే అరుదైన అవకాశాన్ని నగరవాసులకు కల్పిస్తున్నామని చెప్పారు.ఈ ప్రత్యేక ఆకర్షణల రూపకల్పన కోసం గత మూడు నెలలుగా కేరళ, తమిళనాడు, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, బీహార్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన సుమారు 200 మంది కార్మికులు శ్రమించినట్లు వెల్లడించారు. ఈజిప్టు ప్రాచీన నగరాన్ని తలపించే నిర్మాణాలతో పాటు, కనుమరుగవుతున్న సంప్రదాయ సర్కస్ కళలకు తిరిగి ప్రోత్సాహం కల్పించే ఉద్దేశంతో భారీ బాహుబలి స్టేజీపై ప్రత్యేక విన్యాసాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు.తెలంగాణ ప్రభుత్వం పర్యాటక రంగ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో వింటర్ ఉత్సవ్--2026 హైదరాబాద్ పర్యాటక రంగానికి మరో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు. వివిధ ప్రాంతాల సంస్కృతి, కళలు, వినోద కార్యక్రమాలను ఒకే వేదికపై పరిచయం చేయడం ఈ మేళా ప్రత్యేకతగా పేర్కొన్నారు.ప్రతిరోజూ సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు మేళా సందర్శకులకు అందుబాటులో ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. నగరవాసులు కుటుంబ సమేతంగా పీపుల్స్ ప్లాజాకు విచ్చేసి ఈజిప్టు అద్భుత ప్రపంచాన్ని వీక్షించాలని, విభిన్న వినోద కార్యక్రమాలను ఆస్వాదించి ఆహ్లాదకరమైన అనుభూతులను సొంతం చేసుకోవాలని మిర్జా రఫీక్ బేగ్ కోరారు.

ప్రభుత్వ పథకాల అమలు కు అన్ని శాఖల అధికారు లు సమన్వయంతో పనిచే యాలి

జిల్లా కలెక్టర్ ప్రియాంక.



నారాయణపేట నవంబర్ 16 : జిల్లాలో అన్ని శాఖల అధికారులు సమన్వయం తో పనిచేస్తూ ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అధికారులను ఆదేశించా రు. సోమవారం ప్రజావాణి హాల్‌లో వివిధ శాఖలజిల్లా, మండల స్థాయి అధికారుల తో నిర్వహించిన సమావే శంలో ఆమె పలు అంశాల పై సమీక్షించి సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రత్యేక అధికారులు తమకు కేటాయించిన గ్రామాలను తప్పనిసరిగా సందర్శించి, ఆయా గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించేలా చిన్న సమావేశాలు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ నెల 27వ తేదీన అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించాలని, ప్రతి ప్రత్యేక అధికారి తప్పనిసరిగా పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆదేశించారు. అలాగే ఈ నెల 17 నుంచి 26వ తేదీ వరకు దేవాలయాలు, మసీదులు, పాఠశాలలు, కళాశాలలు, మహిళా సంఘాలు, వివిధ కార్యాలయాల్లో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అన్ని శాఖల అధికారులు చురుకుగా పాల్గొని కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, నిర్వహించిన కార్యక్రమాలకు సంబంధించిన వివరాలతో ప్రెస్ నోట్లు విడుదల చేయాలని సూచించారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించారు. ఈ నెల 19వ తేదీ నుంచి పథకం రిజిస్ట్రేషన్లు ప్రారంభం కానున్న నేపథ్యంలో అధికారులు ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పథకం కింద ప్రతి కుటుంబం నుంచి 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన ఒక వ్యక్తిని బీమా పొందే వ్యక్తిగా ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఎంపిక చేసిన వ్యక్తికి రూ.5 లక్షల జీవిత బీమా సౌకర్యం కల్పించనున్నట్లు వివరించారు. కుటుంబ సభ్యులు తమకు నచ్చిన నామినీని ఎంపిక చేసుకోవచ్చని, నామినీకి అందాల్సిన వాటాలను కూడా నిర్ణయించుకోవచ్చని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీ, మున్సిపల్ వార్డులో దరఖాస్తుల స్వీకరణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, దరఖాస్తులను డిజిటల్ విధానంలో నమోదు చేయడంతో పాటు, ఒరిజినల్ దరఖాస్తులను భద్రపరచాలని సూచించారు. బీమా సంస్థలకు దరఖాస్తులు పంపే సమయంలో సంతకాలు, నామినీ వివరాలు తదితర అంశాల్లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. రేషన్ కార్డు ఉన్నవారి వివరాలను ప్రాథమికంగా వినియోగించుకోవచ్చని, రేషన్ కార్డు లేని కుటుంబాలకు ఆధార్ ధ్రువీకరణ, కేవైసీ లేదా బయోమెట్రిక్ విధానం ద్వారా వివరాలను నమోదు చేయాలని తెలిపారు. ఎలాంటి డూప్లికేషన్‌కు అవకాశం లేకుండా పకడ్బందీగా డేటా నమోదు చేయాలని సూచించారు. ఈ ప్రక్రియకు అవసరమైన సాంకేతిక సహకారాన్ని మీ సేవా శాఖ అందిస్తుందని పేర్కొన్నారు. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుకు మండల స్థాయి ప్రత్యేక అధికారులు సమన్వయకర్తలుగా వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు. మండలాలు, మున్సిపాలిటీల పరిధిలో ఏర్పాటు చేసే శిబిరాల నిర్వహణ, దరఖాస్తుల స్వీకరణ, డిజిటల్ నమోదు, పత్రాల స్కానింగ్, భద్రపరచడం, సంబంధిత సంస్థలకు పంపించడం వంటి బాధ్యతలను స్పష్టంగా కేటాయించాలన్నారు. ప్రతి అధికారి తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించాలని తెలిపారు.

ఆన్‌లైన్ హాజరు, సిబ్బంది వివరాలపై ఆదేశాలు


అన్ని శాఖల అధికారులు తమ కార్యాలయాల్లో పనిచేస్తున్న సిబ్బంది వివరాలను, వారి ఆన్‌లైన్ హాజరు నమోదును పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. ప్రతి ఉద్యోగి సంబంధిత మొబైల్ అప్లికేషన్ ద్వారా హాజరు నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని, కార్యాలయాల లొకేషన్ వివరాలను కూడా అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. ప్రతి శాఖలో పనిచేస్తున్న సిబ్బంది సంఖ్య, రోజువారీ హాజరు వివరాలను సాయంత్రం 5 గంటలలోపు నివేదించాలని స్పష్టం చేశారు.

తెలంగాణ ఫైబర్ గ్రిడ్ పనులు పూర్తి చేయాలి

తెలంగాణ ఫైబర్ గ్రిడ్‌కు సంబంధించి ముఖ్యంగా పాఠశాలల్లో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పనులకు సంబంధించిన వర్క్ ఆర్డర్లు వెంటనే జారీ చేయాలని, కార్యాలయాలు ఐడీఓసీకి మారినప్పటికీ మండల కార్యాలయాల్లో పెండింగ్ పనులను నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. పనుల అమలులో జాప్యం వల్ల భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో అన్ని శాఖల అధికారుల సమిష్టి కృషి అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా బాధ్యతాయుతంగా పనిచేయాలని, క్షేత్రస్థాయిలో పర్యవేక్షణను మరింత పెంచాలని అధికారులకు సూచించారు.ఈ సమా వేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పేటలో ఆశా వర్కర్ల ధర్నా

వేతనం 18 వేలు అమలు చేయకపోతే డిసెంబర్ 15 నుంచి జరిగే సమ్మె




నారాయణపేట నవంబర్ 16 : పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న ఆశా కార్యకర్తలకు కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొ న్న విధంగా కనీస వేతనం 18 వేల రూపాయలు అమ లు చేయకుంటే డిసెంబర్ 15 నుంచి నిర్వాదిక సమ్మెలో పాల్గొంటామని సీపీఎం జిల్లా కార్యదర్శి జీ వెంకట్రామిరెడ్డి , సిఐటియు జిల్లా కార్యదర్శి బండమీది బలరాం ఆశ యూనియన్ జిల్లా అధ్యక్షులు బాలమ ణి,జిల్లా కార్యదర్శి అనురా ధహెచ్చరించారు.సోమవారం వివేకానంద పార్క్ వద్ద ధర్నా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరా లు గడుస్తున్న ఆశా కార్యక ర్తల ఒక్క సమస్య కూడా పరిష్కారం కావట్లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కరోనా కట్టడిలో ఆశా కార్యకర్తలు తమ ప్రాణాలు తెగించి ప్రజల ప్రాణాలు కాపాడినారని ఈ విషయం ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించిందని , ఆశాలు గ్లోబల్ లీడర్స్ అంటూ అవార్డు ఇచ్చిందని తెలిపారు. కానీ మనల్ని ఏలుతున్న పాలకులు ప్రభుత్వాలు ఆశల శ్రమను గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనము పెంచడం లేదని విమర్శించారు.తమ సమ స్యల పరిష్కారం కోసం ఎన్ని రోజులైనా సమ్మెలో ఉంటామని తెలిపారు . ఆశలకు 50 లక్షల రూపా యల హెల్త్ ఇన్సూరెన్స్, 5 లక్షల పదవి విరమణ ప్రయోజనం ,50 వేల అంత్యక్రియల ఖర్చు ప్రక టించాలని డిమాండ్ చేశారు.ధర్నా అనంతరం వివిధ డిమాండ్లతో కూడు కున్న వినతిపత్రం జిల్లా కలెక్టర్ లోని ఆర్డీవో రమేష్ కు అందజేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జోషి, సిఐటియు జిల్లా నాయకు లు నరహరి మాట్లాడారు . ఆశా యూనియన్ నాయ కులు ఉమా, నిర్మల, భాగ్య మ్మ, దస్తమ్మ, శాంతమ్మ , భాగ్యమ్మ, నీలమ్మ, అనురా ధ, శశికళ, బాలమణి , స్వాతి, రాధ ,నర్మద లక్ష్మి, తదితరుల తోపాటు 400 మంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీల ఎంపిక



నారాయణపేట నవంబర్ 16: మాగనూరు మండలంలో సోమవారం మంత్రి వాకిటి శ్రీహరి, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి సూచనల మేరకు ఆదేశాలమేరకు మాగనూర్ మండల అధ్య క్షులు శివరాం రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్ గౌడ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దండు ఆనంద్ మార్కెట్ డైరెక్టర్ శంకర్ లింగం ఎక్స్ ఎంపిటిసి మౌలాలి రమేష్ సమక్షంలో మండలంలోని పలు గ్రామాల కాంగ్రెస్ కమిటీలను ఎన్నుకున్నారు. మండలంలోని ఓబులా పూర్, కోత్తపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలు యూత్ కాంగ్రెస్ కమిటీ బీసీ సెల్ కమిటీ ఎస్సీ సెల్ కమిటీ మహిళా విభాగం లలో కమిటీలను ఏకగ్రీ వంగా ఎన్నుకోవడం జరిగింది ఓబులాపూర్ కాంగ్రెస్ అధ్యక్షులుగా గొల్ల రంగప్ప యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా దానమోల్ల మహేష్ బీసీ సెల్ అధ్యక్షు లుగా పల్లె నర్సింలు, కొత్తపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా కరిమేని శేఖర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎం ఆంజనేయులు బీసీ సెల్ అధ్యక్షులుగా జి ఆనంద్ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా కొనింటి శంకరప్ప గార్లను గ్రామాలలోని కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం ఏకగ్రీవంగా జరిగినందుకు గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

జర్నలిస్టులకు జాతీయ పత్రికా దినోత్సవ శుభాకాం క్షలు తెలిపిన పి ఆర్ టి యు



నారాయణపేట నవంబర్ 16 : జాతీయ పత్రిక దినోత్సవం సందర్భంగా నారాయణపేట జిల్లా పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు వై.జనార్ధన్ రెడ్డి,ఇతర నాయకులు జర్నలిస్టులకు ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతుప్రజాస్వామ్యానికి పత్రికా రంగం నాల్గవ స్తంభం అన్నారు. సమాజం లో ప్రజాస్వామ్య విలువల ను పరిరక్షిస్తూ, ప్రజల గొంతుకగా నిలుస్తూ, నిత్యం 24 గంటలూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమాజంలోని మంచి చెడులను ప్రజల దృష్టికి తీసుకువస్తూ, వివిధ రంగాల్లో చైతన్యం నింపుతున్న పాత్రికేయ మిత్రుల సేవలు అభినంద నీయం అన్నారు.నిజాన్ని నిర్భయంగా వెలుగులోకి తీసుకువస్తూ, ప్రజా సమ స్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్తూ, సమాజ అభ్యు న్నతికి నిరంతరం కృషి చేస్తున్న పత్రికా, మీడియా మిత్రులందరికీ జాతీయ పత్రికా దినోత్సవం సంద ర్భంగా నారాయణ పేట జిల్లా శాఖ పక్షాన హృద యపూర్వక శుభాకాంక్షలు అభినందనలుతెలిపారు.ఈకార్యక్రమంలో నాయకు లు పి.వెంకట్ రెడ్డి,ఎం రఘువీర్ ,తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: బాలకృష్ణ రెండెక్కి

విద్యార్థినుల భద్రతపై ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు

అగ్నిప్రమాద ఘటనపై బీజేపీ జిల్లా అధ్యక్షుడు సత్యయాదవ్ ఆగ్రహం



నారాయణపేట, నవంబర్ 16 : నారాయణపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య విద్యార్థినుల వసతి గృహం లో జరిగిన అగ్నిప్రమాద ఘటనపై బీజేపీ జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశా రు. సోమవారం ఆయన హాస్టల్‌ను సందర్శించి అగ్నిప్రమాదం జరిగిన గదిని, అక్కడిపరిస్థితులను పరిశీలించారు. విద్యార్థిని లతో మాట్లాడి ప్రమాద వివరాలతో పాటు వసతి గృహంలో నెలకొన్న సమ స్యలను అడిగి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా సత్య యాదవ్ మాట్లా డుతూ 24 మంది విద్యా ర్థినులు నివసిస్తున్న హాస్ట ల్‌లో కనీస భద్రతా ఏర్పా ట్లు లేకపోవడం ఆందోళన కరమన్నారు.అగ్నిప్రమాదంలో విద్యార్థినులకు సంబం ధించిన పుస్తకాలు, విద్యా ర్హత సర్టిఫికెట్లు, గుర్తింపు కార్డులు, నగదు, ఇతర వ్యక్తిగత వస్తువులు దగ్ధం కావడం బాధాకరమన్నారు. విద్యార్థినుల ప్రాణాలకు ముప్పు వాటిల్లే పరిస్థితులు ఉన్నప్పటికీ అధికారులు ముందస్తు భద్రతా చర్యలు చేపట్టకపోవడంపై ప్రశ్నిం చారు. హాస్టల్‌లో అగ్నిమా పక పరికరాలు, సరైన భద్ర తా ఏర్పాట్లు, వెంటిలేషన్, తాగునీటి సరఫరా వంటి కనీస సౌకర్యాలు కల్పించా ల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. విద్యార్థినులు పలుమార్లు తమ సమస్య లను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కాకపోవడం ఏమిటని నిలదీశారు. అద్దె భవనంలో కొనసాగుతున్న వసతి గృహానికి అవసరమైన సౌకర్యాలు కల్పించడంతో పాటు విద్యార్థినుల భద్రత కు తక్షణ చర్యలు చేపట్టా లని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టరేట్‌కు కూతవేటు దూరంలోనే విద్యార్థినుల వసతి గృహం ఉన్నప్పటికీ ఇలాంటి పరిస్థి తులు నెలకొనడం అధికా రుల పర్యవేక్షణ తీరుపై ప్రశ్నలు లేవనెత్తుతోంద న్నారు. ప్రభుత్వం ఈ ఘటనను తీవ్రంగా పరిగ ణించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, అగ్నిప్రమా దంలో నష్టపోయిన విద్యా ర్థినులకు తగిన సహాయం అందించాలని, హాస్టల్‌లోని సమస్యలను వెంటనే పరి ష్కరించాలని సత్య యాద వ్ కోరారు. ఈ కార్యక్ర మంలో బీజేపీ నాయకులు పట్టణ అధ్యక్షుడు పోషల్ వినోద్, పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, మాజీ బీసీ మోర్చా వైస్ ప్రెసిడెంట్ ప్రభజన్, చిన్న రఘు, విజయ్ నవులే కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రముఖుల మృతికి ఏఐకేఎస్ మహాసభ సంతాపం

సీతారాం ఏచూరి, అచ్యుతానందన్, శంకరయ్య, సరంపల్లి మల్లారెడ్డికి నివాళులు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ : నల్లగొండలో జరుగుతున్న అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) 36వ జాతీయ మహాసభ వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, ప్రజా ఉద్యమ నాయకులు, రైతు నేతలు, మేధావులు, అమరవీరుల మృతికి సంతాపం ప్రకటించింది.ఈ మేరకు మహాసభలో ప్రవేశపెట్టిన సంతాప తీర్మానంలో పలువురు ప్రముఖుల సేవలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పించింది.సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శిగా, మార్క్సిస్టు మేధావిగా విశేష సేవలందించిన కామ్రేడ్ సీతారాం ఏచూరి, కేరళ మాజీ ముఖ్యమంత్రి వి.ఎస్. అచ్యుతానందన్, పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య, ఏఐకేఎస్ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, అధ్యక్షుడు ఎన్. శంకరయ్య, ప్రముఖ రైతు నాయకుడు సరంపల్లి మల్లారెడ్డి మృతికి సంతాపం వ్యక్తం చేసింది. వీరితోపాటు దేశవ్యాప్తంగా రైతు ఉద్యమానికి సేవలందించిన మదన్ ఘోష్, జి.సి. బయ్యారెడ్డి తదితర నాయకులను స్మరించుకుంది.కార్మిక, వ్యవసాయ కార్మిక సంఘాల నేతలు బసుదేవ్ ఆచార్య, సునీత్ చోప్రా, కనై బెనర్జీ, ఎం.ఎం. లారెన్స్ తదితరుల మృతికి కూడా సంతాపం ప్రకటించింది. సీపీఐ మాజీ ప్రధాన కార్యదర్శి, నల్లగొండ మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి, ఏఐకేఎస్ నేత అతుల్ కుమార్ అంజన్, హరిత విప్లవ పితామహుడు డాక్టర్ ఎం.ఎస్. స్వామినాథన్, శాస్త్రవేత్త ఎం.పి. పరమేశ్వరన్, మానవ హక్కుల కార్యకర్త ప్రొఫెసర్ జి.ఎన్. సాయిబాబా సహా పలువురు మేధావులు, కళాకారులు, ప్రముఖులకు నివాళులర్పించింది.గాజా, పాలస్తీనా, ఇరాన్ తదితర ప్రాంతాల్లో యుద్ధాలు, ఇజ్రాయెల్ దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన అమాయక ప్రజలు, ముఖ్యంగా మహిళలు, చిన్నారుల మృతికి తీవ్ర విచారం వ్యక్తం చేసింది. పహల్గామ్ ఉగ్రదాడి బాధితులు, దేశంలోని మత, కుల హింసలో ప్రాణాలు కోల్పోయినవారిని స్మరించుకుంది. అప్పుల బాధలు, ప్రభుత్వ విధానాల కారణంగా ఆత్మహత్యలకు పాల్పడిన రైతులు, వ్యవసాయ కార్మికులు, యువతకు నివాళులర్పించింది. వాయనాడ్ కొండచరియల విపత్తుతోపాటు వరదలు, తుఫానులు, భూకంపాల్లో మరణించినవారి కుటుంబాలకు సానుభూతి తెలిపింది. రైతు, ప్రజా ఉద్యమాల కోసం ప్రాణాలర్పించిన అమరవీరులు కామ్రేడ్ సామినేని రామారావు, సుభాష్ ముండా, బాదల్ శీల్, ఆనంద్ దేవ్ సంగ్వాన్, అనరుల్ ఇస్లాం తదితరులను స్మరించుకుంది. దేశవ్యాప్తంగా వామపక్ష, ప్రజాస్వామ్య ఉద్యమాల్లో అమరులైన వారందరికీ మహాసభ ఘనంగా నివాళులర్పించింది.

ప్రజా వినతులు, దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి..

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన జిల్లా కలెక్టర్







ఖమ్మం, నవంబర్ -16: లోకల్ గైడ్ బ్యూరో : ప్రజల నుంచి స్వీకరించిన వినతులు, దరఖాస్తులను జాప్యం లేకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డిలతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఏదులాపురం మున్సిపాలిటీ ఎస్సీ కాలనీకి చెందిన పి. వెంకన్న తనకు వినికిడి సమస్య ఉందని, సదరం సర్టిఫికెట్ జారీ చేసి వికలాంగుల పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డీఆర్డీఓకు పంపిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కైకొండాయిగూడెం గ్రామానికి చెందిన ముస్లిం ప్రతినిధులు తమ గ్రామంలో 40 కుటుంబాలు నివసిస్తున్నాయని, అంత్యక్రియలు నిర్వహించేందుకు స్థలం లేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. గ్రామంలోని సర్వే నంబర్ 223/ఏలో ఉన్న 3 ఎకరాల 3 గుంటల ప్రభుత్వ భూమిలో ఒక ఎకరం కబ్రస్థాన్ కోసం కేటాయించాలని కోరుతూ దరఖాస్తు సమర్పించారు. దీనిపై తహసీల్దార్‌కు పంపిస్తూ క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. చింతకాని మండలం పాతర్లపాడు గ్రామానికి చెందిన ఏ. మునయ్య తనకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పీడీ హౌసింగ్‌కు పంపిస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముదిగొండ మండలం బాణాపురం గ్రామానికి చెందిన వేముల వెంకటేష్ తన కుమారులకు ప్రైవేట్ పాఠశాలలో ఉచిత విద్య అందేలా ఫీ రీయింబర్స్మెంట్ వచ్చేలా చూడాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా విద్యాశాఖ అధికారి, సంక్షేమ శాఖ అధికారులకు పంపిస్తూ పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సీహెచ్. రామమూర్తి, హౌజింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మాతా శిశు ఆసుపత్రిలో టీఎన్జీవోల సభ్యత్వ నమోదు కార్యక్రమం

సభ్యత్వం అంటే పైసల సేకరణ కాదు...

గుణగణాలున్న నాయకులను, పోరాటయోధులను

సమీకరించడం --

టిఎన్జీఓ అధ్యక్షులు జిల్లాదారం శ్రీనివాసరెడ్డి



కరీంనగర్ నవంబర్ 16 లోకల్ గైడ్ : కరీంనగర్‌లోని మాతా శిశు ఆసుపత్రిలో సోమవారం భోజన విరామ సమయంలోటీఎన్జీవోల సంఘం కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు, ఎంప్లాయీస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నర్సింగ్ ఆఫీసర్లు, నర్సింగ్ సూపరింటెండెంట్లకు సభ్యత్వాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, టీఎన్జీవోల సంఘంలో సభ్యత్వం అంటే కేవలం పైసల సేకరణ కాదు... గుణగణాలున్న ఉద్యోగులను, నిబద్ధత కలిగిన నాయకులను, హక్కుల కోసం పోరాడే పోరాటయోధులను సమీకరించడం. ఎనిమిది దశాబ్దాల ఘన చరిత్ర కలిగిన టీఎన్జీవోల సంఘం ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు, సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. నర్సింగ్ ఉద్యోగులు సాధారణ ఉద్యోగులు కాదు... ప్రజల ప్రాణాలకు రక్షణగా నిలిచే సేవా సైనికులు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోనూ, విషజ్వరాలు ప్రబలిన సమయంలోనూ తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి ప్రజలకు వైద్య సేవలందించిన మహోన్నత సేవకులని కొనియాడారు. మీరు ప్రజల ప్రాణాలను కాపాడే సేవకులైతే... మీకు ఏ ఆపద వచ్చినా కంటికి రెప్పలా, కడుపులో పెట్టుకొని కాపాడుకునే బాధ్యత టీఎన్జీవోల సంఘానిది. విధి నిర్వహణలో ఎవరైనా ఆటంకాలు కలిగించినా, ప్రభుత్వపరంగా మీకు రావాల్సిన హక్కులకు భంగం కలిగినా, మీ వెనుక జిల్లా, రాష్ట్ర సంఘం అండగా నిలబడి న్యాయం జరిగే వరకు పోరాడుతుందని భరోసా ఇచ్చారు. టీఎన్జీవోల సంఘం క్రమశిక్షణకు, ఐక్యతకు మారుపేరని, ప్రభుత్వ ఆదేశాలను, ఉన్నతాధికారుల సూచనలను గౌరవిస్తూ అంకితభావంతో విధులు నిర్వహించాలని సూచించారు. సంఘం పేరును ఉపయోగించి ఎవరూ అవాంఛనీయ కార్యకలాపాలకు పాల్పడరాదని, సంఘం గౌరవ ప్రతిష్ఠలను కాపాడటం ప్రతి సభ్యుడి బాధ్యతని స్పష్టం చేశారు. ఉద్యోగుల ఐక్యతే సంఘానికి బలం... ఉద్యోగుల సంక్షేమమే సంఘం లక్ష్యం... ఉద్యోగులకు అన్యాయం జరిగితే పోరాటమే మా మార్గం. మీ సేవలకు సమాజం అండగా నిలవాలి, మీ హక్కులకు సంఘం అండగా నిలుస్తుంది అని దారం శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సంగేం లక్ష్మణరావు, జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ గౌడ్, పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, తిమ్మాపూర్ అధ్యక్షులు పోలు కిషన్, నాయకులు కమలాకర్, లవకుమార్, కరుణాకర్, నారాయణ, గుండ రాజేష్ బండ అన్వేష్ ప్రకాశం రాహేల్ రాజేష్ దిలీప్ ఉదయ్ సరోజ రాధిక షెర్లీ ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎస్ఎస్--బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా విస్తృత పోరాటాలు .

వామపక్ష, ప్రజాస్వామిక, లౌకిక శక్తుల ఐక్యతతో ప్రతిఘటన.

ఆందోళన, ప్రచారం, సంస్థాగత నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలి

మహాసభల ప్రారంభ సభలో

ఏఐకేఎస్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ అశోక్ ధావలే.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ : కేంద్రంలో బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వం కొనసాగితే శ్రామికులు, రైతులు, వ్యవసాయ కార్మికులతో పాటు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలపై దాడులు మరింత తీవ్రతరమవుతాయని అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) జాతీయ అధ్యక్షుడు డాక్టర్ అశోక్ ధావలే అన్నారు. దేశీయ, విదేశీ కార్పొరేట్ సంస్థలకు మరింత ప్రయోజనం చేకూర్చే విధానాలు అమలవుతాయని, అవినీతి కుంభకోణాలు పెరిగే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. సామ్రాజ్యవాద శక్తులకు దేశం మరింతగా లొంగిపోయే పరిస్థితులు ఏర్పడతాయని ఆందోళన వ్యక్తం చేశారు.నల్లగొండలో నవంబర్ 15 నుంచి 18 వరకు జరుగుతున్న ఏఐకేఎస్ 36వ జాతీయ మహాసభల్లో భాగంగా సోమవారం కామ్రేడ్ సారంపల్లి మల్లారెడ్డి నగర్ ,కామ్రేడ్ వి.ఎస్. అచ్యుతానందన్ హాల్ ,కామ్రేడ్ ఎన్. శంకరయ్య వేదిక లో 36వ ఆల్ ఇండియా



మహాసభలిలి ఆయన అధ్యక్ష ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా దేశంలో ప్రస్తుత రాజకీయ, ఆర్థిక, సామాజిక పరిస్థితులు, రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు, వామపక్ష ఉద్యమాల భవిష్యత్ కార్యాచరణపై తన అభిప్రాయాలను వెల్లడించారు. ఆర్ఎస్ఎస్ భావజాలం, హిట్లర్ నాజీయిజం, ముస్సోలినీ ఫాసిజం మధ్య సంబంధాలున్నాయని ధావలే తన ప్రసంగంలో విమర్శించారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ, సంఘ్ పరివార్ శక్తుల రాజకీయ, సైద్ధాంతిక ప్రభావం ప్రజాస్వామ్యం, లౌకికవాదం, జాతీయ సార్వభౌమాధికారం, సమాఖ్య వ్యవస్థ, సామాజిక ఆర్థిక న్యాయం, భారత రాజ్యాంగానికి ముప్పుగా పరిణమిస్తుందని పేర్కొన్నారు.

ఏడు రంగాల్లో నిరంతర పోరాటం

ఆర్ఎస్ఎస్--బీజేపీతో పాటు వాటి అనుబంధ మతతత్వ సంస్థల విధానాలను ఎదుర్కొనేందుకు రాజకీయ, సైద్ధాంతిక, ఆందోళనాత్మక, సామాజిక, సాంస్కృతిక--సాహిత్య, మీడియా, సంస్థాగత రంగాల్లో బహుముఖ పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. కేవలం రాజకీయ పోరాటాలకే పరిమితం కాకుండా ప్రజల్లో చైతన్యం కల్పించేలా నిరంతర కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.ప్రజాస్వామిక, లౌకిక శక్తులను ఐక్యం చేయడంతో పాటు వామపక్ష శక్తులను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

రైతు, కార్మిక సంఘాల ఐక్య పోరాటాలు.

దేశంలో వామపక్ష, ప్రజాస్వామిక, లౌకిక శక్తులన్నింటినీ ఐక్యం చేసి ఆర్ఎస్ఎస్--బీజేపీ కూటమి విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని ధావలే పిలుపునిచ్చారు. వ్యవసాయ, పారిశ్రామిక రంగాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను ప్రతిఘటించేందుకు కార్మికవర్గం, రైతాంగం, వ్యవసాయ కార్మిక సంఘాలన్నింటినీ ఐక్య పోరాటాల్లోకి తీసుకురావాలని అన్నారు. జాతీయ సార్వభౌమాధికారం, జాతీయ ఐక్యత, ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సమాఖ్య వ్యవస్థతో పాటు ప్రజల సామాజిక, ఆర్థిక హక్కులు, జీవనోపాధిని పరిరక్షించుకోవడానికి ఈ ఐక్య పోరాటాలు అవసరమని వివరించారు.

ఏఐకేఎస్ స్వతంత్ర శక్తిని పెంచుకోవాలి .

వామపక్ష ఉద్యమాల స్వతంత్ర శక్తిని, ముఖ్యంగా అఖిల భారత కిసాన్ సభ సంస్థాగత బలాన్ని భారీగా, వేగంగా పెంచుకోవాలని



ఆయన సూచించారు.ఇందుకోసం లెనిన్ ప్రతిపాదించిన ఆందోళన (అజిటేషన్), ప్రచారం ((ప్రొపగాండా), సంస్థ (ఆర్గనైజేషన్) అనే మూడు సూత్రాలను అన్ని స్థాయిల్లో సృజనాత్మకంగా అమలు చేయాలని అన్నారు. ప్రజల సమస్యలను కేంద్రంగా చేసుకుని వారి మధ్య పనిచేసే 'మాస్ లైన్' విధానానికి ఉద్యమాలు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు.వామపక్షాల స్వతంత్ర బలం పెరిగినప్పుడే సమూలమైన సామాజిక, ఆర్థిక, రాజకీయ మార్పులకు మార్గం సుగమమవుతుందని అభిప్రాయపడ్డారు. ప్రజా సమస్యలపై నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తూ, సైద్ధాంతిక, రాజకీయ, సాంస్కృతిక రంగాల్లో ప్రజలను చైతన్యపరచాలని పిలుపునిచ్చారు. చరిత్ర నుంచి స్ఫూర్తి పొందాలి.

జర్మనీలో హిట్లర్ నాజీయిజం, ఇటలీలో ముస్సోలినీ ఫాసిజం చారిత్రకంగా పరాజయం పాలయ్యాయని ధావలే గుర్తుచేశారు. ఆయా ఫాసిస్టు శక్తులను ఓడించడంలో వామపక్షాల పోరాటాలకు, ఎర్రజెండా ఉద్యమాలకు కీలక పాత్ర ఉందని పేర్కొన్నారు. అదే చారిత్రక స్ఫూర్తితో నేటి పరిస్థితుల్లో ప్రజాస్వామిక, లౌకిక శక్తుల ఐక్యతను బలోపేతం చేస్తూ నిరంతర పోరాటాలకు సిద్ధం కావాలని ఏఐకేఎస్ 36వ జాతీయ మహాసభలకు ఆయన పిలుపునిచ్చారు.

పదవి లేకున్నా ప్రజాసేవలో ముందుంటున్న యువ నాయకుడు మిర్యాల ప్రీతం

సీఎం నుంచి ఎమ్మెల్యే, మంత్రి కార్యక్రమాల

వరకు అన్నీ తానై నిర్వహణ

సొంత నిధులతో భారీ ర్యాలీలు, ప్రజల్లోకి సంక్షేమ పథకాలు

తండ్రి మిర్యాల రాఘవరావు అండదండలతో కాంగ్రెస్

కార్యక్రమాల్లో చురుకైన పాత్ర


మిర్యాల ప్రీతంకు హాట్సాఫ్ చెబుతున్న శేరిలింగంపల్లి ప్రజలు



సైబరాబాద్, నవంబర్ 16 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి అధికారిక పదవి లేకపోయినా, ఓ పదవిలో ఉన్న నాయకుడికి ఏమాత్రం తీసిపోని విధంగా ప్రజాసేవలో ముందుంటూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్న యువ నాయకుడు మిర్యాల ప్రీతం. పార్టీ పట్ల అంకితభావం, నాయకత్వంపై నమ్మకం, ప్రజల పట్ల బాధ్యతతో నిరంతరం పనిచేస్తూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని స్థానిక ప్రజలు అభిప్రాయపడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ప్రముఖ సంఘ సేవకుడు, బిల్డర్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న మిర్యాల రాఘవరావు తనయుడిగా, తండ్రి అందిస్తున్న ప్రోత్సాహం, అండదండలతో మిర్యాల ప్రీతం కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నారు. ఒకవైపు తండ్రి మిర్యాల రాఘవరావు ప్రజాసేవలో తనదైన ముద్ర వేస్తూ సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటుండగా, మరోవైపు ఆయన స్ఫూర్తితో మిర్యాల ప్రీతం రాజకీయ, సామాజిక కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తున్నారు. ముఖ్యమంత్రి స్థాయి కార్యక్రమం నుంచి ఎమ్మెల్యే నిర్వహించే కార్యక్రమం వరకు, మంత్రులు పాల్గొనే సభలు, సమావేశాలు, పార్టీ కార్యక్రమాలు ఏవైనా సరే వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మిర్యాల ప్రీతం చురుకైన పాత్ర పోషిస్తున్నారు. కార్యక్రమం ఏ స్థాయిలో ఉన్నా తన బాధ్యతగా భావించి ముందుండి ఏర్పాట్లు చేయడం, ప్రజలను సమీకరించడం, భారీ ర్యాలీలు నిర్వహించడం, పార్టీ శ్రేణులను సమన్వయం చేయడం వంటి పనులను ఎంతో ఉత్సాహంతో చేపడుతున్నారు. ముఖ్యంగా పార్టీ కార్యక్రమాల కోసం సొంత నిధులను సైతం వెచ్చిస్తూ, ఎలాంటి పదవులు లేదా రాజకీయ ప్రయోజనాలను ఆశించకుండా పనిచేయడం ఆయన ప్రత్యేకతగా నిలుస్తోందని స్థానికులు పేర్కొంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అర్హులైన ప్రజలకు చేరువ చేయాలనే లక్ష్యంతో వాటిపై విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పించేందుకు కృషి చేస్తున్నారు. కేవలం రాజకీయ కార్యక్రమాలకే పరిమితం కాకుండా ప్రజా సమస్యలు, సామాజిక అంశాలు, యువతకు సంబంధించిన కార్యక్రమాలపైనా మిర్యాల ప్రీతం ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. పార్టీ నాయకత్వం నిర్వహించే కార్యక్రమాలకు తన వంతు సహకారం అందిస్తూ, కార్యకర్తలను కలుపుకొని ముందుకు సాగుతున్నారు. సాధారణంగా రాజకీయాల్లో ఒక పదవి వస్తేనే బాధ్యతలు నిర్వహించే వారు ఎక్కువగా కనిపిస్తుంటారని, అయితే ఎలాంటి అధికారిక హోదా లేకుండానే పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ప్రజల మధ్య ఉంటున్న మిర్యాల ప్రీతం ప్రత్యేకతను పలువురు ప్రస్తావిస్తున్నారు. తండ్రి మిర్యాల రాఘవరావు ప్రజాసేవా నేపథ్యం, ఆయన అందిస్తున్న సహకారం, ప్రోత్సాహం మిర్యాల ప్రీతం రాజకీయ ప్రయాణానికి తోడ్పడుతున్నాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీలో మిర్యాల ప్రీతంకు తగిన గుర్తింపు, సముచిత స్థానం కల్పించాలని పలువురు యువకులు, పార్టీ అభిమానులు ఆకాంక్షిస్తున్నారు. పదవులు లేకున్నా బాధ్యతతో పనిచేస్తూ, పార్టీ కార్యక్రమాలను పెద్ద ఎత్తున ప్రజల్లోకి తీసుకెళ్తున్న మిర్యాల ప్రీతంకు శేరిలింగంపల్లి ప్రజలు హాట్సాఫ్ చెబుతున్నారు.

సత్తుపల్లి, వేంసూరు మండల కాంగ్రెస్ పార్టీ కమిటీల ప్రకటన..

పార్టీ బలోపేతానికి సమష్టిగా కృషి చేయాలి: ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్



సత్తుపల్లి : లోకల్ గైడ్ : ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గారు, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిఅధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ గారు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ గారి ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గంలోని సత్తుపల్లి మండల, టౌన్ మరియు వేంసూరు మండల కాంగ్రెస్ పార్టీ కమిటీలను అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లాలోనే తొలిసారిగా సత్తుపల్లి మండల, టౌన్ కాంగ్రెస్ పార్టీ కమిటీలను ప్రకటించడం పట్ల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సత్తుపల్లి మండల పార్టీ అధ్యక్షులు బిమిరెడ్డి సుబ్బారెడ్డి గారు ప్రతి గ్రామంలో పార్టీ కార్యక్రమాలను సమన్వయం చేస్తూ, గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న తీరును అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ గారు, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గారు అభినందించారు. అదేవిధంగా సత్తుపల్లి టౌన్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, పట్టణ కమిటీ ఏర్పాటులో కీలకంగా సహకరించిన గాదె చెన్నారావు గారిని నాయకులు అభినందించారు. వేంసూరు మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, మండలంలోని అన్ని గ్రామాలను సమన్వయం చేసుకుంటూ పార్టీ కమిటీల ఏర్పాటులో చురుకైన పాత్ర పోషిస్తున్న వేంసూరు మండల పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి గారిని కూడా ఎమ్మెల్యే గారు, ణజజ అధ్యక్షులు అభినందించారు. అలాగే వేంసూరు మండలంలోని అన్ని గ్రామాల అధ్యక్షులు, గ్రామ కమిటీల సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గారు మాట్లాడుతూ.. "ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి గ్రామంలోని ప్రతి ఒక్కరికీ చేరవేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలందరిపై ఉంది. పార్టీ కోసం ప్రతి ఒక్కరూ సమష్టిగా కష్టపడాలి. రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీ గారిని దేశ ప్రధానమంత్రిగా చేసుకునే లక్ష్యంతో ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలి. గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్, మండల మరియు టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వేంసూరు మండల పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, కౌన్సిలర్లు,సభ్యులు, నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, కమిటీ సభ్యులు, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: బాలకృష్ణ రెండెక్కి

మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుడికి అరుదైన గుర్తింపు

గ్లోబల్ హ్యూమన్ రైట్స్ అండ్ యాంటీ కరప్షన్ అండ్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్ట్ సహకారంతో కార్యక్రమం

తెలుగు స్కూల్ అసిస్టెంట్‌గా సేవలందిస్తున్న వి. స్వామి కి విద్యారంగంలో ఆయన అందిస్తున్న సేవలను గుర్తిస్తూ అవార్డును అందించారు.



కుత్బుల్లాపూర్ నవంబర్ 16 (లోకల్ గైడ్ ప్రతినిధి) : విద్యారంగంలో విశేష సేవలు అందిస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తున్న ఉపాధ్యాయుల సేవలను గుర్తించి వారిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్లోబల్ హ్యూమన్స్ట్ అండ్ యాంటీ కరప్షన్ అండ్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్ట్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా తెలుగు స్కూల్ అసిస్టెంట్‌గా సేవలందిస్తున్న వి. స్వామి కి విద్యారంగంలో ఆయన అందిస్తున్న సేవలను గుర్తిస్తూ అవార్డును అందించారు.విద్యార్థుల్లో భాషా పరిజ్ఞానాన్ని పెంపొందించడం, తెలుగు భాషా సంస్కృతుల పట్ల అభిరుచిని కలిగించడం, నాణ్యమైన విద్యను అందించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని నిర్వాహకులు పేర్కొన్నారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివని, వారి కృషిని గుర్తించి గౌరవించడం అభినందనీయమని తెలిపారు.

జాతీయ సాఫ్ట్ బాల్ పోటీలకు బెల్లంపల్లి సిఓఈ విద్యార్థులు..



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ సాఫ్ట్ బాల్ పోటీలకు బెల్లంపల్లి సీఓఈ విద్యార్థులు ఎంపికైనట్లు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి పిడి బాబురావు తెలిపారు.బండారి వినయ్(సిఓఈ బెల్లంపల్లి),రాం టేకె ప్రణవ్(సిఓఈ బెల్లంపల్లి),అదేవిధంగా పుల్లూరి రాహుల్(సోషల్ వెల్ఫేర్ కళాశాల ఆసిఫాబాద్)విద్యార్థులు జాతీయ స్కూల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించే జాతీయ సాఫ్ట్ బాల్ పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు.ఈనెల 7,8లలో హైదరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయ పోటీలకు వీరు ఎంపికైనట్లు ఆయన తెలిపారు.ఈనెల18నుండి 22వరకు చండీగఢ్ లో జాతీయ స్కూల్ గేమ్స్ సాఫ్ట్ బాల్ పోటీలు జరగనున్నాయి.పిడి,పాఠశాల పీఈటి,రిటైర్డ్ అదనపు ఎస్పి పులాల రవికుమార్ లు బెల్లంపల్లి రైల్వే స్టేషన్ లో వారికి శుభాకాంక్షలు తెలిపి జాతీయ స్థాయి పోటీల్లోను రాణించాలని ఆకాంక్షించారు.ఈ మేరకు జాతీయ పోటీలకు ఎంపికైన విద్యార్థులకు జిల్లా సాఫ్ట్ బాల్ క్రీడ ఫౌండర్ బి వేణుగోపాల్,అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి కిరణ్ కుమార్,కోచ్ లు జిశాన్,అంజని ప్రసాద్ లు అభినందనలు తెలిపారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : లక్షెట్టిపేట మండలం సూరారం రాష్ట్ర రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొని సూరారం గ్రామానికి చెందిన చెల్లా చరణ్ (17) అనే యువకుడు మృతి చెందినట్లు లక్షట్ పేట ఎస్ఐ గోపతి సురేష్ తెలిపారు.మృతుడు ఆదివారం రాత్రి తన అన్న జస్వంత్ మరో ఇద్దరు మిత్రులతో కలిసి ఆర్ అండ్ ఆర్ కాలనీ వద్దగల హనుమాన్ దేవాలయం నుండి ఇంటికి నడుచుకుంటు వెళ్తుండగా లక్షెట్టిపేట వైపు నుండి మంచిర్యాల వైపు వెళ్తున్న గుర్తుతెలియని వాహనం ఢీకొట్టి వెళ్లిపోగా చరణ్ చెట్లపొదల్లో ఎగిరిపడి చనిపోయాడు.ఈ ప్రమాదంలో తనతో పాటు ఉన్న జస్వంత్,సిద్ధార్థ్ లకు స్వల్ప గాయాలయ్యాయి.మృతుని తండ్రి చెల్లె రవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ప్రజాస్వామ్య పరిరక్షణలో పత్రికా రంగం పాత్ర ఎంతో కీలకం

జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా జర్నలిస్టులకు శుభాకాంక్షలు

తెలిపిన ప్రముఖ సంఘ సేవకుడు..బద్దం కొండల్ రెడ్డి



సైబరాబాద్, నవంబర్ 16 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : జాతీయ పత్రికా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రముఖ సంఘ సేవకుడు, మదర్ సేవా సమితి సోషల్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దం కొండల్ రెడ్డి పాత్రికేయులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రికా రంగం నాలుగో స్తంభంగా ఎంతో కీలకమైన పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. సమాజంలో జరుగుతున్న పరిణామాలను ప్రజలకు తెలియజేయడంతో పాటు, ప్రజా సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడంలో జర్నలిస్టుల పాత్ర అభినందనీయమన్నారు. ప్రజల గొంతుకగా నిలుస్తూ, సమాజంలోని సమస్యలు, అవినీతి, అక్రమాలు, ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులను వెలుగులోకి తీసుకువస్తూ పత్రికా రంగం నిరంతరం ప్రజాసేవ చేస్తోందని కొనియాడారు. ఎన్నో సవాళ్లు, ఒత్తిళ్లు, ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటూ జర్నలిస్టులు విధులు నిర్వహిస్తున్నారని, ఎండ, వాన, రాత్రి, పగలు అనే తేడా లేకుండా ప్రజలకు సమాచారాన్ని అందించేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. ముఖ్యంగా క్షేత్రస్థాయిలో పనిచేసే విలేకరులు స్థానిక సమస్యలను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం ద్వారా ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నారని తెలిపారు. సమాజంలో మంచి మార్పు తీసుకురావడానికి పత్రికా రంగం ఒక శక్తివంతమైన సాధనమని, వాస్తవాలను నిర్భయంగా వెలుగులోకి తీసుకువస్తూ, ప్రజలకు సరైన సమాచారాన్ని అందించడం పత్రికల బాధ్యత అని పేర్కొన్నారు. జర్నలిస్టుల సంక్షేమం, భద్రతకు ప్రభుత్వాలు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు కృషి చేస్తున్న ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా ప్రతినిధులందరికీ మరోసారి శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు బద్దం కొండల్ రెడ్డి పేర్కొన్నారు.

మధుకాన్ షుగర్ ఫ్యాక్టరీలో చెరుకు గానుగ ప్రారంభం

రైతుల శ్రేయస్సును కాంక్షిస్తూ సుదర్శన హోమం

నష్టాలు వస్తున్నా రైతుల కోసమే

కర్మాగారం నిర్వహణ -- మాజీ ఎంపీ నామ

లాభాపేక్ష లేకుండా మధుకాన్

షుగర్ ఫ్యాక్టరీ నిర్వహణ -- మాజీ ఎంపీ నామ

రైతుల సంక్షేమమే మధుకాన్ షుగర్ ఫ్యాక్టరీ ధ్యేయం -- మాజీ ఎంపీ నామ





ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి : లోకల్ గైడ్ : మండలం రాజేశ్వరపురం గ్రామంలోని మధుకాన్ షుగర్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ మిటెడ్ కర్మాగారంలో 2026--27 చెరకు గానుగ సీజన్ సోమవారం ఘనంగా ప్రారంభమైంది. ఆ సంస్థ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ మాజీ లోక్‌సభా పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తన సతీమణి చిన్నమ్మతో కలిసి ఉదయం 9.54 గంటలకు చెరకు గడలను గానుగలో వేసి సీజన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కర్మాగారంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, నూతన గానుగ సీజన్ విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు. అనంతరం కర్మాగారం జోన్ పరిధిలోని చెరకు రైతులు, వివిధ రైతు సంఘాల నాయకులతో నామ మాట్లాడుతూ రైతులతో కర్మాగారానికి ఉన్న అనుబంధాన్ని, చెరకు సాగులో వారు ఎదుర్కొంటున్న పరిస్థితులను వివరించారు. ఈ సందర్భంగా నామ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో చక్కెర పరిశ్రమ తీవ్ర గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నదని పేర్కొన్నారు. అనేక ఆర్థిక, నిర్వహణపరమైన సవాళ్లు పరిశ్రమల మనుగడకు ఇబ్బందిగా మారుతున్నాయని వివరించారు. ఇలాంటి పరిస్థితుల్లో రైతులు కర్మాగారానికి సహకరించాలని కోరారు. రైతులు, పరిశ్రమ పరస్పర సహకారంతో ముందుకు సాగినప్పుడే ఇరువర్గాలకు ప్రయోజనం కలుగుతుందని అన్నారు. మధుకాన్ కర్మాగారం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు ఎదుర్కొన్న ఆర్థిక పరిస్థితులను ఈ సందర్భంగా రైతులకు వివరించారు. మొత్తం 26 సంవత్సరాల నిర్వహణలో కోజనరేషన్ విద్యుత్ ఉత్పత్తి విభాగంలో రెండేళ్లు, చక్కెర ఉత్పత్తి విభాగంలో మరో రెండేళ్లు మాత్రమే లాభాలు వచ్చాయని, మిగిలిన 22 సంవత్సరాలు నష్టాలను ఎదుర్కొంటూనే కర్మాగారాన్ని కొనసాగిస్తున్నామని తెలిపారు. అయినప్పటికీ రైతులకు అండగా నిలవాలనే సంకల్పంతో పరిశ్రమను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ అనేక చక్కెర కర్మాగారాలు నష్టాలను భరించలేక మూతపడిన విషయాన్ని గుర్తుచేశారు. చక్కెర పరిశ్రమల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతున్న తరుణంలో రైతులకు అందుబాటులో ఉండి, వారికి తోడ్పాటు అందించాలనే ఉద్దేశంతో మధుకాన్‌ను కొనసాగిస్తున్నట్లు వివరించారు. తన తండ్రి స్వర్గీయ ముత్తయ్య కూడా రైతేనని, తాను సైతం రైతు కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తినని నామ తెలియజేశారు. రైతుల కష్టాలు, వారి జీవన పరిస్థితులు తనకు తెలుసని, రైతుల కోసం ఏదో ఒకటి చేయాలనే తపనతోనే ఈ కర్మాగారాన్ని నిర్వహిస్తున్నానని చెప్పారు. కర్మాగారాన్ని నిర్వహించడం వెనుక ఎలాంటి లాభాపేక్ష లేదని, రైతులకు మేలు జరగాలనే ప్రధాన ఉద్దేశంతోనే ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. చెరకు రైతులకు కర్మాగారంతో ఉన్న అనుబంధం ఎంతో కీలకమని, రైతుల సహకారం, సిబ్బంది అంకితభావం పరిశ్రమ అభివృద్ధికి ఎంతో అవసరమన్నారు. ఈ గానుగ సీజన్‌లో అందరూ సమష్టిగా పనిచేసి విజయవంతం చేయాలన్నారు. గానుగ ప్రారంభోత్సవం తర్వాత నామ దంపతులు చెరకు రైతులతో కలిసి అల్పాహారం స్వీకరించారు. ఈ సందర్భంగా నామ స్వయంగా రైతులకు అల్పాహారం వడ్డించి వారితో ఆత్మీయంగా ముచ్చటించారు. రైతులతో మమేకమై అల్పాహారం స్వీకరించిన నామ వారితో తనకున్న అనుబంధాన్ని చాటుకున్నారు. అనంతరం రైతులు, కర్మాగార సిబ్బంది, వారి కుటుంబ సభ్యుల ఆయురారోగ్యాలు, శ్రేయస్సును కాంక్షిస్తూ ప్రత్యేకంగా సుదర్శన హోమాన్ని నిర్వహించారు. వేద మంత్రోచ్ఛారణల మధ్య అత్యంత వైభవంగా జరిగిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పలువురు పాల్గొని పూజలు నిర్వహించారు. హోమం ముగిసిన అనంతరం పూజారులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నామ కుటుంబ సభ్యులు, సంస్థ ఏవిపి కోటయ్య, శ్రేయోభిలాషులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, రైతు సంఘాల ప్రతినిధులు, చెరకు రైతులు, కర్మాగార అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

బెల్లంపల్లిలో రోడ్డు వెడల్పు పనులు పూర్తయ్యేనా

ఏళ్ల తరబడి ప్రజలకు తప్పని అవస్థలు

పనుల పురోగతిపై స్పష్టత ఇవ్వని అధికారులు..

పట్టించుకునే వారేరి.....





మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో రోడ్డు వెడల్పు పనులు ఎప్పుడు పూర్తవుతాయో తెలియని పరిస్థితి నెలకొంది.ఏళ్ల తరబడి పట్టణంలోని ఏరియా ఆసుపత్రి నుండి కన్నాల బస్తీ ఫ్లై ఓవర్ వరకు రోడ్డు విస్తరణ పనుల కోసం ఎదురుచూస్తున్న ప్రజలకు ఇబ్బందులు మాత్రం తప్పడం లేదు.అభివృద్ధి పనులు వేగంగా సాగాల్సిన చోట నత్తనడకన సాగుతున్న పనులు ప్రజలకు అసౌకర్యాన్ని కలిగిస్తున్నాయి.రోడ్డు వెడల్పు పనులు పూర్తవుతాయా లేదా అన్న అనుమానాలు పట్టణ ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.రోడ్డు విస్తరణతో పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు తగ్గి,ప్రయాణం సాఫీగా సాగుతుందని ఆశించిన ప్రజలకు నిరాశే ఎదురవుతోంది.రహదారులపై ఇరుకైన పరిస్థితులు,వాహనాల రద్దీ కారణంగా నిత్యం వాహనదారులు,పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వ్యాపారులు సైతం రోడ్డు పనుల ప్రభావంతో పలు సమస్యలు ఎదుర్కొంటున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.రోడ్డు వెడల్పు కారణంగా తమ దుకాణాలు కోల్పోయి ఉపాధి కోల్పోతున్నామని,అధికారులు రోడ్డు వెడల్పు ఎంతవరకు చేస్తారో ఎంతవరకు తగ్గిస్తారో స్పష్టత ఇవ్వని కారణంగా తమ వ్యాపారాలు దెబ్బతింటు ఆర్థికంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అత్యవసర సమయాల్లో అంబులెన్స్‌లు,ఇతర వాహనాల రాకపోకలకు కూడా ఇబ్బందులు తలెత్తే పరిస్థితులు ఉన్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అధికారుల నుంచి సమాధానం ఏదీ

రోడ్డు వెడల్పు పనుల విషయంలో అధికారుల నుంచి సరైన స్పష్టత లేకపోవడంతో ప్రజల్లో అసహనానికి కారణమవుతోంది.పనులు ఎప్పుడు ప్రారంభమవుతాయి,ఎప్పుడు పూర్తవుతాయి,ఏయే ప్రాంతాల్లో ఎంత మేరకు విస్తరణ చేపడతారు అనే అంశాలపై స్పష్టమైన సమాచారం అందడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.ప్రజాప్రతినిధులు,సంబంధిత అధికారులు స్పందించి పనుల పురోగతిపై వాస్తవ పరిస్థితిని వెల్లడించాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.పట్టణంలో కాంటా చౌరస్తా నుండి బాలాజీ థియేటర్ వరకు రోడ్డు పూర్తిగా పాడైపోయి పెద్దపెద్ద గుంతలతో ప్రయాణం నరకప్రాయంగా మారిందని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.

ప్రజల సహనానికి పరీక్ష పెట్టొద్దు...

పట్టణ అభివృద్ధి పేరుతో ప్రకటనలు చేయడం కాకుండా క్షేత్రస్థాయిలో పనులు పూర్తి చేసి ప్రజలకు ఉపశమనం కల్పించాలని పట్టణవాసులు కోరుతున్నారు.రోడ్డు వెడల్పు పనులకు సంబంధించిన అడ్డంకులను గుర్తించి,వాటిని పరిష్కరించి నిర్దిష్ట గడువులో పనులు పూర్తి చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రోడ్డు విస్తరణ పనులపై స్పష్టమైన కార్యాచరణ ప్రకటిస్తారా,లేక ప్రజల ఇబ్బందులు ఇలాగే కొనసాగుతాయా అనేది వేచి చూడాల్సిందే.

మార్కెట్ కమిటీ చైర్మన్‌గా అవకాశం కల్పించండి

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు వినతి



లోకల్ గైడ్ ఆమనగల్లు, నవంబర్ 16 : ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని తనకు కేటాయించాలని మాజీ సర్పంచ్, మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు గుర్రం కేశవులు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కోరారు. సోమవారం ఆమనగల్లు మున్సిపాలిటీకి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యేను కలిసి తనకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. గత 37 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తున్నానని కేశవులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. 1989లో మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్, 2004లో దివంగత మాజీ ఎమ్మెల్యే ఎడ్మ కృష్ణారెడ్డి, 2014లో ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ చల్లా వంశీచందర్ రెడ్డి విజయాల కోసం కీలకంగా పనిచేసినట్లు వివరించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, 2024 పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ డాక్టర్ మల్లు రవి గెలుపు కోసం కృషి చేసినట్లు తెలిపారు. అదేవిధంగా 2001లో ఆమనగల్లు గ్రామపంచాయతీ వార్డు సభ్యుడిగా, 2006లో ఎంపీటీసీ సభ్యుడిగా, 2013లో ఆమనగల్లు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్‌గా ప్రజలకు సేవలందించిన అనుభవం తనకు ఉందన్నారు. మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడిగా కూడా పనిచేసినట్లు గుర్తుచేశారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి, మున్సిపల్ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకునేందుకు ఎంపీ, ఎమ్మెల్యేల సహకారంతో వ్యూహాత్మకంగా కృషి చేసినట్లు వివరించారు. పార్టీ కోసం దశాబ్దాలుగా చేసిన సేవలను, తన రాజకీయ అనుభవాన్ని గుర్తించి ఆమనగల్లు మండలం, మున్సిపాలిటీకి చెందిన తనకు మార్కెట్ కమిటీ చైర్మన్‌గా అవకాశం కల్పించాలని కోరారు. తనకు ఈ పదవి కల్పిస్తే మార్కెట్ పరిధిలోని నాలుగు మండలాల రైతుల సంక్షేమానికి, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తానని తెలిపారు. రాబోయే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేస్తూ ఆమనగల్లు మండలం, మున్సిపాలిటీలో అత్యధిక మెజారిటీ సాధించేందుకు పనిచేస్తానని ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు. బీసీ నాయకుడిగా ఆమనగల్లు ప్రాంతానికి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యుడు ఖాదర్, మాజీ కోఆప్షన్ సభ్యుడు జంగారెడ్డిపల్లి ఖాదర్, మాలేపల్లి సర్పంచ్ ప్రశాంతి రవికుమార్, మాజీ సర్పంచ్ గోదాదేవి సత్యం, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకుడు పులికంటి పెద్ద మైసయ్య, కోనాపూర్ గొడుగు వెంకటేష్, రాగ్య నాయక్, తోట శ్రీను, కోట రాములు, గుర్రం యోగేశ్వర్, పాండురంగారావు, బిక్కుమండ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మట్టి తరలింపును అడ్డుకున్న వైస్ చైర్‌పర్సన్ గీత ఆచారి

రైతుల అనుమతి లేకుండా మట్టి తవ్వకాలు చేపడితే సహించేది లేదు

సాకిబండ తండాలోని 201 సర్వే నంబర్‌లో అక్రమ తవ్వకాలపై ఆగ్రహం



లోకల్ గైడ్ ఆమనగల్లు, నవంబర్ 16 : ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలో అక్రమ మట్టి తవ్వకాలు, తరలింపుపై మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ తల్లోజు గీత ఆచారి ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల అనుమతి లేకుండా, సంబంధిత శాఖల నుంచి తగిన అనుమతులు పొందకుండా మట్టిని తరలిస్తే సహించేది లేదని హెచ్చరించారు. రైతుల భూములు, హక్కులకు భంగం కలిగించే చర్యలను అడ్డుకుంటామని స్పష్టం చేశారు. మున్సిపాలిటీలోని మూడో వార్డు సాకిబండ తండా పరిధిలో 201 సర్వే నంబర్‌లో రైతులకు సమాచారం ఇవ్వకుండా, వారి అనుమతి లేకుండానే స్వామి కన్స్ట్రక్షన్స్ యాజమాన్యం మట్టిని తవ్వి ఏఎల్ఎంటీ సంస్థకు విక్రయిస్తున్నట్లు రైతులు ఆరోపించారు. ఈ విషయం తెలుసుకున్న గీత ఆచారి వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మట్టి తవ్వకాలు, తరలింపును అడ్డుకున్నారు. అనంతరం రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. సంబంధిత మైనింగ్ యాజమాన్యాన్ని ప్రశ్నిస్తూ రెవెన్యూ శాఖ నుంచి అవసరమైన అనుమతులు లేకుండా మట్టిని ఎలా తరలిస్తారని నిలదీశారు. వెంటనే తవ్వకాలు నిలిపివేయాలని సూచించారు. స్థానిక రెవెన్యూ అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం అందించినప్పటికీ స్పందన లేకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా మట్టి తరలింపును కొనసాగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనుమతులు లేని నిర్మాణాలపైనా చర్యలు తీసుకోవాలి మూడో వార్డు పరిధిలోని అటవీ ప్రాంతం, ధర్మకంట పరిసరాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా పునాదులు, ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్న అంశాన్ని కూడా గీత ఆచారి ప్రస్తావించారు. సంబంధిత వ్యక్తులను ప్రశ్నించగా, ప్రస్తుతం తమ వద్ద అనుమతి పత్రాలు లేవని, కార్యాలయం నుంచి తెప్పిస్తామని చెప్పినట్లు తెలిపారు. ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్‌తో ఫోన్‌లో మాట్లాడి, అనుమతులు లేని నిర్మాణాలపై విచారణ జరిపి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులకు అండగా ఉంటాం ఈ సందర్భంగా గీత ఆచారి మాట్లాడుతూ రైతులను ఎవరైనా పోలీసుల ద్వారా లేదా ఇతర మార్గాల్లో భయభ్రాంతులకు గురిచేసినా, బలవంతం చేసినా తాము రైతుల పక్షాన నిలబడతామని భరోసా ఇచ్చారు. రైతులకు ఏ సమస్య వచ్చినా తనకు ఫోన్ చేయాలని, ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. రైతుల భూములను, హక్కులను కాపాడేందుకు నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరటి నరసింహ, కౌన్సిలర్ సునీత, మాజీ కౌన్సిలర్, మున్సిపాలిటీ అధ్యక్షుడు కర్నాటి విక్రం రెడ్డి, యువ నాయకుడు రమేష్ నాయక్, జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షుడు రవి రాథోడ్, గిరిజన మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యుడు ప్రశాంత్ నాయక్, రైతులు లాల్ సింగ్ నాయక్, బిచ్చ నాయక్, గోపి నాయక్, శ్రీను నాయక్, రాజేందర్, బాలు తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చంద్రకుమార్ రెడ్డి

నిర్మాణ వ్యర్థాల తొలగింపుపై ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం

76 వార్డుల్లో 342.5 మెట్రిక్ టన్నుల సి అండ్ డి వ్యర్థాల తొలగింపు.. 53 నోటీసులు జారీ

సైబరాబాద్, నవంబర్ 16 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) పరిధిలో పారిశుధ్యాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో చేపట్టిన ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం మూడో రోజు సోమవారం అన్ని జోన్లలో విస్తృతంగా కొనసాగింది. కార్పొరేషన్ పరిధిలోని మొత్తం 76 వార్డుల్లో నిర్మాణ, కూల్చివేత వ్యర్థాల (సీ అండ్ డి వేస్ట్) గుర్తింపు, తొలగింపునకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యర్థాలు పేరుకుపోయిన ప్రాంతాలు, అక్రమంగా నిర్మాణ వ్యర్థాలను పారవేస్తున్న ప్రదేశాలను గుర్తించి పారిశుధ్య పనులు నిర్వహించారు. మొత్తం 124 సి అండ్ డి వ్యర్థాల హాట్‌స్పాట్‌లను గుర్తించగా, 89 వ్యర్థాల నిల్వ ప్రాంతాలను పూర్తిస్థాయిలో శుభ్రం చేశారు. వ్యర్థాల తరలింపునకు 149 వాహన ట్రిప్పులు నిర్వహించి సుమారు 342.5 మెట్రిక్ టన్నుల నిర్మాణ, కూల్చివేత వ్యర్థాలను తొలగించారు. అదేవిధంగా 23 చెరువుల వద్ద ప్రత్యేక శుభ్రత పనులు చేపట్టారు. బహిరంగ ప్రదేశాల్లో నిరుపయోగంగా వదిలేసిన వాహనాలను గుర్తించి వాటి యజమానులకు సంబంధించి 53 నోటీసులు జారీ చేశారు. జోనల్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు, క్షేత్రస్థాయి అధికారులు, పారిశుధ్య సిబ్బంది సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యర్థాలను గుర్తించడం, సేకరించడం, తొలగించడం, నిర్ణీత ప్రాంతాలకు తరలించడం వంటి చర్యలను చేపట్టారు. స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన పట్టణ వాతావరణాన్ని కల్పించడమే లక్ష్యంగా సీఎంసీ ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను కొనసాగిస్తోంది. ఈ నేపథ్యంలో పౌరులు, నిర్మాణ సంస్థలు, కాంట్రాక్టర్లు నిర్మాణ వ్యర్థాలను అధీకృత మార్గాల ద్వారానే తరలించాలని, రోడ్ల పక్కన, ఖాళీ స్థలాల్లో చెరువుల పరిసరాల్లో అక్రమంగా పారవేయవద్దని కార్పొరేషన్ విజ్ఞప్తి చేసింది. నగర పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని సీఎంసీ కోరింది.

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత

ప్రజల సమస్యలను స్వీకరించిన ఎంపీడీవో జయరాం విజయ్

వివిధ శాఖలకు సంబంధించిన ఫిర్యాదుల స్వీకరణ

సమస్యల పరిష్కారానికి అధికారుల సమన్వయంతో చర్యలు





లోకల్ గైడ్ ఆమనగల్లు, నవంబర్ 16 : ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి వినతులు అందుతున్నాయి. ఇందులో భాగంగా సోమవారం ఆమనగల్లు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన ఫిర్యాదులు, సమస్యలపై ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జయరాం విజయ్ ఆధ్వర్యంలో ప్రజల నుంచి వచ్చిన వినతులను సంబంధిత శాఖల వారీగా పరిశీలించారు. గృహ నిర్మాణం, మున్సిపల్, రెవెన్యూ, జిల్లా సహకార శాఖలకు సంబంధించిన సమస్యలపై ప్రజలు తమ దరఖాస్తులను సమర్పించారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువ కావాలంటే అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఈ సందర్భంగా సూచించారు. ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి అర్జీకి ప్రాధాన్యతనిస్తూ, పారదర్శకమైన పరిపాలన అందించేందుకు మండల పరిషత్ కార్యాలయం కృషి చేస్తుందని ఎంపీడీవో జయరాం విజయ్ తెలిపారు.

తెలంగాణ ఏఐసీసీ ఇంచార్జ్‌గా బి.ఎం. సందీప్ నియామకం హర్షణీయం

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఆయన నాయకత్వం దోహదపడుతుంది

కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు.. మిరియాల ప్రీతమ్



హైదరాబాద్, నవంబర్ 16 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెలంగాణ రాష్ట్ర ఏఐసీసీ ఇంచార్జ్‌గా బి.ఎం.సందీప్ నియమితులైన సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు మిరియాల ప్రీతమ్ ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. కాంగ్రెస్ అధిష్ఠానం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మిరియాల ప్రీతమ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వం తెలంగాణ రాష్ట్ర బాధ్యతలను బి.ఎం.సందీప్‌కు అప్పగించడం ఎంతో సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు. ఆయన అనుభవం, నాయకత్వ లక్షణాలు, పార్టీ పట్ల నిబద్ధత తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ఎంతగానో ఉపయోగపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతోందని తెలిపారు. పార్టీ ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, క్షేత్రస్థాయిలో కార్యకర్తలు, నాయకులను సమన్వయం చేసుకుంటూ పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. బి.ఎం.సందీప్ నాయకత్వంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో నూతన ఉత్సాహం నెలకొంటుందని, పార్టీ శ్రేణులకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజల విశ్వాసాన్ని మరింతగా చూరగొని, రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మరోసారి బి.ఎం.సందీప్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయనకు అప్పగించిన బాధ్యతలలో విజయవంతం కావాలని మిరియాల ప్రీతమ్ ఆకాంక్షించారు.

మున్సిపాలిటీలోని165సింగరేణి దుకాణాలపై ప్రత్యేక సర్వే...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బెల్లంపల్లి పట్టణ పరిధిలో ఉన్న 165సింగరేణి దుకాణాలు ప్రస్తుతం రెవెన్యూ శాఖ ఆధీనంలో ఉన్నందున,వాటిని బెల్లంపల్లి మున్సిపాలిటీకి అప్పగించే ప్రక్రియలో భాగంగా ప్రత్యేక సిబ్బందితో సోమవారం సమగ్ర సర్వే నిర్వహించారు.ఈ165 దుకాణాలు మున్సిపాలిటీకి ఆదాయాన్ని సమకూర్చగల విలువైన ఆస్తులుగా గుర్తించారు.సదరు దుకాణాలు ఇప్పటివరకు అధికారికంగా బెల్లంపల్లి మున్సిపాలిటీకి బదిలీ చేయనందున,సర్వే ప్రక్రియ పూర్తయి,సంబంధిత ఆస్తులు అధికారికంగా మున్సిపాలిటీకి అప్పగించబడిన అనంతరం వాటిని పారదర్శకంగా,క్రమబద్ధంగా నిర్వహిస్తు మున్సిపల్ ఆదాయాన్ని పెంపొందించడంతో పాటు పట్టణ ప్రజా సంక్షేమం,పౌర సదుపాయాల మెరుగుదల,సమగ్ర పట్టణ అభివృద్ధికి వినియోగించేందుకు బెల్లంపల్లి మున్సిపాలిటీ సిద్ధంగా ఉన్నదని అధికారులు తెలిపారు.ఈ సర్వేలో తహశీల్దార్ కృష్ణ,కమిషనర్ తన్నీరు రమేష్,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పేటలో ఘనంగా సహస్రా ర్జున జయంతి వేడుకలు



నారాయణపేట నవంబర్ 16: సహస్రార్జున్ జయంతి వేడుకలను నారాయణపేట పట్టణంలో సోమవారం ఎస్ ఎస్ కే సమాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సమాజ్ మహిళలు,యువకులు,పెద్దలు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు.సహస్రార్జున్ చిత్రపటానికి పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎస్ ఎస్ కే సమాజ్ జాతీయ ఉపాధ్యక్షుడు నాగురావు నామాజీ మార్గదర్శనం చేస్తూ సహస్రరార్జున్ స్ఫూర్తితో సమాజంలోని ప్రతి ఒక్కరూ విద్యావంతులు కావాలని సమాజ సేవకు అంకితం కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో సమాజ్ పెద్దలు,మహిళలు,యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

స్టార్ న్యూస్ లికల్పకుర్తి మున్సిపాలిటీ

-- కేశవ నగర్ కాలని

ప్రజల విజ్ఞప్తికి స్పందించి.. కేశవ నగర్ కాలనీలో వెలుగులు నింపిన "సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.

సొంత నిధులతో కాలనీలో హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేసిన సుంకిరెడ్డి..



లోకల్ గైడ్ నవంబర్ 16 (న్యూస్) కల్వకుర్తి : ప్రజల అవసరాలకు స్పందిస్తూ,సమస్య పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపుతున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపిన కాలనీవాసులు.ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనతో పాటు, స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తనవంతు సహకారం అందిస్తూ ప్రజాసేవలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ ఐఐఖ-జ.ా.ా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారు..ి ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలో కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని కేశవ నగర్ కాలనీలో రాత్రివేళల్లో సరైన వెలుతురు లేక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కాలనీవాసుల ద్వారా తెలుసుకున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారు, వారి విజ్ఞప్తి మేరకు కాలనీలో సొంత నిధులతో హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేయించారు.. దీంతో రాత్రివేళల్లో కాలనీలో రాకపోకలు సాగించే ప్రజలకు మరింత సౌకర్యం కలగడంతో పాటు, మహిళలు, వృద్ధులు సహా కాలనీవాసులకు భద్రతాపరంగా కూడా ఎంతో ఉపయోగకరంగా ఉండనుంది. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం మన బాధ్యత.. అభివృద్ధి అంటే కేవలం పెద్ద పెద్ద పనులు చేపట్టడం మాత్రమే కాదు.. ప్రజల నిత్యజీవితంలో ఎదురయ్యే ప్రతి సమస్యను గుర్తించి, వాటికి పరిష్కారం చూపించడం నిజమైన అభివృద్ధిలో భాగమే.. కేశవ నగర్ కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య గురించి తెలుసుకున్నాను.. రాత్రివేళల్లో కాలనీవాసులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో హైమాస్ట్ లైట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నాం.. ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టినప్పుడు ఎంతో సంతృప్తి కలుగుతుంది.. ప్రతి కాలనీ, ప్రతి ప్రాంతం అభివృద్ధి చెందాలన్నదే నా ఆకాంక్ష. ప్రజల అవసరాలకు అనుగుణంగా, సాధ్యమైనంత వరకు నా సహకారం ఎల్లప్పుడూ కొనసాగిస్తాను అని పేర్కొన్నారు. కాలనీవాసుల హర్షం.. సుంకిరెడ్డి సేవలకు అభినందనలు! కేశవ నగర్ కాలనీలో హైమాస్ట్ లైట్ల ఏర్పాటు పట్ల స్థానిక కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ.. "మా కాలనీలో రాత్రివేళల్లో సరైన వెలుతురు లేక చాలా రోజులుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. మా సమస్యను సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లగానే సానుకూలంగా స్పందించి హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేయించడం ఎంతో సంతోషంగా ఉంది. ప్రజల సమస్యలను వినడమే కాకుండా, వాటి పరిష్కారానికి ముందుకొచ్చి ఆచరణలో సహకారం అందించడం అభినందనీయం.. ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలుస్తూ, కాలనీల అభివృద్ధికి తనవంతు తోడ్పాటు అందిస్తున్న ఆయన సేవలు మరింత మందికి ఉపయోగపడాలి. భవిష్యత్తులో ఆయన మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ, మా కాలనీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేస్తూ. ప్రజల సమస్యను గుర్తించడం ఒక బాధ్యత. దానికి పరిష్కారం చూపించడం నిజమైన ప్రజాసేవ అని ఈ సందర్భంగా కాలనీ వాసులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో..స్థానిక కౌన్సిలర్ రామకృష్ణ గారు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు నరేష్ చారి, కాలనీ ప్రెసిడెంట్ శ్రీనివాస్ గౌడ్, కాలనీ వాసులు మల్లేష్,శ్రీనివాస్,వర ప్రసాద్, రామకృష్ణ,రాఘవాచారి, కె.రాములు, బి.రాములు సత్యనారాయణ,విశ్వనాథం, అనంత రాములు, చెన్నయ్య, నరసింహ, బాలు,రామ్మోహన్, లక్ష్మణ్ గౌడ్, ఎన్.శ్రీనివాస్,రాంరెడ్డి శేఖర్,ప్రవీణ్ రెడ్డి దితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి కృషి చేస్తా

ఆమనగల్లు పీఏసీఎస్ నూతన చైర్మన్ గూడూరు శ్రీనివాస్ రెడ్డి

నూతన చైర్మన్‌కు అధికారులు, ప్రజాప్రతినిధుల అభినందనలు

రైతులకు మరింత మెరుగైన సేవలు అందించడమే లక్ష్యం

ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

ఆమనగల్లు, కడ్తాల మండలాల అభివృద్ధికి కృషి చేస్తా



లోకల్ గైడ్ ఆమనగల్లు, నవంబర్ 16 : ఆమనగల్లు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) నూతన చైర్మన్‌గా నియమితులై బాధ్యతలు చేపట్టిన గూడూరు శ్రీనివాస్ రెడ్డికి సోమవారం ఆమనగల్లు మండల పరిషత్ సమావేశ మందిరంలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది ఆయనను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ గూడూరు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తనకు అప్పగించిన పదవిని ఎంతో గౌరవప్రదమైన బాధ్యతగా భావిస్తున్నానని, రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు. సహకార సంఘం ద్వారా రైతులకు అందే సేవలను మరింత మెరుగుపరిచి, వారి అవసరాలకు అనుగుణంగా అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. రైతులకు ప్రభుత్వ పరంగా అందాల్సిన ప్రయోజనాలు సకాలంలో అందేలా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. రైతుల సంక్షేమానికి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడంతో పాటు రైతుల ఆర్థిక అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తోందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు వరి సాగుకు బదులుగా నీటి వినియోగం తక్కువగా ఉండే ప్రత్యామ్నాయ ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. వ్యవసాయంలో పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవడం ద్వారా రైతులు నష్టాలను తగ్గించుకోవచ్చని పేర్కొన్నారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎంపీ డాక్టర్ మల్లు రవి సహకారంతో ఆమనగల్లు, కడ్తాల మండలాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం కావాలంటే అధికారులు, ప్రజాప్రతినిధులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కోరారు. ప్రజలకు, ముఖ్యంగా రైతాంగానికి ఉపయోగపడే కార్య క్రమాలకు ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శోభారాణి, ఎంపీడీవో జయరాం విజయ్, డీటీ వినోద్ కుమార్, వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గౌడ్, డీఈ, ఏడీఈ బాలకృష్ణ, సర్పంచులు శ్రీను నాయక్, యాదయ్య, వెంకటయ్య, శ్రీలత, మౌనిక తదితరులు పాల్గొని నూతన చైర్మన్‌కు అభినందనలు తెలిపారు.

సాగర (ఉప్పర) సామాజిక వర్గాన్ని బీసీ-డీ నుంచి బీసీ-ఏలోకి మార్చాలి,



నారాయణపేట, నవంబర్ 16 : తెలంగాణ రాష్ట్రంలోని సాగర (ఉప్పర) సామాజిక వర్గాన్ని ప్రస్తుత బీసీ-డీ జాబితా నుంచి అత్యంత వెనుకబడిన తరగతులైన బీసీ-ఏ జాబితాలోకి మార్చాలని నారాయణ పేట జిల్లా సాగర సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.ఈ మేరకు జిల్లా కలెక్టర్ కు నారాయణపేట జిల్లా సాగర సంఘం తర ఫున వినతిపత్రం సమర్పిం చారు.సాగర సామాజిక వర్గం రాష్ట్ర వెనుకబడిన తరగతుల జాబితాలో గ్రూప్-డీ, సీరియల్ నంబర్ 31లో కొనసాగుతోందని, ఈ సామాజిక వర్గం ఆర్థికం గా, సామాజికంగా ఎంతో వెనుకబడి ఉందని సంఘం పేర్కొంది. సమాజంలో తగిన అవకాశాలు లేక అనేక కుటుంబాలు కూలీ పనులపై ఆధారపడి జీవి స్తున్నాయని, వారి అభివృ ద్ధికి ప్రత్యేక చర్యలు అవ సరమని తెలిపింది.ఈ సందర్భంగా సంఘం ప్రధా నంగా నాలుగు డిమాండ్ల ను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చింది.సాగర సామాజిక వర్గాన్ని అత్యం త వెనుకబడిన తరగతిగా గుర్తించి, బీసీ-డీ నుంచి బీసీ-ఏలోకి మార్చడంతో పాటు తగిన రిజర్వేషన్లు, బడ్జెట్ నిధులు కేటాయిం చాలి.జీవో నంబర్ 59ను సవరించి ప్రభుత్వ కాంట్రా క్టు పనుల్లో సాగర సామాజి క వర్గానికి రిజర్వేషన్ శాతా న్ని పెంచాలి.సాగరులను నిర్మాణ రంగ కార్మికులుగా గుర్తించి, వారికి ప్రత్యేక ఆరోగ్య భద్రత కార్డులు, పెన్షన్ పథకాలను అమలు చేయాలి.హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై శ్రీశ్రీ సాగర భగీరథ మహర్షి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి. గతంలో ఉమ్మడి ఆంధ్రప్ర దేశ్ ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ.ఎం.ఎస్. నంబర్ 166, 167 (తేదీ: 16-07-1986)లను కూడా వినతిపత్రంలో ప్రస్తావిస్తూ, సాగర సామాజిక వర్గానికి న్యాయం జరిగేలా ప్రభు త్వం తగిన నిర్ణయం తీసు కోవాలని కోరారు.సాగర సామాజిక వర్గం అభ్యున్న తి, విద్యా, ఉద్యోగ, ఆర్థిక రంగాల్లో సమాన అవకా శాలు కల్పించేందుకు ప్రభు త్వం సానుకూలంగా స్పందించి తమ న్యాయమై న డిమాండ్లను పరిష్కరిం చాలని నారాయణపేట జిల్లా సాగర సంఘం విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం నారాయణపేట జిల్లా అధ్యక్షుడు రాజు,ప్రధాన కార్యదర్శి పురుషోత్తం సగర ,కార్యదర్శి మన్నేమకుశ సాగర్ మక్తల్ మాజీ మున్సిపల్ వైర్పర్సన్ మల్లికార్జున,బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు విజయసాగర్, నారాయణ పేట మండల అధ్యక్షులు మన్నె ప్రభంజన్, నారాయ ణపేట జిల్లా మాజీ అధ్య క్షులు ఆంజనేయులు సాగర్ నరేంద్ర సాగర్ ,మన్నె నారాయణ జాజాపూర్ అధ్యక్షుడు చంద్రశేఖర్ బోయిన్పల్లి వెంకటయ్య మాజీ సెక్రటరీ లింగంపల్లి నరసింహులు సాగర్ నర్వ మండలం అధ్యక్షులు లంకల బీసం రాజు ఉట్కూరు మండల్ బసప్ప సాగర్ మక్తల్ మండలం అధ్యక్షులు నర్సింహ సగర మరికల్ మండల అధ్యక్షులు పురేందర్ సగర ధన్వాడ మండలం అధ్యక్షులు నర్సింలు సగర, గోవింద సాగర్, నరేష్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



నారాయణపేట నవంబర్ 16 : గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా సోమవారం నారాయణపేట లో గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు.తెలంగాణ చరిత్ర అనే అంశంపై జూనియర్ సీనియర్ విభాగంలో నిర్వహించిన పోటీల్లో 40 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ కార్యదర్శి ఎం.సుధీర్,లైబ్రేరియన్ లు శిల్ప,రామ్మోహన్,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

బాలల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రజావాణి... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

బాలల భద్రత, విద్య, ఆరోగ్యం, పోషణ, హక్కులకు ప్రాధాన్యత

చిన్నారుల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలి

ఖమ్మం, నవంబర్ 16: లోకల్ గైడ్ బ్యూరో : బాలల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రజావాణిని సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి నిర్వహించారు. ఈ కార్యక్రమంనకు పిల్లలు, వారి తల్లిదండ్రులతో హాజరై జిల్లా కలెక్టర్ కు దరఖాస్తులు సమర్పించారు . కార్యక్రమంలో మొత్తం 19 అప్లికేషన్స్ రాగా, వాటిని పరిష్కారం కొరకు స్పాన్సర్షిప్ కొరకు జిల్లా సంక్షేమ అధికారిణి కి, ఆధార్, పుట్టిన తేదీ సర్టిఫికెట్స్ కొరకు గాను ఈజిల్లా మేనేజర్, అంగ వైకల్య ధృవీకరణల కొరకు గాను డిఆర్డీఏ పిడి కి, ఫీజు రీయంబర్స్మెంట్ కొరకు గాను జిల్లా విద్యాధికారిణికి జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీచేశారు. దరఖాస్తులను సంబంధిత శాఖలు సమన్వయం చేసుకోవాలని వెంటనే పరిష్కరించాలని, పరిష్కార చర్యలపై నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, బాలల భద్రత, విద్య, ఆరోగ్యం, పోషణ, హక్కులకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. చిన్నారుల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోనేలా చర్యలు చేపట్టనున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి ఏ. ప్రమీల, జిల్లా బాలల పరిరక్షణ అధికారిణి టి. విష్ణువందన, కార్మిక అధికారిణి వెంగమాంబ, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డా. లక్ష్మీనారాయణ, సి.సి.ఆర్బి. సి.ఐ. రమేష్, డి.సి.పి.యూ. సిబ్బంది సోనీ, యశోద, శ్రీ లక్ష్మీ, నిరోషా, స్రవంతి, సందీప్, హరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాకటూరి రాంరెడ్డి

వాకిటి స్వామికి 'పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ

విద్యా నంది జాతీయ అవార్డు-2026'

విద్యారంగంలో విశిష్ట సేవలకు జాతీయ స్థాయి గుర్తింపు

మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అవార్డుల ప్రదానోత్సవం



కుత్బుల్లాపూర్, నవంబర్ 16 (లోకల్ గైడ్ ప్రతినిధి) : విద్యారంగంలో విశేష సేవలు అందిస్తూ విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేస్తున్న ఉపాధ్యాయుడు వాకిటి స్వామికి అరుదైన గౌరవం లభించింది. తెలుగు స్కూల్ అసిస్టెంట్‌గా సేవలందిస్తున్న ఆయనను 'పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ విద్యా నంది జాతీయ అవార్డు-2026'తో సత్కరించారు. నవంబర్ 16న హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి ప్రేకాస స్టూడియోలో మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి, బాలల దినోత్సవ వేడుకలు, సాంస్కృతిక కార్యక్రమాలు మరియు అవార్డుల ప్రదానోత్సవంలో ఈ పురస్కారాన్ని అందజేశారు.మనం ఫౌండేషన్ వ్యవస్థాపకులు, జాతీయ చైర్మన్ డాక్టర్ కె. చక్రవర్తి, అడ్వకేట్ ఆధ్వర్యంలో గ్లోబల్ హ్యూమన్ రైట్స్ అండ్ యాంటీ కరప్షన్ అండ్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్ట్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. నీతి ఆయోగ్ ఎన్జీఓ దర్పణ్ పోర్టల్‌లో నమోదై, ఐఎస్ఓ 9001:2015 ధ్రువీకరణ పొందిన సంస్థగా మనం ఫౌండేషన్ వివిధ రంగాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది.ఈ సందర్భంగా వాకిటి స్వామి విద్యారంగంలో అందిస్తున్న సేవలు, అంకితభావం, ప్రతిభ, విద్యార్థుల అభ్యున్నతికి చేస్తున్న కృషిని గుర్తిస్తూ అవార్డుతో పాటు ప్రశంసాపత్రాన్ని అందజేశారు. విద్యార్థులకు పాఠ్యాంశాల బోధనతో పాటు తెలుగు భాషపై ఆసక్తి, భాషా పరిజ్ఞానం, నైతిక విలువలు పెంపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని నిర్వాహకులు పేర్కొన్నారు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి, బాలల దినోత్సవం సందర్భంగా విద్య, మానవత్వం, సామాజిక సేవ, సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలతో సమాజానికి స్ఫూర్తినిస్తూ జాతీయ ప్రగతికి తోడ్పడుతున్న ప్రతిభావంతులను గుర్తించి గౌరవించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ అవార్డు తన విద్యా సేవలకు లభించిన గుర్తింపుగా భావిస్తున్నట్లు వాకిటి స్వామి పేర్కొన్నారు. ఇలాంటి పురస్కారాలు ఉపాధ్యాయుల్లో మరింత బాధ్యతను, ఉత్సాహాన్ని నింపడంతో పాటు భవిష్యత్ తరాలకు సేవాభావంతో కూడిన విద్యను అందించేందుకు ప్రేరణగా నిలుస్తాయని నిర్వాహకులు అభిప్రాయపడ్డారు.

మహిళా సంఘాల బలోపేతానికి ప్రత్యేక చర్యలు

యూసీడీ లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలి

రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి

ప్రతి ఆర్వీ నెలాఖరులోగా 10 కొత్త స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేయాలి

బ్యాంకు అనుసంధాన రుణాల మంజూరీపై ప్రత్యేక దృష్టి

అధికారులకు, సిబ్బందికి ఉన్నతాధికారుల దిశానిర్దేశం





లోకల్ గైడ్ రంగారెడ్డి, నవంబర్ 16 :మహిళా సాధికారత, ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పట్టణ పేదరిక నిర్మూలన కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలని రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం రాజేంద్రనగర్ జోనల్ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన పట్టణ సమాజ అభివృద్ధి (యూసీడీ) కార్యకలాపాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి యూసీడీ అదనపు కమిషనర్ అనితా గ్రేస్, జాయింట్ కమిషనర్ రాధా, ప్రాజెక్ట్ అధికారి మమతాబాయి హాజరయ్యారు. జోన్ పరిధిలో అమలవుతున్న యూసీడీ కార్యక్రమాల పురోగతి, నిర్దేశించిన లక్ష్యాల సాధన, మహిళా స్వయం సహాయక సంఘాల ఏర్పాటు, బ్యాంకు రుణాల అనుసంధానం తదితర అంశాలపై సంబంధిత కమ్యూనిటీ ఆర్గనైజర్లు, ప్రాజెక్ట్ ఆఫీసర్లు, రిసోర్స్ పర్సన్లతో సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడంలో స్వయం సహాయక సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. కొత్త సంఘాల ఏర్పాటుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతి రిసోర్స్ పర్సన్ నెలాఖరులోగా కనీసం 10 కొత్త స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సంఘాల ఏర్పాటు కేవలం లక్ష్యాలకే పరిమితం కాకుండా మహిళలను సంఘటితం చేసి, వారికి ఆర్థికంగా ఎదిగే అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా బ్యాంకు అనుసంధాన రుణాల లక్ష్యాలను నిర్దిష్ట గడువులోగా సాధించాలని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ నెలాఖరులోగా కనీసం రూ.50 లక్షల మేర బ్యాంకు అనుసంధాన రుణాలు మంజూరయ్యేలా కృషి చేయాలని సూచించారు. అర్హులైన మహిళా సంఘాలకు బ్యాంకుల ద్వారా రుణ సదుపాయాలు అందేలా సంబంధిత బ్యాంకు అధికారులతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధి, స్వయం ఉపాధి, జీవనోపాధి అవకాశాల పెంపునకు అమలు చేస్తున్న కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలయ్యేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఉన్నతాధికారులు సూచించారు. నిర్దేశించిన లక్ష్యాల సాధనలో నిర్లక్ష్యం వహించకుండా ప్రతి కార్యక్రమాన్ని నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు, ముఖ్యంగా అర్హులైన పేద మహిళలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు చేరేలా యూసీడీ అధికారులు, సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఈ సమీక్షా సమావేశంలో దిశానిర్దేశం చేశారు.

సగరలను బీసీడీ నుండి బీసీఏలోకి మార్చాలి.

సగర సంఘం జిల్లా అధ్యక్షులు నేర్లకంటి రవికుమార్ సగర.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ : సగర లను బీసీ "డి"నుండి బీసీ "ఏ "లోకి మార్చాలని సగర సంఘం జిల్లా అధ్యక్షులు నేర్లకంటి రవికుమార్ సగర డిమాండ్ చేశారు.సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు సగర సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా సగర సంఘం జిల్లా అధ్యక్షులు నేర్లకంటి రవికుమార్ సగర మాట్లాడుతూ సగర ఫెడరేషన్ కార్పొరేషన్ గా మార్చి పాలక మండలి నియమించాలని డిమాండ్ చేశారు. జీవో 59 ని సవరణ చేసి ప్రభుత్వ కాంట్రాక్ట్ పనులలో నగరాలకు రిజర్వేషన్ శాతం కల్పించాలని కోరారు.సగరలను నిర్మాణ రంగా కార్మికులకు ఆరోగ్య భద్రత కార్డు ఇవ్వడంతో పాటు పెన్షన్ పథకం అమలు చేయాలని కోరారు.హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై శ్రీశ్రీశ్రీ సగర భగీరథ మహర్షి విగ్రహాన్ని నెలకొల్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సగర సంగం జిల్లా ప్రధాన కార్యదర్శి బుల్గరి కరుణాకర్ సగర, కోశాధికారి బొల్గారి ప్రవీణ్ సగర, ఉపాధ్యక్షులు నేర్లకంటి సుధాకర్ సగర. ఉంగరాల వేమయ్య వాసాల వెంకటేష్ , బోల్గరి యుగంధర్, సురేందర్, గంట మల్లేష్, మహిళా అధ్యక్షులు నేర్లకంటి వసంత సగర. కాసర్ల రజిత, రాధిక, బిక్షల భిక్షమమ్మ హేమలత, అనిత, స్వాతి ,మంగమ్మ, జి .గీత, రూప. తదితరులు పాల్గొన్నారు.

సోమవారం ప్రజావాణిలో 32 ఫిర్యాదులు స్వీకరణ

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి అధికారులకు

సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ ఆదేశం

సైబరాబాద్, నవంబర్ 16 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కమిషనర్ వివిధ శాఖల అధికారులతో కలిసి పాల్గొని ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా వివిధ శాఖలకు సంబంధించి మొత్తం 32 ఫిర్యాదులు అందినట్లు అధికారులు వెల్లడించారు. వీటిలో అత్యధికంగా టౌన్ ప్లానింగ్ శాఖకు 26 ఫిర్యాదులు అందగా, ఇంజినీరింగ్ శాఖకు 3, శానిటేషన్ శాఖకు 2, ఎలక్ట్రికల్ శాఖకు ఒక ఫిర్యాదు అందింది. ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదును ప్రత్యేక గ్రీవెన్స్ ఐడీ, ట్రాకింగ్ లింక్‌తో నమోదు చేశారు. తద్వారా ఫిర్యాదుదారులు తమ సమస్యల పరిష్కార స్థితిగతులను, పురోగతిని ఎప్పటికప్పుడు తెలుసుకునే అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ..ప్రజల నుంచి అందిన ప్రతి ఫిర్యాదును అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. సమస్యల తీవ్రతను గుర్తించి, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదులను పరిష్కరించాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తక్షణ స్పందనతో సమర్థవంతమైన సేవలు అందించాలని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు.

శ్రీశైలం దేవస్థానం బోర్డు సభ్యత్వ రేసులో ఆమనగల్లు రాజు పేరు!

తెలంగాణ ఉద్యమ నాయకుడికి అవకాశం కల్పించాలని స్థానికుల ఆకాంక్ష

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పెద్దల దృష్టికి రాజు పేరు

వెళ్లినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ



లోకల్ గైడ్ ఆమనగల్లు, నవంబర్ 16 : శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివారి దేవస్థానం పాలకమండలి సభ్యత్వ పదవుల నియామకంపై ఆసక్తి నెలకొన్న నేపథ్యంలో తెలంగాణ ఉద్యమ నాయకుడు ఆమనగల్ రాజు పేరు తెరపైకి రావడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొనడంతో పాటు, విద్యార్థులు, నిరుద్యోగులు, విద్యారంగ సమస్యలపై నిరంతరం తన గళాన్ని వినిపిస్తున్న నాయకుడిగా ఆయనకు గుర్తింపు ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ ఉద్యమంలో తనదైన పాత్ర పోషించిన ఆమనగల్ రాజు, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం కూడా పలు సందర్భాల్లో ఉద్యమాలు నిర్వహించారని ఆయన అనుచరులు గుర్తుచేస్తున్నారు. వివిధ టెలివిజన్ చర్చా కార్యక్రమాల్లో పాల్గొంటూ విద్యారంగ సమస్యలు, సామాజిక అంశాలపై తన అభిప్రాయాలను వెల్లడిస్తూ ప్రజల్లో గుర్తింపు పొందారని చెబుతున్నారు. అమరావతి రాజధాని ఉద్యమంలోనూ ఆయన పాత్ర ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో శ్రీశైలం దేవస్థానం పాలకమండలి సభ్యుడిగా ఆమనగల్ రాజుకు అవకాశం కల్పించాలని పలువురు స్థానికులు కోరుతున్నారు. ఆయన పేరును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లినట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం సాగుతోంది. అయితే ఈ నియామకంపై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.వివాదాలకు దూరం.. అందరినీ కలుపుకుపోయే నాయకత్వం కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలో ఆమనగల్ రాజుకు వివాదాలకు దూరంగా ఉంటూ వివిధ వర్గాల ప్రజలతో సత్సంబంధాలు కొనసాగించే నాయకుడిగా గుర్తింపు ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలతో మమేకమయ్యే స్వభావం, సామాజిక అంశాలపై స్పందించే తత్వం ఆయనకు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చాయని పేర్కొంటున్నారు. తెలంగాణ ప్రాంతానికి చెందిన నాయకుడికి శ్రీశైలం దేవస్థానం పాలకమండలిలో అవకాశం కల్పిస్తే రెండు తెలుగు రాష్ట్రాల భక్తుల మధ్య ఆధ్యాత్మిక, సామాజిక అనుబంధాలు మరింత బలపడతాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఆమనగల్ ప్రాంతానికి గుర్తింపు తీసుకురావాలనే ఆకాంక్ష తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన నాయకులకు సముచిత గుర్తింపు లభించాలని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడిన వారికి తగిన అవకాశాలు కల్పించాలని ఆమనగల్ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. శ్రీశైలం దేవస్థానం బోర్డు సభ్యత్వానికి ఆమనగల్ రాజును ఎంపిక చేస్తే అది వ్యక్తిగత గౌరవంతో పాటు ఆమనగల్ ప్రాంతానికి, కల్వకుర్తి నియోజకవర్గానికి ప్రత్యేక గుర్తింపుగా నిలుస్తుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి శ్రీశైలం దేవస్థానం పాలకమండలి నియామకాల నేపథ్యంలో ఆమనగల్ రాజు పేరు చర్చకు రావడంతో స్థానిక రాజకీయ, సామాజిక వర్గాల్లో ఆసక్తి నెలకొంది. ఆయనకు అవకాశం దక్కుతుందా? తెలంగాణ ఉద్యమంలో ఆయన చేసిన సేవలకు గుర్తింపు లభిస్తుందా? అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. తుది నిర్ణయం మాత్రం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అధికారిక ప్రకటనతోనే స్పష్టం కానుంది.

ప్రముఖుల చేతుల మీదుగా ఘనంగా 'జీవన దర్పణం' పుస్తకావిష్కరణ

జీవిత అనుభవాలు, సామాజిక ఆలోచనలు, మానవీయ విలువల

సమాహారమే జీవన దర్పణం

తొమ్మిది గంటలపాటు కొనసాగిన సంగీత విభావరి.. ప్రముఖ

గాయనీగాయకుల మధుర గానంతో అలరించిన వేడుక



కుత్బుల్లాపూర్ నవంబర్ 16 (లోకల్ గైడ్ ప్రతినిధి) : ప్రముఖ విశ్లేషకులు, రచయిత, గాయకులు, సామాజిక కార్యకర్త పేరి నాగేశ్వరరావు రచించిన 'జీవన దర్పణం' పుస్తకావిష్కరణ కార్యక్రమం ఆదివారం హైదరాబాద్‌లోని కొత్తపేట, న్యూ మారుతి నగర్‌లో గల అన్నపూర్ణ నిలయంలో ఘనంగా నిర్వహించారు. సాహిత్యం, సంగీతం, సంస్కృతుల సమ్మేళనంగా జరిగిన ఈ వేడుకలో పలువురు ప్రముఖులు, సాహిత్యాభిమానులు, సంగీత ప్రియులు, కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.రక్షిత హాస్పిటల్స్ చైర్మన్ రాంప్రసాద్, బ్రిలియంట్ ఇన్సూరెన్స్ బ్రోకింగ్ కంపెనీ సీఈఓ పి.ఎస్.ఆర్. మూర్తి ముఖ్య అతిథులుగా హాజరై సంయుక్తంగా 'జీవన దర్పణం' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి రచయిత పేరి నాగేశ్వరరావు అధ్యక్షత వహించగా, తులసీరామ్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.జీవన దర్పణం' కేవలం పుస్తకం మాత్రమే కాదని, మనిషి జీవితంలోని అనుభవాలు, అనుభూతులు, ఆలోచనలు, బాధ్యతలు, మానవ సంబంధాలు, సామాజిక పరిణామాలను ప్రతిబింబించే ఆలోచనాత్మక రచన అని ఈ సందర్భంగా ప్రముఖులు పేర్కొన్నారు. కుటుంబ వ్యవస్థ, వ్యక్తిత్వ వికాసం, ఆర్థిక క్రమశిక్షణ, సామాజిక బాధ్యత, విద్య, సంస్కృతి, నైతిక విలువలు వంటి విభిన్న అంశాలను రచయిత తన అనుభవం, పరిశీలన, విశ్లేషణాత్మక దృక్పథంతో పాఠకుల ముందుకు తీసుకువచ్చారని అభినందించారు.వ్యక్తిగత విజయాలతో పాటు కుటుంబానికి, సమాజానికి, దేశానికి ఉపయోగపడేలా ప్రతి ఒక్కరూ తమ జీవితాన్ని మలుచుకోవాలనే సందేశం ఈ గ్రంథంలో అంతర్లీనంగా ఉందన్నారు. బీమా రంగంలో సుదీర్ఘ అనుభవం కలిగిన పేరి నాగేశ్వరరావు సాహిత్యం, సంగీతం, సామాజిక సేవ, విశ్లేషణాత్మక రచనల్లోనూ తనదైన ముద్ర వేస్తున్నారు. కరోనా కాలం నుంచి సామాజిక మాధ్యమాల ద్వారా వివిధ సామాజిక అంశాలపై వ్యాసాలు రాస్తూ పాఠకులకు చేరువయ్యారు. ఇప్పటికే 'సమాజ దర్పణం' మొదటి, రెండవ భాగాలు, 'జీవన దర్పణం' మొదటి, రెండవ భాగాలు, ప్రయాణ అనుభవాలపై రచించిన గ్రంథం, 'ఆ పాట మధురాలు' వంటి పుస్తకాలతో తన రచనా ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నారు.సమాజంలోని వివిధ అంశాలను లోతుగా పరిశీలించి, వాటి వెనుక ఉన్న కారణాలను విశ్లేషిస్తూ సామాన్య పాఠకులకు సైతం అర్థమయ్యే రీతిలో రచనలు చేయడం ఆయన ప్రత్యేకతగా పలువురు కొనియాడారు.పుస్తకావిష్కరణ అనంతరం నిర్వహించిన సంగీత విభావరి కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రముఖ గాయనీగాయకులు తమ మధురమైన గానంతో సంగీత ప్రియులను అలరించారు. కళ్యాణి దేశ్‌పాండే, ప్రసన్న విజయ్ కుమార్, సవిత, మల్లాది శైలజ గాయనీమణులుగా, పి.వి. రమణమూర్తి, ఎం.బి. రవికుమార్ గాయకులుగా తమ ప్రతిభను చాటారు.అదేవిధంగా లయన్ పేరి నాగేశ్వరరావు, లయన్ విజయలక్ష్మి జంటగా పాటలు ఆలపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. పాత తరం స్వర్ణయుగ మధుర గీతాలతో పాటు విభిన్న రకాల పాటలను ఆలపిస్తూ కళాకారులు సభికులను సంగీత ప్రపంచంలో విహరింపజేశారు. కరతాళధ్వనుల మధ్య సంగీత విభావరి ఉత్సాహంగా కొనసాగింది. మధ్యాహ్నం ఒంటి గంటకు ప్రారంభమైన ఈ కార్యక్రమం రాత్రి 9 గంటల వరకు సుమారు తొమ్మిది గంటలపాటు వైభవంగా జరిగింది.శ్రీ ధ్యుతి మ్యూజికల్ అకాడమీ అండ్ ఇషాన్ ఫౌండేషన్ 2018లో స్థాపించబడి, 2019 ఏప్రిల్ 5న తొలి కార్యక్రమంతో తన సాంస్కృతిక ప్రస్థానాన్ని ప్రారంభించింది. అప్పటి నుంచి 300కు పైగా కార్యక్రమాలు, 3,000కు పైగా పాటల ప్రదర్శనలతో సంగీత రంగానికి సేవలందిస్తోంది. కరోనా సమయంలోనూ ఆన్‌లైన్ వేదికగా 76కు పైగా సంగీత కార్యక్రమాలను నిర్వహించి కళాకారులను, సంగీతాభిమానులను ప్రోత్సహించింది. నూతన గాయనీగాయకుల ప్రతిభను వెలికితీయడం, సంగీత వారసత్వాన్ని భావితరాలకు అందించడం సంస్థ ప్రధాన లక్ష్యాలుగా కొనసాగుతున్నాయి.ఈ సందర్భంగా రచయిత పేరి నాగేశ్వరరావు మాట్లాడుతూ, తన రచనల ప్రధాన ఉద్దేశం సమాజంలో మంచి ఆలోచనలను పెంపొందించడం, జీవిత విలువలను గుర్తుచేయడం, ప్రతి ఒక్కరిలో సామాజిక బాధ్యతను మేల్కొల్పడమేనని తెలిపారు. పుస్తక పఠనం వ్యక్తిత్వ వికాసానికి పునాది అని, మంచి రచనలు తరతరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. తన రచనలను ఆదరిస్తున్న పాఠకులకు, పుస్తకాన్ని ఆవిష్కరించిన ముఖ్య అతిథులకు, కార్యక్రమానికి హాజరైన ప్రముఖులకు, సంగీత విభావరిలో పాల్గొన్న గాయనీగాయకులకు, కళాకారులకు, సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.సాహిత్యం, సంగీతం, సంస్కృతులను ఒకే వేదికపై సమన్వయం చేస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. ఒక మంచి పుస్తకం మనిషిని ఆలోచింపజేస్తే, ఒక మంచి పాట మనసుకు ఆనందాన్ని అందిస్తుందనే సందేశంతో 'జీవన దర్పణం' పుస్తకావిష్కరణ, సంగీత విభావరి వేడుక విజయవంతంగా ముగిసింది.

సెయింట్ జోసెఫ్ హైస్కూల్ పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక





ఖమ్మం: లోకల్ గైడ్ బ్యూరో: సుదీర్ఘ 28 సంవత్సరాల విరామం అనంతరం ఖమ్మం గుట్టల బజార్‌లోని సెయింట్ జోసెఫ్ హైస్కూల్‌లో 1988--1998 మధ్యకాలంలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది . దాదాపు మూడు దశాబ్దాల తర్వాత పాఠశాల ప్రాంగణంలో పూర్వ విద్యార్థులంతా ఒకచోట చేరి తమ పాఠశాల రోజుల మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు . చిన్ననాటి స్నేహాలు , తరగతి గది అనుభవాలు , ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం , పాఠశాలలో గడిపిన అమూల్యమైన క్షణాలను గుర్తుచేసుకుంటూ ఆనందోత్సాహాల మధ్య ఈ కార్యక్రమం సాగింది . ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రస్తుత ప్రిన్సిపాల్ సిస్టర్ జూలియట్ , సుష్మిత , మౌనిక సిస్టర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు . అదేవిధంగా పూర్వ విద్యార్థులు చదువుకున్న సమయంలో పాఠశాలలో సేవలందించిన ఉపాధ్యాయులందరినీ ప్రత్యేకంగా ఆహ్వానించి ఘనంగా సన్మానించారు . తమకు విద్యాబుద్ధులు నేర్పి , జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగడానికి పునాది వేసిన గురువుల పట్ల పూర్వ విద్యార్థులు కృతజ్ఞతాభావాన్ని చాటుకున్నారు . ఈ సమ్మేళనంలో మరో ప్రత్యేక ఆకర్షణగా ప్రతి ఒక్క పూర్వ విద్యార్థినీ శాలువాతో సత్కరించి , రిటర్న్ గిఫ్ట్ అందజేశారు . గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రతి ఒక్కరినీ ప్రత్యేకంగా గౌరవిస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది . ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ పాఠశాలతో ఉన్న అనుబంధాన్ని , ఉపాధ్యాయుల పట్ల తమకున్న గౌరవాన్ని , తోటి స్నేహితులతో ఉన్న ఆత్మీయతను మరోసారి చాటుకున్నారు . 28 సంవత్సరాల తర్వాత జరిగిన ఈ అపూర్వ కలయిక పూర్వ విద్యార్థులందరిలో ఆనందాన్ని నింపడమే కాకుండా , పాత స్నేహాలను మళ్లీ చిగురింపజేసింది . విద్యార్థులందరి సమిష్టి సహకారం , భాగస్వామ్యంతో ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం విజయవంతంగా ముగిసింది . కాలం మారినా... చదువుకున్న పాఠశాల , నేర్పిన గురువులు , కలిసిన స్నేహితుల జ్ఞాపకాలు ఎప్పటికీ మధురమే అనే సందేశంతో ఈ సమ్మేళనం అందరి మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయింది .

పెండింగులో ఉన్న 7500 కోట్ల స్కాలర్షిప్స్ ,

ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి.

ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టేలా శివకుమార్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ : పెండింగ్ లో ఉన్న 7500 కోట్ల స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఎస్సి, ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ కోరారు .ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంక్షేమ హాస్టల్లో కాస్మోటిక్ చార్జీలు మరియు మెస్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కట్టెల శివకుమార్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం బహుజన పేద విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసిస్తున్న సందర్భంలో స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల కాకపోవడం వలన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అగ్రవర్ణ పేద బిడ్డలు ఉన్నత చదువులకు దూరం కావాల్సి వస్తుంది ప్రైవేట్ యాజమాన్యం కాలేజీలు వారి సర్టిఫికెట్స్ ఇవ్వకుండా వారిని అనేక తీవ్ర మానసిక ఇబ్బందుల గురి చేస్తున్నారు కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయాలని అదేవిధంగా ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో చదువుకుంటున్న విద్యార్థుల కోసమే కాస్మోటిక్ చార్జీలు మరియు మిస్ చార్జీలు విడుదల చేయాలని రాష్ట్రవ్యాప్తంగా అనేకమంది విద్యార్థులు తీవ్ర మానసిక ఇబ్బందులకు గురవుతున్నారని తెలపడం జరిగింది వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పక్షాన విద్యార్థులకు న్యాయం చేసి ఫీజు బకాయిలు విడుదల చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బండారు శంకర్ రాష్ట్ర గౌరవ సలహాదారులు కందుల విజయకుమార్ పెన్షనర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు గౌరవ సలహాదారులు జానీ మియా స్టేట్ కమిటీ మెంబర్ సాల్మన్ రాజ్ ఉపాధ్యక్షులు సురేందర్ నాయక్ ప్రశాశాంత యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సేవలు సమాజానికి ఎంతో కీలకం

ప్రజాసమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో పాత్ర ప్రశంసనీయం

ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు

టీజేఎంయూ ద్వితీయ మహాసభ కరపత్రాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**లోక

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చలకపల్లి రెండెన్న

ఐజెయూ జాతీయ, రాష్ట్ర కౌన్సిల్ కు మెదక్ జిల్లా కు చోటు

ఒకరు జాతీయ కౌన్సిల్, నలుగురు రాష్ట్ర కౌన్సిల్ కు ఎంపిక

రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపిన లీడర్లు





మెదక్ నవంబర్ 16 (లోకల్ గైడ్) : ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్(ఐజెయూ)జాతీయ, రాష్ట్ర కౌన్సిల్ కు మెదక్ జిల్లా కు ప్రాధాన్యత దక్కింది. మెదక్ జిల్లా నుంచి ఒకరు జాతీయ కౌన్సిల్ కు, నలుగురు రాష్ట్ర కౌన్సిల్ కు ఎన్నికయ్యారు. ఇటీవల తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (హెచ్143) రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతీ సాగర్ లు నోటిఫికేషన్ విడుదల చేశారు.సీనియర్ జర్నలిస్ట్ బుచ్చన్న ఎన్నికల అధికారి గా వ్యవహరించగా మెదక్ జిల్లా నుంచి సీనియర్ జర్నలిస్ట్ పబ్బతి సురేందర్ రెడ్డి జాతీయ కౌన్సిల్ సభ్యులుగా ఎన్. గోపాల్ గౌడ్ (దిశ), దౌలయ్య (నమస్తే తెలంగాణ)మహమ్మద్ రహ్మద్ అలీ (రాజ్ న్యూస్)భువన్ కుమార్ (సాక్షి టీవీ)లు నామినేషన్లు దాఖలు చేశారు. పోటీ లేకపోవడంతో వారంతా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి బుచ్చన్న ప్రకటించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైనా జర్నలిస్ట్ నేతలు మాట్లాడుతూ జిల్లాలో జర్నలిస్టుల హక్కుల సాధన కోసం పనిచేస్తామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హెల్త్ కార్డు మాదిరిగా అర్హులైన జర్నలిస్టులందరికి హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ని జర్నలిస్టులందరికి ఇళ్ల స్థలాలు, అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని తెలిపారు.తమపై నమ్మకం ఉంచి ఎన్నికకు కృషి చేసిన యూనియన్ రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి,మెదక్ జిల్లాలోని జర్నలిస్టులకు ఈ సందర్భంగా వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

రాష్ట్రస్థాయి పాటల పోటీలో అక్షరశ్రీకి ద్వితీయ బహుమతి

గిరిజన గురుకుల విద్యార్థినికి అభినందనల వెల్లువ..

ప్రతిభకు పట్టం కట్టిన గురుకులం



కరీంనగర్ నవంబర్ 16 లోకల్ గైడ్ ప్రతినిధి : పేదరికం, గ్రామీణ నేపథ్యం, అవకాశాల పరిమితులు.. ఇవేవీ ప్రతిభకు అడ్డుకావని మరోసారి నిరూపించింది ఓ విద్యార్థిని. తన గాన ప్రతిభతో రాష్ట్రస్థాయి వేదికపై సత్తా చాటి ద్వితీయ బహుమతి సాధించి అందరి ప్రశంసలు అందుకుంది అక్షరశ్రీ. సాధారణ విద్యార్థినిగా గురుకులంలో చదువుకుంటూ అసాధారణ ప్రతిభను కనబరిచిన ఆమె విజయం తోటి విద్యార్థుల్లోనూ స్ఫూర్తిని నింపుతోంది. హైదరాబాద్ హైటెక్ సిటీలోని పీఎం శ్రీ పాఠశాలలో నవంబర్ 4న నిర్వహించిన రాష్ట్రస్థాయి ఆర్ట్ అండ్ కల్చరల్ కార్యక్రమంలో భాగంగా జరిగిన పాటల పోటీలో అక్షరశ్రీ పాల్గొని తన మధురమైన గానంతో న్యాయనిర్ణేతలను ఆకట్టుకుంది. రాష్ట్రవ్యాప్తంగా పలువురు విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీలో ప్రతిభను చాటుతూ రెండవ ర్యాంకును సాధించింది.జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణంలోని జమ్మిచేడు ప్రాంతానికి చెందిన అక్షరశ్రీ ప్రస్తుతం కరీంనగర్ జిల్లా అలుగునూర్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఓఈ) గురుకుల పాఠశాలలో మొదటి సంవత్సరం ఎంపీసీ చదువుతోంది. విద్యాభ్యాసంతో పాటు కళలపై ఆసక్తిని పెంచుకుంటూ, సంగీతాన్ని తన అభిరుచిగా మలుచుకున్న ఆమె రాష్ట్రస్థాయిలో బహుమతి సాధించడం పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది.విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి ప్రోత్సహిస్తే వారు ఉన్నత శిఖరాలను అధిరోహించగలరనే విషయానికి అక్షరశ్రీ విజయం నిదర్శనంగా నిలుస్తోంది. గురుకుల విద్యాసంస్థలు కేవలం చదువుకే పరిమితం కాకుండా కళలు, సంస్కృతి, సృజనాత్మకతకు వేదికలుగా నిలుస్తున్నాయనేందుకు ఈ విజయం మరో ఉదాహరణగా నిలిచింది.రాష్ట్రస్థాయి పాటల పోటీలో ద్వితీయ బహుమతి సాధించిన అక్షరశ్రీని పాఠశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, పాఠశాల పేరెంట్ కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు ఘనంగా సన్మానించి అభినందించారు. ఆమె సాధించిన విజయాన్ని ప్రశంసిస్తూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఒక విద్యార్థిని సాధించిన ఈ విజయం ఆమె వ్యక్తిగత ప్రతిభకే కాకుండా, తల్లిదండ్రుల ప్రోత్సాహానికి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వానికి, గురుకుల పాఠశాల అందించిన అవకాశాలకు ప్రతీకగా నిలుస్తోంది. అక్షరశ్రీ విజయంతో పాఠశాలలో ఆనందోత్సాహాలు నెలకొనగా, తోటి విద్యార్థులు కూడా ఆమెను ఆదర్శంగా తీసుకుని తమలోని ప్రతిభను వెలికితీయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నారు.

నవంబర్ 26న నిర్వహించనున్న రాజ్యాంగ చైతన్య యాత్ర విజయ్ వంతం చేయాలి.

ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు బాకీ నరసింహ.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ బీజేపీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు డా. నాగం వర్షిత్ రెడ్డి సూచన మేరకు, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు బాకీ నర్సింహ ఆధ్వర్యంలో రాజ్యాంగ చైతన్య యాత్ర సన్నాహక సమావేశం మిర్యాలగూడలో నిర్వహించారు .ఈ సమావేశంలో నవంబర్ 26వ తేదీన నిర్వహించనున్న రాజ్యాంగ చైతన్య యాత్ర కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాలు, లక్ష్యాలు, కార్యాచరణ ప్రణాళికపై నాయకులకు వివరించారు. యాత్రను విజయవంతం చేయడానికి ఎస్సీ మోర్చా నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు బాకీ నర్సింహ మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు, రాజ్యాంగ నిర్మాణంలో వారు పోషించిన పాత్ర చిరస్మరణీయమని పేర్కొన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, సమానత్వం, సామాజిక న్యాయం పట్ల ప్రతి ఒక్కరిలో అవగాహన కల్పించడమే ఈ యాత్ర ప్రధాన లక్ష్యమని తెలిపారు.

అర్హులందరికీ చేయూత పింఛన్లు అందించాలి.

- గాంధీనగర్‌లో 31 మందికి కొత్త పింఛన్ల మంజూరు
- మిగతా 9 మంది అర్హులకు కూడా పింఛన్లు ఇవ్వాలి
- అధికారులను కోరిన 20వ వార్డు కౌన్సిలర్ నవీన సంతోష్ గౌడ్



లోకల్ గైడ్/ తాండూర్ : చేయూత పింఛన్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం పింఛన్లు అందించాలని తాండూర్ మున్సిపల్ పరిధిలోని 20వ వార్డు కౌన్సిలర్ నవీన సంతోష్ గౌడ్ కోరారు. సోమవారం మున్సిపల్‌లో నిర్వహించిన చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో గాంధీనగర్‌కు చెందిన 31 మంది లబ్ధిదారులకు కొత్త పింఛన్లు అందజేశారు. గాంధీనగర్ నుంచి మొత్తం 40 మంది కొత్త పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకోగా, వారిలో 31 మందికి మాత్రమే పింఛన్లు మంజూరయ్యాయి. మిగిలిన తొమ్మిది మంది కూడా అర్హులేనని, వారికి సైతం పింఛన్లు మంజూరు చేసి ఆర్థిక భరోసా కల్పించాలని సంబంధిత అధికారులను నవీన సంతోష్ గౌడ్ కోరారు.వార్డు పరిధిలో ప్రజలకు ఏ సమస్య ఎదురైనా వెంటనే స్పందించి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూస్తామన్నారు. ముఖ్యంగా ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతామని కౌన్సిలర్ నవీన సంతోష్ గౌడ్ స్పష్టం చేశారు.

వివిధ ప్రాజెక్టుల పెండింగ్ భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి...

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ఖమ్మం జిల్లా భూసేకరణ నిర్వహణ వ్యవస్థపై రెవెన్యూ, సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్





ఖమ్మం, నవంబర్ -16: లోకల్ గైడ్ బ్యూరో : జిల్లాలో వివిధ ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి ఖమ్మం జిల్లా భూసేకరణ నిర్వహణ వ్యవస్థ (ఖుఅఎ ూాఎనబఅంత్అశీఅ మీుఖుస్త్రవఎవత్ ూఎర్‌వఎ) పై సంబంధిత రెవెన్యూ, ఇతర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులు, ఇతర అభివృద్ధి పనులకు అవసరమైన భూసేకరణను అత్యంత ప్రాధాన్యతగా తీసుకుందని, భూసేకరణకు అవసరమైన నిధులను ప్రభుత్వం క్రమం తప్పకుండా విడుదల చేస్తోందని, జాతీయ రహదారులు, రైల్వే లైన్ల అభివృద్ధి, తదితర ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ వివరాలను మరోసారి క్షుణ్ణంగా పరిశీలించి, అన్ని శాఖల వద్ద ఉన్న వివరాలను సమన్వయం చేయాలని సూచించారు. ముఖ్యంగా సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ అంశంపై ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రులు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. జాతీయ రహదారుల భూసేకరణ వేగవంతం చేయాలి: ఖమ్మం జిల్లాలో జాతీయ రహదారులకు సంబంధించి రైతులకు పెండ ింగ్ లో ఉన్న పరిహారం చెల్లింపులను త్వరితగతిన పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న భూసేకరణ ప్రక్రియను కూడా వేగవంతం చేయాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో అధికారులు రైతులతో చర్చలు, సంప్రదింపులు ప్రారంభించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. భూసేకరణ ప్రక్రియలో ప్రాథమిక సర్వే, ప్రజా ప్రకటన, ఎంజాయ్‌మెంట్ సర్వే, రైతులతో చర్చలు, అవార్డు జారీ, ఆర్బిట్రేషన్, భూముల స్వాధీనం వంటి ప్రతి దశకు సంబంధించిన వివరాలను ప్రాజెక్టుల వారీగా, భూముల విస్తీర్ణం వారీగా నమోదు చేయాలని తెలిపారు.ముఖ్యమంత్రి డాష్‌బోర్డ్‌లో భూసేకరణకు సంబంధించిన అన్ని వివరాలు అందుబాటు లో ఉన్నాయని, ముఖ్యమంత్రి స్వయంగా ప్రాజెక్టుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. ఈ విషయాన్ని అధికారులు దృష్టిలో ఉంచుకొని భూసేకరణ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అభివృద్ధి పనులను పూర్తి చేసి వాటి ఫలాలను ప్రజలకు అందించడంలో భూసేకరణ అత్యంత కీలకమని, అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయం తో పనిచేస్తూ నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ సిఇ వాసంతి, ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్ రావు, ఖమ్మం ఆర్డీఓ ఎన్. శ్రీనివాస్, పిఆర్ ఇఇ మహేష్ బాబు, తహసీల్దార్లు, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, జాతీయ రహదారులు, రైల్వేలు, ఇరిగేషన్, మున్సిపల్ శాఖలకు చెందిన అధికారులు, సంబంధిత శాఖల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 19న కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఖమ్మం జిల్లా పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ఏర్పాట్లు పూర్తి చేయాలి

కేంద్ర మంత్రి పర్యటన ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్





ఖమ్మం, నవంబర్ - 16: లోకల్ గైడ్ బ్యూరో :కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఈ నెల 19న ఖమ్మం జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డిలతో కలిసి కేంద్రమంత్రి పర్యటన ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఖమ్మం జిల్లా జాతీయ రహదారుల ప్రాజెక్టు డైరెక్టర్ దివ్య కేంద్రమంత్రి పర్యటనకు సంబంధించిన వివరాలను కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఈ నెల 19న కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నందున, కేంద్రమంత్రి పర్యటనకు సంబంధించి ఈవెంట్ మేనేజర్ అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ మినిట్ టు మినిట్ ప్రోగ్రాం రూపొందించి, కార్యక్రమాల షెడ్యూల్‌ను ముందుగానే ఖరారు చేయాలని కలెక్టర్ సూచించారు. పర్యటనలో నిర్వహించే ప్రతి కార్యక్రమానికి సంబంధించి స్పష్టమైన ప్రణాళిక రూపొందించాలని, ఆయా శాఖలకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

హెలిప్యాడ్, రహదారుల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి:

కేంద్ర మంత్రి పర్యటన నేపథ్యంలో హెలిప్యాడ్ ఏర్పాట్లను అవసరమైన ప్రమాణాల ప్రకారం పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఆర్ అండ్ బి శాఖ అధికారులు పర్యటన మార్గాల్లో రహదారులకు ఇరువైపులా అవసరమైన మరమ్మతులు, ఇతర మౌలిక సదుపాయాల ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. కేంద్రమంత్రి పర్యటనలో పాల్గొనే వీవీఐపీ లు, వీఐపీలు, సాధారణప్రజలకు వేర్వేరుగా పాసులు జారీ చేయాలని, వారి ప్రవేశ మార్గాలు, కూర్చునే ఏర్పాట్లను ప్రత్యేకంగా ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ సూచించారు. సభా ప్రాంగణంలో ఎలాంటి గందరగోళం లేకుండా వేర్వేరు ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సభా వేదిక సామర్థ్యానికి అనుగుణంగా వేదికపై ఉండే వారి సంఖ్యను ముందుగానే నిర్ధారించాలని, ప్రసంగించేవారి వివరాలు, ప్రసంగాల క్రమం, యాంకర్ నిర్వహణ తదితర అంశాలను ఖరారు చేయాలని పిడి దివ్య కు సూచించారు. సభకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సీటింగ్, పార్కింగ్, భద్రత, ఇతర సౌకర్యాలను సమగ్రంగా ఏర్పాటు చేయాలని తెలిపారు.కేంద్ర మంత్రి పర్యటనకు సంబంధించి అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ, వారికి కేటాయించిన పనులను నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు డీసీపీ రామానుజం, ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్ రావు, పిఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ఇ ఇనుగుర్తి శ్రీనివాసా చారి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. డి. రామారావు, సంబంధిత శాఖల అధికారులు, జాతీయ రహదారుల శాఖ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ఉపసర్పంచ్ చెక్ పవర్ రద్దు చేయాలి!

కమిషన్ ఇస్తేనే సంతకాలు పెడతానంటూ అభివృద్ధికి అడ్డంకులా?

ఊట్లపల్లి పంచాయతీలో ముదిరిన సర్పంచ్, ఉపసర్పంచ్ వివాదం

ఎంపీడీవోకు సర్పంచ్ సత్యం లక్ష్మీకుమారి ఫిర్యాదు



లోకల్ గైడ్ : అశ్వారావుపేట : గ్రామ అభివృద్ధి కోసం ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధుల మధ్య సమన్వయం ఉండాల్సింది పోయి, ఆధిపత్య పోరు ఆర్థిక ప్రయోజనాల వివాదం అభివృద్ధి పనులకు ఆటంకాలుగా మారితే గ్రామ ప్రగతి పరిస్థితి ఏమిటి? ప్రజల అవసరాల కంటే వ్యక్తిగత ప్రయోజనాలే ముఖ్యమైతే గ్రామపంచాయతీ పాలన గాడి తప్పక తప్పదు. ప్రస్తుతం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం ఊట్లపల్లి గ్రామపంచాయతీలో చోటుచేసుకుంటున్న పరిణామాలు ఇలాంటి ప్రశ్నలనే తెరపైకి తెస్తున్నాయి. గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు తాను ప్రయత్నిస్తున్నప్పటికీ ఉపసర్పంచ్ సహకరించడం లేదని, పంచాయతీ వ్యవహారాల్లో ఆటంకాలు సృష్టిస్తూ తన విధులకు అడ్డుపడుతున్నారని సర్పంచ్ సత్యం లక్ష్మీకుమారి ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా కమిషన్ ఇస్తేనే చెక్కులపై సంతకాలు చేస్తానంటూ ఉపసర్పంచ్ వ్యవహరిస్తున్నారని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నట్లు సమాచారం. ఈ ఆరోపణలు నిజమైతే ప్రజాప్రతినిధులుగా బాధ్యతలు నిర్వహించాల్సిన వారు ప్రజాధనంతో వ్యక్తిగత ప్రయోజనాలు ఆశిస్తున్నారనే తీవ్ర ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఎంపీడీవోకు ఫిర్యాదు విచారణకు సర్పంచ్ విజ్ఞప్తి ఈ నేపథ్యంలో సోమవారం అశ్వారావుపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారికి సర్పంచ్ సత్యం లక్ష్మీకుమారి వినతిపత్రం సమర్పించారు. పంచాయతీకి సంబంధించిన నిధులు, ఖర్చులు, అభివృద్ధి పనుల వివరాలను పరిశీలించాలని కోరారు. పంచాయతీ నిధుల వినియోగంలో ఎలాంటి అవకతవకలు జరిగినా చట్టప్రకారం తనపై కూడా చర్యలు తీసుకోవచ్చని, పంచాయతీ వ్యవహారాలపై పారదర్శకంగా విచారణ జరిపించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఉపసర్పంచ్ వ్యవహారశైలిపై సమగ్ర విచారణ జరిపి, అభివృద్ధి పనులకు ఆటంకం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఉపసర్పంచ్ చెక్ పవర్‌ను రద్దు చేయాలని, తనకు గ్రామపంచాయతీ అభివృద్ధి కార్యక్రమాలను సజావుగా నిర్వహించుకునే అవకాశం కల్పించాలని అధికారులను అభ్యర్థించారు.

ప్రజాసేవకు పదవులా? వ్యక్తిగత ప్రయోజనాల కోసమా?

గ్రామపంచాయతీలో సర్పంచ్, ఉపసర్పంచ్ పదవులు వ్యక్తిగత ఆధిపత్యాన్ని చాటుకోవడానికి కాదు. గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించడానికి, మౌలిక వసతులను మెరుగుపరచడానికి ప్రజలు అప్పగించిన బాధ్యతలు. పంచాయతీ నిధులు ప్రజల సొమ్ము. వాటి వినియోగంలో ప్రతి రూపాయికి జవాబుదారీతనం ఉండాలి. ఒకవైపు గ్రామ అభివృద్ధి కోసం సర్పంచ్ ప్రయత్నిస్తున్నానని చెబుతుంటే, మరోవైపు ఉపసర్పంచ్ సహకరించడం లేదనే ఆరోపణలు రావడం పాలనా వ్యవస్థలో సమన్వయ లోపాన్ని స్పష్టం చేస్తోంది. చెక్కులపై సంతకాల విషయంలో కమిషన్ డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలు మరింత తీవ్రమైనవి. వీటిపై అధికారులు కేవలం మౌఖిక విచారణతో సరిపెట్టకుండా, సంబంధిత రికార్డులు, చెక్కులు, చెల్లింపులు, అభివృద్ధి పనుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది.

అధికారుల మౌనం వీడాలి.. అభివృద్ధికి బాటలు వేయాలి!

ఊట్లపల్లి గ్రామ ప్రజలకు కావాల్సింది సర్పంచ్, ఉపసర్పంచ్ మధ్య ఆధిపత్య పోరు కాదు. తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, రహదారులు, ఇతర మౌలిక సదుపాయాలతో కూడిన అభివృద్ధి. ప్రజాప్రతినిధుల మధ్య విభేదాల కారణంగా గ్రామ అభివృద్ధి నిలిచిపోతే నష్టపోయేది సామాన్య ప్రజలే. కాబట్టి అశ్వారావుపేట ఎంపీడీవో ఈ వ్యవహారాన్ని అత్యంత ప్రాధాన్యతతో తీసుకోవాలి. సర్పంచ్ చేసిన ఆరోపణలపై నిష్పక్షపాత విచారణ జరిపించాలి. ఉపసర్పంచ్‌కు కూడా తన వాదన వినిపించే అవకాశం కల్పించి, ఆరోపణల్లో వాస్తవాలు తేలితే పంచాయతీరాజ్ చట్ట నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలి. చెక్ పవర్ రద్దు చేయాలన్న విజ్ఞప్తిపై కూడా చట్టపరమైన పరిశీలన జరిపి నిర్ణయం తీసుకోవాలి.

చివరగా ఒక్కటే ప్రశ్న

ఊట్లపల్లి గ్రామ అభివృద్ధి కంటే వ్యక్తిగత ప్రయోజనాలే ముఖ్యమా? ప్రజలు అప్పగించిన బాధ్యతలను నిర్వర్తించకుండా అభివృద్ధి పనులకు అడ్డంకులు సృష్టిస్తే అధికారులు చూస్తూ ఊరుకుంటారా? సర్పంచ్ చేసిన ఫిర్యాదుపై విచారణ ఎప్పుడు ప్రారంభమవుతుంది? ఉపసర్పంచ్ చెక్ పవర్ విషయంలో అధికార యంత్రాంగం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుంది? ఊట్లపల్లి గ్రామ ప్రజలు ఇప్పుడు అధికారుల స్పందన కోసం ఎదురుచూస్తున్నారు. ఆరోపణలపై నిజానిజాలు నిగ్గుతేల్చి, గ్రామపంచాయతీ పాలనను పారదర్శకంగా మార్చి, అభివృద్ధికి ఆటంకాలు తొలగించాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.

చేయూత లబ్ధిదారుల చేత కౌన్సిలర్ జావీద్‌కు ఘన సన్మానం.

ఎనిమిదో వార్డు అభివృద్ధికి కృషి చేస్తున్న కౌన్సిలర్‌కు అభినందనలు.

చేయూత పింఛన్ల పంపిణీ నేపథ్యంలో సత్కారం



లోకల్ గైడ్/తాండూరు : తాండూరు మున్సిపల్ పరిధిలోని 8వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ జావీద్‌ను చేయూత పింఛన్ల లబ్ధిదారులు సోమవారం శాలువ, పూల దండలతో ఘనంగా సన్మానించారు. వార్డులోని పింఛన్‌దారుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారానికి కౌన్సిలర్ జావీద్ చేస్తున్న కృషిని గుర్తించిన లబ్ధిదారులు ఆయనకు సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు.ప్రజాప్రతినిధిగా వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ, అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయడం అభినందనీయమని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. తమకు పింఛన్లు అందడంలో సహకరించిన కౌన్సిలర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజల ఆదరాభిమానాలే తనకు కొండంత బలమని, భవిష్యత్తులోనూ వార్డు అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని కౌన్సిలర్ జావీద్ తెలిపారు.

విశ్వబ్రాహ్మణ జర్నలిస్టుల జిల్లా కమిటీ ఎన్నిక





లోకల్ గైడ్ మహబూబాబాద్.నవంబర్ 16 : మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ జర్నలిస్టులు ఐక్యంగా ఉంటూ హక్కుల సాధనకు కృషి చేయాలని రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ ఆర్.వి. లక్ష్మి పిలుపునిచ్చారు. సోమవారం మహబూబాబాద్ లోని వీరభ్రహ్మేంద్రస్వామి ఆలయంలో జరిగిన జిల్లా సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షునిగా రావూరి ప్రశాంత్, ప్రధాన కార్యదర్శిగా దూదికట్ల రవీంద్ర చారి, కోశాధికారిగా దేవరకొండ చంద్రబాను ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా దూదికట్ల రామాచారి, సిరికొండ విక్రమ్, సహాయ కార్యదర్శులుగా పోతుగంటి సతీష్, వెలగలేటి కిరణ్ కుమార్, మడుపు వెంకటేశ్వర్లు ఎంపికయ్యారు. గౌరవ అధ్యక్షులుగా గుండోజు శ్రీనివాస్, సలహాదారులుగా గుండోజు దేవేంద్ర చారి, వీరంటే ముఖేష్, ఎటురోజు రాజ్ కుమార్ ఉన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాకటుల్ల రెండెన్న

ఏబీవీపీ 72వ జాతీయ మహాసభల సన్నాహక సమావేశానికి పూర్వ కార్యకర్తలు హాజరుకావాలి.

కత్తుల ప్రమోద్ కుమార్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) 72వ జాతీయ మహాసభలు డిసెంబర్ 24 నుండి 27 వరకు భాగ్యనగర్‌లో నిర్వహించనున్న నేపథ్యంలో,ఉమ్మడి నల్లగొండ జిల్లా (నల్లగొండ విభాగ్) పరిధిలోని ఏబీవీపీ పూర్వ కార్యకర్తలతో జాతీయ మహాసభల సన్నాహక సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఏబీవీపీ పూర్వ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఉమ్మడి నల్లగొండ జిల్లా విభాగ్(ఉమ్మడి నల్లగొండ జిల్లా) ప్రముఖ్ కత్తుల ప్రమోద్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 17వ తేదీ, మంగళవారం సాయంత్రం 5:30 గంటలకు నల్లగొండ పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులో గల హోటల్ మనోరమలో ఈ సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఈ సమావేశానికి అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ , అఖిల భారత సహ సంఘటనా కార్యదర్శి బాలకృష్ణ జీ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ సందర్భంగా 72వ జాతీయ మహాసభల నిర్వహణ, విజయవంతం చేయడానికి చేపట్టాల్సిన ప్రణాళికలు, పూర్వ కార్యకర్తల భాగస్వామ్యం, భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలపై చర్చించనున్నారు.ఏబీవీపీ ప్రస్థానంలో ఎన్నో సంవత్సరాలుగా విద్యార్థి, సామాజిక రంగాల్లో పనిచేసిన పూర్వ కార్యకర్తల అనుభవాలు, సూచనలు, సహకారం సంస్థకు ఎంతో విలువైనవని పేర్కొన్నారు. అందుకే ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన పూర్వ కార్యకర్తలందరూ ఈ సన్నాహక సమావేశానికి హాజరై తమ అమూల్యమైన సూచనలు అందించి, 72వ జాతీయ మహాసభల విజయవంతానికి భాగస్వాములు కావాలని కత్తుల ప్రమోద్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

పోలీస్ గ్రీవెన్స్ డేలో బాధితుల ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ : నల్గొండ జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ప్రజల ఫిర్యాదులను స్వీకరించి,పరిశీలించారు.జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్‌ల పరిధి నుంచి వచ్చిన మొత్తం 28 మంది బాధితులు భూ వివాదాలు, కుటుంబ కలహాలు, మోసాలు, ఆర్థిక లావాదేవీలు, సివిల్ వివాదాలు, దర్యాప్తు పురోగతికి సంబంధించిన అంశాలపై తమ ఫిర్యాదులను జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా ప్రతి బాధితుడి సమస్యను విని ఎస్పీ, సంబంధిత పోలీస్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి కేసుల ప్రస్తుత స్థితిని తెలుసుకున్నారు.చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా, పారదర్శకంగా, నిర్దిష్ట కాలవ్యవధిలో ఫిర్యాదులను పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి ఫిర్యాదుపై పురోగతిని పర్యవేక్షిస్తూ బాధితులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలకు సత్వర, పారదర్శక, బాధ్యతాయుత పోలీసింగ్ అందించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పోలీస్ గ్రీవెన్స్ డేను సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి ఫిర్యాదును నిష్పాక్షికంగా విచారించి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రతి ఫిర్యాదుదారుడికి న్యాయం జరిగేలా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు.

పోచమ్మ ఆలయం వెనుక యువకుడి హత్య కేసులో ఇద్దరికి జీవిత ఖైదు

పెట్రోల్ పోసి నిప్పంటించి హత్య చేసిన నిందితులకు రూ.5 వేల చొప్పున జరిమానా



సైబరాబాద్, నవంబర్ 16 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో 2015లో జరిగిన యువకుడి హత్య కేసులో ఇద్దరు నిందితులకు న్యాయస్థానం జీవిత ఖైదు విధించింది. నిందితులు నితాయ్ రాకేష్ (33), షేక్ బాబర్ జానీ (34)లకు కఠిన కారాగార జీవిత ఖైదుతో పాటు ఒక్కొక్కరికి రూ.5 వేల చొప్పున జరిమానా విధిస్తూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కూకట్‌పల్లిలోని-3 అదనపు జిల్లా సెషన్స్ జడ్జి, ప్రిన్సిపల్ ఫ్యామిలీ కోర్టు న్యాయమూర్తి ఎం. వెంకటేశ్వరరావు తీర్పు వెలువరించారు. 2015 సెప్టెంబర్ 27న తెల్లవారుజామున 3.30 గంటల సమయంలో జగద్గిరిగుట్ట మక్కాంనగర్‌లోని పోచమ్మ ఆలయం వెనుక మెదిది ఆనంద్ కుమార్ (23)పై నిందితులు పెట్రోల్ పోసి నిప్పంటించారు. ఏ1 రాకేష్ తన సోదరి వివాహం కోసం తీసుకోవాలనుకున్న రూ.లక్ష అప్పు విషయంలో ఏర్పడిన వివాదాలు, పాత కక్షల నేపథ్యంలో ఈ హత్యకు పాల్పడినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. తీవ్ర కాలిన గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సెప్టెంబర్ 28న ఆనంద్ కుమార్ మృతి చెందాడు. ఈ కేసులో 2015 సెప్టెంబర్ 30న నిందితులను అరెస్టు చేసిన పోలీసులు దర్యాప్తు పూర్తి చేసి చార్జిషీట్ దాఖలు చేశారు. విచారణ అనంతరం న్యాయస్థానం నిందితులను దోషులుగా నిర్ధారించింది. కేసు దర్యాప్తులో జగద్గిరిగుట్ట ఇన్‌స్పెక్టర్ సిహెచ్ కుశాల్కర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు జి.వి.కె. రామకృష్ణ, డి.ఉపేందర్ కృషి చేశారు. ఈ వివరాలను సైబరాబాద్ డీసీపీ క్రైమ్స్ వెల్లడించారు.

ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి నానమ్మ దశదిన కర్మలో పాల్గొన్న పీసీసీ డెలిగేట్: తంగాళ్ళపల్లి రవి కుమార్

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి భువనగిరి నవంబర్ 16 (లోకల్ గైడ్) : భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి నానమ్మ చామల రంగనాయకమ్మ దశదిన కర్మ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ తంగాళ్ళపల్లి రవి కుమార్ పాల్గొని, వారి చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం ఎంపీ గారిని పరామర్శించి సానుభూతి తెలిపారు.

ఇది ప్రజా ప్రభుత్వం : మంత్రి శ్రీహరి

అసరా పెన్షన్లు ప్రాసీడింగ్ల పంపిణీ



నారాయణపేట నవంబర్ 16: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని ప్రజల అవసరాలకు అనుగుణం గా పథకాలు అమలు చేస్తోందని రాష్ట్ర పౌడి పరిశ్రమ, యువజన క్రీడలు, మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు.సోమవారం మక్తల్ లోని ద్వారకా ఫంక్షన్ హాల్ లో ఆసరా పెన్షన్ల ప్రాసీడింగ్ల పంపిణీ కార్యక్రమం డాక్టర్ వాకిటి శ్రీహరి చేతులమీదుగా మాగనూరు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ లకు కలిపి సుమారు 307 ఆసరా పెన్షన్ల ప్రాసీడింగ్ల పంపిణీ చేశారు. ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభు త్వ పరమావధిగా ఇలాంటి సంక్షేమ పథకాలు మరెన్నో ప్రవేశపెట్టిందని మంత్రి పేర్కొన్నారు.

రైతాంగ ఐక్యపోరాటంతోనే కార్పొరేట్ శక్తుల కుట్రలకు చరమగీతం.

మూడు నల్ల వ్యవసాయ చట్టాలను వెనక్కి కొట్టిన స్ఫూర్తితో మరో పోరాటానికి సిద్ధం కావాలి.

రైతులకు నెలకు రూ.10 వేల పింఛన్.. జ2+50 శాతం మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలి.

ఓటు హక్కు నుంచి భూమి హక్కు వరకు పేదల హక్కుల పరిరక్షణకు ఉద్యమించాలి.

ఏఐకేఎస్ 36వ జాతీయ మహాసభలో అఖిల భారత కిసాన్ సభ ప్రధాన కార్యదర్శి రావుల వెంకటయ్య సందేశం.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ : దేశ వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను రైతాంగ ఐక్యపోరాటాలతో తిప్పికొట్టాలని లిఅఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్-సిపిఐ అనుబంధం) ప్రధాన కార్యదర్శి రావుల వెంకయ్య పిలుపునిచ్చారు. రైతాంగ ప్రయోజనాలను తాకట్టు పెడుతూ అమెరికా సామ్రాజ్యవాద ఒత్తిళ్లకు కేంద్ర ప్రభుత్వం తలొగ్గుతోందని విమర్శించారు. రైతుల ప్రయోజనాలకు విఘాతం కలిగించే భారత్--అమెరికా వ్యవసాయ వాణిజ్య ఒప్పందాన్ని అడ్డుకోవాలని, భారత వ్యవసాయాన్ని అమెరికా సబ్సిడీ ఉత్పత్తులకు దంపింగ్ యార్డుగా మార్చే ప్రయత్నాలను సాగనివ్వబోమని స్పష్టం చేశారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో నవంబర్ 15 నుంచి 18 వరకు జరుగుతున్న అఖిల భారత కిసాన్ సభ 36వ జాతీయ మహాసభలకు హాజరై అభినందన తమ సందేశం ఇచ్చారు. 2020--21లో దేశవ్యాప్తంగా రైతులు సాగించిన చారిత్రాత్మక పోరాటంతో మూడు నల్ల వ్యవసాయ చట్టాలను కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోక తప్పలేదని గుర్తుచేశారు. ఏడాదికి పైగా ఢిల్లీ సరిహద్దుల్లో లక్షలాది మంది రైతులు ఎండలు, చలిని లెక్కచేయకుండా పోరాడారని, ఈ ఉద్యమంలో 700 మందికి పైగా రైతులు ప్రాణాలు కోల్పోయినా వెనుకడుగు వేయలేదని పేర్కొన్నారు. రైతాంగ ఐక్యత, పట్టుదల ముందు భారీ మెజారిటీ ఉన్న కేంద్ర ప్రభుత్వం సైతం తలవంచిందని తెలిపారు.రైతులు పండించిన పంటలకు పెట్టుబడి వ్యయంపై 50 శాతం అదనంగా కలిపి కనీస మద్దతు ధర (జ2+50 శాతం) ప్రకటించడమే కాకుండా దానికి చట్టబద్ధమైన హామీ కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రతి రైతుకు నెలకు రూ.10 వేల పింఛన్ ఇవ్వాలని, వ్యవసాయ కార్మికులకూ పింఛన్లు కల్పించాలని కోరారు. రైతుల సమగ్ర రుణమాఫీ, గ్రామీణ ఉపాధి హామీ చట్టం పునరుద్ధరణ, వీబి -జి రామ్ జి చట్టం రద్దు, విద్యుత్ సవరణ బిల్లు ఉపసంహరణ వంటి డిమాండ్ల సాధనకు ఐక్య ఉద్యమాలు నిర్మించాలని పిలుపునిచ్చారు. దేశంలో మతం, కులం పేరుతో ప్రజలను విభజిస్తూ కార్పొరేట్ సంస్థలకు దేశ సంపదను కట్టబెడుతున్నారని విమర్శించారు. నిరుద్యోగం, ధరల పెరుగుదల, గ్రామీణ సంక్షోభం ప్రజలను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తున్నాయని పేర్కొన్నారు. మరోవైపు ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (సర్) పేరుతో పేదలు, దళితులు, ఆదివాసీలు, మైనారిటీలు, వలస కార్మికుల ఓటు హక్కుకు ముప్పు ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. తొలగించిన ప్రతి ఓటును తిరిగి చేర్చాలని, రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కాపాడేందుకు గ్రామస్థాయి నుంచి ఉద్యమించాలని కోరారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నల్లగొండ గడ్డ చారిత్రక కేంద్రంగా నిలిచిందని, 1946 నుంచి 1951 వరకు సాగిన ఆ పోరాటంలో సుమారు 4 వేల మంది ప్రాణత్యాగం చేశారని గుర్తుచేశారు. దాదాపు 10 లక్షల ఎకరాల భూమిని రైతులు స్వాధీనం చేసుకోవడంతోపాటు సుమారు 3 వేల గ్రామాలను భూస్వామ్య పెత్తందారీ పాలన నుంచి విముక్తి చేశారని పేర్కొన్నారు.చంద్ర రాజేశ్వరరావు, మగ్దూమ్ మోహినుద్దీన్,రావి నారాయణరెడ్డి,బద్దం ఎల్లారెడ్డి,పుచ్చలపల్లి సుందరయ్య,చాకలి ఐలమ్మ, బొమ్మగాని ధర్మ భిక్షం,మల్లు స్వరాజ్యం వంటి మహనీయుల పోరాట స్ఫూర్తి నేటి రైతాంగ ఉద్యమాలకు మార్గదర్శకమని అన్నారు. కిసాన్ సభ స్థాపించి 90 ఏళ్లు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ప్రారంభమై 80 ఏళ్లు పూర్తవుతున్న చారిత్రక సందర్భంలో నల్లగొండలో మహాసభలు నిర్వహించడం విశేషమన్నారు. రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికులు, విద్యార్థులు ఐక్యంగా ఉద్యమిస్తే ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టవచ్చని తెలిపారు. ప్రజాస్వామ్యం, లౌకికవాదం, రాజ్యాంగ పరిరక్షణకు రైతాంగాన్ని గ్రామగ్రామాన సమీకరించాలని, సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో పోరాటాలను మరింత ఉధృతం చేయాలని రావుల వెంకయ్య పిలుపునిచ్చారు.

ఐజేయు ఎన్నికల్లో పేట జర్నలిస్టుల విజయ బావుటా

జాతీయ స్థాయిలో ముగ్గురికి..

రాష్ట్ర కౌన్సిల్‌లో నలుగురికి స్థానం

జిల్లా జర్నలిస్టుల్లో హర్షాతిరేకం









నారాయణపేట నవంబర్ 16 : ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయు) ఎన్నికల్లో నారాయణపేట జిల్లాకు చెందిన జర్నలిస్టు లు సత్తా చాటారు. జాతీ య, రాష్ట్ర స్థాయిల్లో కీలకమైన ప్రతినిధి స్థానాలను దక్కించుకుని జిల్లా జర్నలిస్టుల విజయ బావుటాను ఎగురవేశారు. ఐజేయు జాతీయ మెంబ ర్లుగా ముగ్గురు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా మరో నలుగురు ఎన్నిక కావడం తో నారాయణపేట జిల్లా జర్నలిస్టుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.ఐజేయు జాతీయ మెంబ ర్లుగా వారధి నవీన్ కుమా ర్, అవుటి రాజశేఖర్, కోస్గి మోహన్ ఎన్నికయ్యారు. అదేవిధంగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా శ్రీధర్ సర్గం, మహమ్మద్ జహీర్ సోఫీ, ఉట్కూర్ ఎల్లారెడ్డి, మక్తల్ విజయ్ కుమార్ గౌడ్ ఎన్నికై తమ ప్రతినిధిత్వా న్ని చాటుకున్నారు. జిల్లాకు చెందిన ఏడుగురు జర్నలిస్టులు జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో ప్రాతిని ధ్యం వహించే అవకాశం దక్కించుకోవడం పట్ల జర్నలిస్టు వర్గాల్లో ఆనందం వ్యక్తమవుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తున్న జర్నలిస్టు లకు సంఘటిత వేదికల్లో గుర్తింపు లభించడం సంతో షకరమని పలువురు అభిప్రాయపడుతున్నారు. జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం, వృత్తిపరమైన స్వేచ్ఛ, ఉద్యోగ భద్రత, అక్రిడిటేషన్లు, ఆరోగ్య భద్రత వంటి అంశాలపై ఐజేయు వేదికగా తమ గళాన్ని వినిపించేందుకు ఎన్నికైన ప్రతినిధులకు అవకాశం లభించనుంది. ముఖ్యంగా గ్రామీణ జర్నలిస్టులు ఎదుర్కొంటు న్న సమస్యలను జాతీయ, రాష్ట్ర స్థాయి నాయకత్వం దృష్టికి తీసుకెళ్లడంలో వీరి ప్రాతినిధ్యం ఉపయోగపడు తుందని జిల్లా జర్నలిస్టులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నా రు.ఈ సందర్భంగా ఎన్నికైన ప్రతినిధులకు జిల్లా జర్నలి స్టులు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తూ, నారాయణపేట జిల్లా సమస్యలను రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రస్తావిం చాలని ఆకాంక్షించారు. ఒకే జిల్లాకు చెందిన ఏడుగురు జర్నలిస్టులు ఐజేయు జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో ప్రాతినిధ్యం దక్కించుకోవడం జిల్లాలో జర్నలిజం రంగానికి గుర్తిం పు లభించిన సందర్భమని పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఇందుకు సహకరిం చిన టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్ లకు ఈ సందర్భంగా ప్రత్యే క ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా జాతీయ, రాష్ట్ర సభ్యులుగా ఎన్నుకో వడంలో సహకరించిన నారాయణపేట జర్నలి స్టులకు ప్రత్యేక ధన్యవా దాలు తెలిపారు.

మక్తల్‌లో రూ.25 కోట్లతో అధునాతన స్టేడియం నిర్మాణం

మంత్రి వాకిటి శ్రీహరి



నారాయణపేట నవంబర్ 16: మక్తల్ పట్టణాన్ని క్రీడా రంగంలో రాష్ట్రస్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందేలా తీర్చిదిద్దడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇందులో భాగం గా మక్తల్ పట్టణంలో 25 కోట్ల వ్యయంతో నూతనం గా నిర్మించనున్న అధునా తన స్టేడియం కోసం క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, నారాయణపేట జిల్లా కలెక్టర్ ప్రియాంకతో కలిసి సోమవారం మక్తల్ గ్రౌండ్‌లో స్థలాన్ని పరిశీలించారు. అన్ని రకాల క్రీడలకు అను వుగా, ఆధునిక సౌకర్యా లు, అంతర్జాతీయ ప్రమా ణాలకు అనుగుణమైన వసతులతో స్టేడియాన్ని నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు మంత్రి తెలిపారు. స్టేడియం నిర్మా ణానికి అడ్డుగా ఉన్న ప్రభు త్వ డిగ్రీ కళాశాల, ఇండోర్ స్టేడియం భవనాల తొలగిం పుపై కలెక్టర్‌కు పలు సూచ నలు చేశారు.గత ప్రభుత్వ హయాంలో సరైన ప్రణాళిక లేకుండా డిగ్రీ కళాశాల, ఇండోర్ స్టేడియం భవనా లను నిర్మించారని మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఇరిగేషన్ కార్యాలయం వద్ద అన్ని మౌలిక సదుపాయా లతో నూతన ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనాన్ని నిర్మి స్తున్నట్లు మంత్రి స్పష్టం చేశారు.ప్రస్తుత గ్రౌండ్‌లో ఉన్న కళాశాల, ఇండోర్ స్టేడియం భవనాలను తొల గించి, స్టేడియం నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ ప్రియాంక తో కలిసి మంత్రి ఖోలో ఇండియా బ్రోచర్లను ఆవిష్కరించారు.

పాదుక దర్శనం భక్తి, వినయం, ధర్మానికి ప్రతీక

ఆధ్యాత్మిక విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలి --

పట్లోళ్ల కార్తీక్ రెడ్డి

జల్పల్లిలో రామానందాచార్య సంప్రదాయ సేవా సమితి ఆధ్వర్యంలో పాదుక దర్శన కార్యక్రమం



లోకల్ గైడ్ ప్రతినిధి రంగారెడ్డి జిల్లా, నవంబర్ 16 : మానవ జీవితంలో ఆధ్యాత్మికత, భక్తి, వినయానికి ఎంతో ప్రాధాన్యత ఉందని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అన్నారు. పాదుక దర్శనం అనేది కేవలం ఒక ఆచారం మాత్రమే కాదని, గురుభక్తికి, ధర్మనిష్ఠకు, ఆధ్యాత్మిక చింతనకు ప్రతీక అని పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని జల్పల్లి డివిజన్ మరాఠా భవన్‌లో రామానందాచార్య సంప్రదాయ సేవా సమితి రంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పాదుక దర్శన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికి సంప్రదాయబద్ధంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ సనాతన ధర్మ సంప్రదాయంలో పాదుకలకు విశిష్టమైన స్థానం ఉందన్నారు. గురువులు, తల్లిదండ్రులు, మహాత్ముల పాదాలు గౌరవం, భక్తి, వినయానికి ప్రతీకలుగా భావిస్తామని తెలిపారు. గురువుల పాదుకలను దర్శించుకోవడం ద్వారా వారి బోధనలు, ఆశయాలు, ఆధ్యాత్మిక మార్గదర్శకత్వాన్ని స్మరించుకుంటామని వివరించారు. రామాయణంలో శ్రీరామచంద్రుడు వనవాసానికి వెళ్లిన సమయంలో భరతుడు శ్రీరాముని పాదుకలను అయోధ్య సింహాసనంపై ఉంచి, తాను కేవలం ఆయన ప్రతినిధిగా రాజ్యపాలన చేసిన సంఘటన పాదుకల గొప్పతనానికి నిదర్శనమన్నారు. ఈ ఘట్టం అన్నదమ్ముల ప్రేమ, త్యాగం, భక్తి, ధర్మనిష్ఠలకు ప్రతీకగా నిలిచిందని పేర్కొన్నారు. పాదుక దర్శనం మనిషిలో అహంకారాన్ని తగ్గించి వినయం, భక్తిభావం, ప్రశాంతతను పెంపొందిస్తుందని అన్నారు. గురువుల పాదుకలను పూజించడం అంటే వారి జ్ఞానాన్ని, బోధనలను గౌరవించి వారు చూపిన మార్గంలో నడవడమేనని తెలిపారు. ధర్మం, సత్యం, సేవ, మానవత్వం వంటి విలువలను జీవితంలో ఆచరించడమే నిజమైన గురుసేవ అని పిలుపునిచ్చారు. పాదుకల వెనుక దైవత్వం, ధర్మం, భక్తి, గురువుల ఆశీస్సులు దాగి ఉన్నాయని, ప్రతి ఒక్కరూ మంచి ఆలోచనలు, మంచి పనులతో ధర్మబద్ధమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని కార్తీక్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో కాటేదాన్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్. వెంకటేష్, గుమ్మడి కుమార్, రాము యాదవ్, మాజీ కౌన్సిలర్ శంకర్, సుభాష్, కృష్ణారెడ్డి, జనార్దన్, సయ్యద్ పటేల్, అక్కిం, రఘు యాదవ్, నర్సింగ్, రాజేష్ యాదవ్, మైసిరెడ్డి, వాసుబాబు, సైహద్రి, సునీల్, అర్జున్, శేఖర్ తదితర స్థానిక నాయకులు, కార్యకర్తలు, భక్తులు, అభిమానులు పాల్గొన్నారు.

నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలి

భవన నిర్మాణ కార్మికుల హక్కులు. సంక్షేమ పథకాలను యథావిధిగా కొనసాగించాలి

శివరాంపల్లిలో నేతాజీ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన

లోకల్ గైడ్ ప్రతినిధి:రంగారెడ్డి జిల్లా, నవంబర్ 16,,: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు, హక్కులను యథావిధిగా కొనసాగించాలని నేతాజీ భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శివరాంపల్లిలో సంఘం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ కార్యదర్శి ముడావత్ రేఖ్యా నాయక్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం వెల్ఫేర్ బోర్డు ద్వారా అందుతున్న ప్రయోజనాలన్నీ ఎలాంటి ఆటంకం లేకుండా కొనసాగించాలని కోరారు. సాధారణ మరణానికి అందించే పరిహారాన్ని రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచాలని, ప్రతి కార్మికుడికి లేబర్ కార్డు అందించాలని డిమాండ్ చేశారు. అలాగే 55 సంవత్సరాలు నిండిన కార్మికులకు నెలకు రూ.9 వేల పింఛన్ మంజూరు చేయాలని, భవన నిర్మాణ కార్మికులకు సొంత ఇళ్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వమే ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న సుమారు 13 లక్షల మంది కార్మికుల లేబర్ కార్డులను యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించాలని, పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్మికులు ఉపాధి కోసం వేచి ఉండే అడ్డాల వద్ద తాగునీరు, మరుగుదొడ్లు తదితర కనీస మౌలిక వసతులు కల్పించాలని కోరారు. కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యలను పరిష్కరించాలని రేఖ్యా నాయక్ విజ్ఞప్తి చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సంఘం కోశాధికారి కుక్కల శంకర్, యూనియన్ నాయకులు బాణావత్ శంకర్, మేస్త్రీ వెంకటేష్, గుర్రంపల్లి రాములు, లక్ష్మణ్, పాండు, హరిబాబు, సావిత్రి, పెంటమ్మ, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

కంటి చూపు మందగించిన వారికి కొండంత అండగా లయన్స్ క్లబ్!

ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

52 మందికి కంటి పరీక్షలు.. 18 మందికి శస్త్రచికిత్సల కోసం తరలింపు



లోకల్ గైడ్ఆమనగల్లు, నవంబర్ 16: కంటి చూపు మందగించిన వృద్ధులు, పేదలకు లయన్స్ క్లబ్ కొండంత అండగా నిలుస్తోందని లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ లయన్ నటరాజ్ బి. యాదయ్య గుప్త అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు, రామ్‌రెడ్డి లయన్స్ కంటి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో పట్టణంలోని రామ్‌రెడ్డి లయన్స్ విజన్ సెంటర్‌లో సోమవారం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ కళ్ల పరిశుభ్రత పాటిస్తూ చూపును కాపాడుకోవాలని, క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అదేవిధంగా మరణానంతరం నేత్రదానం చేయడం ద్వారా చూపులేని వారికి కొత్త జీవితాన్ని ప్రసాదించిన వారమవుతామని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ నేత్రదానానికి ముందుకు వచ్చి కంటి చూపులేని వారికి ఈ అందమైన ప్రపంచాన్ని చూపించేందుకు తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ శిబిరంలో కంటి వైద్యులు ఎం. చంద్రశేఖర్ 52 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. వీరిలో 18 మందిని కంటిలో కృత్రిమ కటకం అమర్చే శస్త్రచికిత్సల నిమిత్తం రామ్‌రెడ్డి లయన్స్ కంటి

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చిలకమర్రి రెండ్డి

గ్రామాల అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలి

ఆమనగల్లు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం





లోకల్ గైడ్ ఆమనగల్లు, నవంబర్ 16 : రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రత్యేక అధికారి అధ్యక్షతన మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల పరిధిలోని వివిధ గ్రామాలకు సంబంధించిన ప్రజా సమస్యలు, అభివృద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో నెలకొన్న తాగునీటి సమస్యలు, అంతర్గత రహదారులు, పారిశుధ్యం, విద్య, వైద్యం, వ్యవసాయం, విద్యుత్ సరఫరా, ఉపాధి హామీ పనులు తదితర అంశాలపై శాఖల వారీగా సమీక్షించినట్లు సమావేశ అజెండా ఆధారంగా తెలియజేయబడింది. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అర్హులైన ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోవాలని, గ్రామాల అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో సూచించారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ, పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మండల పరిధిలోని వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, పంచాయతీరాజ్, రెవెన్యూ, వ్యవసాయ, విద్య, వైద్య, విద్యుత్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత

-- జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



ప్రజల సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ, ప్రజావాణి ద్వారా స్వీకరించిన ప్రతి దరఖాస్తును సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చి అర్జీలు సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో స్వీకరించిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. దరఖాస్తుల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా, ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 96 ఫిర్యాదులు అందగా, వాటిలో రెవెన్యూ శాఖకు సంబంధించి 54, ఇతర శాఖలకు సంబంధించి 42 దరఖాస్తులు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ కె. కిరణ్మయి, జిల్లా రెవెన్యూ అధికారి శారద దేవి, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

జిల్లా పౌర సంబంధాల అధికారి, రంగారెడ్డి జిల్లా గారిచే జారీ చేయనైనది.

రాందాస్ నాయక్ సహకారం.. టోనీ నాయకత్వంలో సింగరేణిలో సంక్షేమానికి పెద్దపీట!

సర్పంచ్ టోనీ, ఎంపీడీఓ పద్మ చేతుల మీదుగా లబ్ధిదారులకు ఆసరా పింఛన్లు, నూతన రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ



కారేపల్లి, నవంబర్ 16 (లోకల్ గైడ్ న్యూస్) : గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సింగరేణి గ్రామంలో సర్పంచ్ మేదరి వీరప్రతాప్ (టోనీ) ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. స్థానిక ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సహకారం, మార్గదర్శకత్వంతో గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నారు. ఈ క్రమంలో సింగరేణి గ్రామంలో సర్పంచ్ మేదరి టోనీ, మండల ఎంపీడీఓ పద్మ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వారిద్దరూ స్వయంగా లబ్ధిదారులకు ఆసరా పింఛన్లు, నూతన రేషన్ స్మార్ట్ కార్డులను అందజేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన పేద ప్రజలకు చేరడం ద్వారా వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కలుగుతుందని తెలిపారు. ముఖ్యంగా వృద్ధులు, దివ్యాంగులు, నిరుపేద కుటుంబాలకు ఆసరా పింఛన్లు ఎంతో తోడ్పాటునందిస్తాయని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి సంక్షేమ పథకాల అమలుతో పాటు గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని సర్పంచ్ టోనీ తెలిపారు. ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సహకారంతో సింగరేణి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా బాధ్యతగా పనిచేస్తామని పేర్కొన్నారు. గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాల్లో సింగరేణి గ్రామాన్ని ఆదర్శంగా నిలిపేందుకు ముందుకు సాగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నెహ్రూ, పాలకవర్గ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మైనారిటీ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద స్థలాన్ని పరిశీలించిన పోలీస్ కమిషనర్...

రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలి....

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని హాజీపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జాతీయ రహదారి 63 గుడిపేట పెట్రోల్ పంపు సమీపంలో ఈనెల 7న జరిగిన ఘోర రోడ్డు ప్రమాద స్థలాన్ని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సోమవారం పరిశీలించారు.ప్రమాదం జరిగిన తీరును,ప్రమాదానికి దారితీసిన పరిస్థితులను,ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను హాజీపూర్ ఎస్ఐ కిరణ్ కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని,ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్ స్పాట్‌లను గుర్తించి,అవసరమైన హెచ్చరిక బోర్డులు,రేడియం సూచికలు,వేగ నియంత్రణ చర్యలు ఏర్పాటు చేసేలా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా అవగాహన కల్పించాలని,అతివేగం,నిర్లక్ష్యపు డ్రైవింగ్,ప్రమాదకర ఓవర్‌టేకింగ్‌ను నియంత్రించేందుకు నిరంతరం వాహన తనిఖీలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.చలికాలం కావడంతో రాత్రి వేళల్లో తెల్లవారుజామున వాహనదారులు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ముఖ్యంగా జాతీయ రహదారులపై ప్రమాదాల నివారణకు పోలీసు నిఘా,పెట్రోలింగ్‌ను ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు.

ఆప్తులకు అండగా నిలిచిన కరుణామయులు...

రోడ్ ప్రమాద ఘటనలో బాధితులకు అండగా నిలిచిన కొండుర్గ్ యువత..

మొన్నటి కొండుర్గ్ రోడ్ ప్రమాదంలో ప్రయాణికుల ఇబ్బందులను తీర్చిన చైతన్య మూర్తులు..

పోలీస్ అధికారులచే ప్రజలచే జేజేలు పొందుతున్న ఆ ఇద్దరు సామాన్యులు...



లోకల్ గైడ్ న్యూస్ 16 కొండుర్గ్ : శుక్రవారం రాత్రి స్థానిక కొండుర్గ్ బస్టాండ్ ముందు గోర రోడ్ ప్రమాదంలో ఒక మహిళ మరణం సంభవించిన సంఘటన మందరికి తెలుసు కానీ అట్టి ప్రమాద ఘటనను చూసి అందరూ మాకెందుకులే అనుకున్నారు కానీ ఆ ఇద్దరు సామాన్య ప్రజలు మాత్రం మానవత్వంతో చలించి పోలీసులకు సహకరిస్తూ అక్కడి ప్రయాణికులకు ప్రజలకు ఎలాంటి రవాణ ఇబ్బందులు కలగకుండా సేవా చేశారు,, నేడు వారి సేవలను ప్రతి ఒక్కరు మనస్ఫూర్తిగా అభినందిస్తున్నారు వారు ఎవ్వరో కాదు కొండుర్గ్ గ్రామ నివాసులు ఒకరు జిల్లెళ్ళ జంగయ్య వృతి రీత్యా ప్రథమ చికిత్స కేంద్రం నిర్వాహకులు ,మరొకరు ఆటో నరసిహ్మ,,వీరిద్దరినీ కొండుర్గ్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎస్ఎస్ వర ప్రసాద్ ఆపత్కాలంలో.వారు అందించిన ధైర్య సాహసాలను సేవలను కొనియాడుతూ పూలమాల శాలువాలతో సత్కరించి నగదు పురస్కారం అందించారు ఈసందర్భంగా కొండుర్గ్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎస్ఎస్ వర ప్రసాద్ మాట్లాడుతూ మొన్నటి ప్రమాద సమయంలో రహదారిపై ట్రాఫిక్ జామ్ కాకుండా పోలీసులకు సత్వర సహకారం అందించిన జిల్లెల్ల జంగయ్య సేవలు మరువలేనివనీ అదేవిధంగా,మృతదేహాన్ని త్వరితగతిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడంతో పాటు, రహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా తదుపరి ప్రమాదాలు జరగకుండా పోలీసులకు సహకరించిన ఆటో డ్రైవర్ నరసింహ సేవలు ఎంతో ప్రశంసించదగినవి ఆయన అన్నారు రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులకు సహాయం చేయడం,పోలీసులకు సమాచారం అందించడం,ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా సహకరించడం ప్రతి ఒక్కరి నైతిక సామాజిక బాధ్యత అని ఆపద సమయంలో మానవతా దృక్పథంతో చలించి స్పందించి . ప్రమాద బాధితులకు సహాయం చేయండి -- ప్రాణాలను కాపాడండి.అని మానవత దృపథాన్ని చాటుతూ ఆప్తులకు అండగా నిలవాలని ఆయన తెలిపారు..ఈ కార్యక్రమంలో తెలంగాణ లారీ ట్రాన్స్‌పోర్ట్ ఓనర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,శ్రీరంగాపూర్‌కు చెందిన సయ్యద్ సాదిక్ ఏ,ఎస్ఐ ఛత్రియ నాయక్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల నోటికాడి ముద్ద లాక్కుంటారా

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వండి

శభాష్ అనిపించుకోండి

మాజీమంత్రి పువ్వాడ అజయ్ కుమార్

ముగ్గురు మంత్రుల దృష్టికి తీసుకువెళ్తా

డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్

జర్నలిస్టులకు అన్యాయం చేస్తే ఫెన్సింగ్ తొలగించుడే

బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవ్ వాసుదేవ్

జర్నలిస్టుల కాలనీకి సీఎం శంకుస్థాపన చేయాలి

తెలంగాణ జర్నలిస్టు ఫోరం జిల్లా అధ్యక్షులు

అకుతోట ఆదినారాయణ

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు దక్కేవరకు

వారికి అండగా ఉంటాం

పలు రాజకీయ పార్టీ నేతల భరోసా

ఖమ్మం కలెక్టరేట్ ఎదుట టి జె ఎఫ్ జర్నలిస్టుల ధర్నా

..కలెక్టర్ కు వినతి





ఖమ్మం నవంబర్ 16: లోకల్ గైడ్ :జర్నలిస్టుల నోటికాడి ముద్దను లాక్కుంటారా? వారివి గొంతెమ్మ కోరికలు కావు. గత కెసిఆర్ ప్రభుత్వంలో ఖమ్మం జర్నలిస్టులకు 23.2 ఎకరాల స్థలాన్ని హౌసింగ్ సొసైటీకి కేటాయిస్తూ క్యాబినెట్ ఆమోదం పొందింది. వాటిని అమలు చేయాల్సిన బాధ్యత ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులపై ఉందని బి ఆర్ ఎస్ మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఖమ్మం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. జర్నలిస్టులు చేపట్టిన ధర్నా కార్యక్రమానికి కాంగ్రెస్, బి ఆర్ ఎస్, బిజెపి, సిపిఐ, సిపిఎం, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ, మాస్ లైన్, జనసేన పార్టీ,కవిత టిఆర్ఎస్ పార్టీ, ఆధార్ పార్టీ తోపాటు విద్యార్థి, యువజన, కుల సంఘాల నేతలు తరలివచ్చి జర్నలిస్టులు చేపట్టిన ధర్నాలో పాల్గొని తమ సంపూర్ణ మద్దతును తెలియజేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ... ఖమ్మం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఆనాడు కెసిఆర్ స్వయంగా ఖమ్మం సభలో ప్రకటించి ఇచ్చిన మాట ప్రకారం క్యాబినెట్లో ఆమోదం పొంది జీవో 147ను విడుదల చేసి 23.2 ఎకరాల ఎన్ఎస్పి స్థలాన్ని కేటాయించడం జరిగిందని అన్నారు. దురదృష్టవశాత్తు ఎన్నికల రావటంతో అప్రక్రియ నిలిచిపోయిందని అన్నారు. ఆ ఎన్నికల్లో తిరిగి బి ఆర్ ఎస్ గెలిచి ఉంటే ఈపాటికి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు వచ్చేవని వివరించారు. ఒక్క కన్నుతో ఖమ్మం జిల్లాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి జర్నలిస్టులకు జీవో తీసుకువచ్చానని, కానీ ముగ్గురు మంత్రులు ఖమ్మంలో ఉండి ఆరు కండ్లతో జర్నలిస్ట్ కాలనీ ఎందుకు నిర్మించలేకపోయారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. రాజకీయాలు ముఖ్యం కావని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి శభాష్ అనిపించుకోవాలని సూచించారు.

ముగ్గురు మంత్రుల దృష్టికి తీసుకు వెళ్తా

డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్

ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ... జర్నలిస్టులు చేస్తున్న పోరాటం న్యాయబద్ధమైనదని, ఎంతోకాలంగా సమస్య పరిష్కారం కావడం లేదని, వారి సమస్య పరిష్కారం కోసం ఖమ్మం జిల్లాలోని ముగ్గురు మంత్రుల దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే ఆ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. త్వరలో ముఖ్యమంత్రి ఖమ్మం జిల్లా పర్యటనకు వస్తున్నారని, ముఖ్యమంత్రి చేత తీపి కబురు అదే విధంగా తన వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు.

జర్నలిస్టులది న్యాయబద్ధమైన డిమాండ్

ఖమ్మం అర్బన్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి జర్నలిస్టులది న్యాయబద్ధమైన డిమాండ్ అని, ఎన్నో ఏండ్లుగా వారు పోరాటం చేస్తున్నారని ఆ సమస్య పరిష్కారానికి పరిష్కారం చూపించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కాలయాపన చేయటం వల్ల మంచిది కాదన్నారు. మంత్రి తుమ్మల తన ఇంటి వద్దకు వచ్చిన సందర్భంలో జర్నలిస్టులతో చర్చించటం జరిగిందని గుర్తు చేశారు. జర్నలిస్టులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

పెన్సింగ్ తొలగించుడే:బిజెపి నేతలు

జర్నలిస్టులకు కేటాయించిన స్థలానికి కొంతమంది ముళ్ళ కంచ వేయించారని, జర్నలిస్టులకు దక్కాల్సిన ఇళ్ల స్థలాలు సీఎం పర్యటన వచ్చేనాటికి ప్రకటన వెల్లువడక పోతే వేసిన ఫెన్సింగ్ తొలగించుడేనని బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవ్, బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరావు అన్నారు. మీరు అధికారంలోకి రావడానికి జర్నలిస్టుల కృషి ఎంతో ఉందని వారిని వారి సేవలను వాడుకొని వదిలివేయటం సమంజసం కాదని పేర్కొన్నారు. న్యాయబద్ధమైన జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులు ఏ కార్యక్రమం చేపట్టిన వారికి సంపూర్ణ మద్దతు ఉంటుందని భరోసా ఇచ్చారు.

సమస్య పరిష్కారమయ్యే వరకు దశల వారి ఉద్యమాలు

టి జే ఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ చిర్రా రవి మూడు దశాబ్దాలుగా జర్నలిస్టులు ఇళ్ల స్థలాల కోసం ఇళ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్నారని, గత ప్రభుత్వం జీవో జారీ చేస్తూ క్యాబినెట్ ఆమోదం పొంది 23 ఎకరాల రెండు కుంటల స్థలాన్ని కేటాయించిందని వాటిని అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర క్యాబినెట్లో ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు ఉండి కూడా ఈ సమస్యను నేటికీ కూడా పరిష్కరించలేకపోవడం బాధాకరం అన్నారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమైందని అటువంటి జర్నలిస్టులను రోడ్డుపాలు చేయటం ఎంతవరకు సమంజసం అని అన్నారు. ముఖ్యమంత్రి ఖమ్మం జిల్లా చెందిన ముగ్గురు మంత్రులు చొరవ తీసుకొని తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలని లేనిపక్షంలో దశల వారి ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు.

ఇంటి స్థలాల ప్రక్రియ ను వేగవంతం చెయ్యాలి :గడల శ్రీనివాస్

ఇంటి స్థలాల ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేయాలని సొసైటీ స్థలాన్ని జనసేన తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గడల శ్రీనివాస్, ఖమ్మం నియోజకవర్గ ఇన్చార్జి మిర్యాల రామకృష్ణ ఈ సందర్భంగా అన్నారు, జర్నలిస్టులు చేపట్టే ఏ కార్యక్రమానికైనా తమ పార్టీ పక్షాన సంపూర్ణ మద్దతు ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమానంతరం జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ కు జర్నలిస్టుల బృందం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు గోంగూర వెంకటేశ్వర్లు, ప్రముఖ న్యాయవాది తిరుమల రావు,టి జె ఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, ప్రశాంత్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, మండుల ఉపేందర్, బిగ్ టీవీ భాస్కర్, ఉదయ్, మందటి వెంకటరమణ, వనం నాగయ్య, కలువకోలను హరీష్ రావు, యలమందల జగదీష్, శర్మ, కె.వి. మోహన్ ,నగర కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కోశాధికారి బిక్కీ గోపి, జర్నలిస్టు నేతలు జీవన్ రెడ్డి, ముత్యాల కోటేశ్వరరావు, పానకాల రావు, తిరుపతి రావు, మహిళా ప్రతినిధులు వంగూరి ఈశ్వరి,రోజా, మాధవి, కిరణ్మయి, సాయి, కళ్యాణ్ నరసింహారావు, కూరపాటి నరేష్, యాదగిరి ,లింగయ్య, నాగ శేఖర్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వర్లు, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, తెలంగాణ రక్షణ సేన జిల్లా అధ్యక్షుడు హుస్సేన్, రాష్ట్ర నాయకులు కిషన్ నాయక్, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య,సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి సి వై.పుల్లయ్య, ఆవుల అశోక్, జార్జి రెడ్డి పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి సురేష్, ఐసా జిల్లా కార్యదర్శి అశోక్, పీడీఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేష్, పీవైఎల్ రాష్ట్ర కార్యదర్శి కోల లక్ష్మీనారాయణ, ఐఎఫ్.టీయు జిల్లా అధ్యక్షుడు గౌని మోహన రావు, పీవోడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీ,

జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఆకట్టుకున్న అరుదైన పుస్తకాల ప్రదర్శన.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ : 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మూడువ రోజైన సోమవారం నల్లగొండ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో అరుదైన పుస్తకాల ప్రదర్శన' ను జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఎన్.ప్రేమ్ కరణ్ రెడ్డి రిబ్బన్ కత్తిరించి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయానికి నాకు విడదీయరాని సంబంధం ఉందని అన్నారు నేను ఉస్మానియా యూనివర్సిటీ లో చదువుకునప్పుడు యూనివర్సిటీ లైబ్రరీ లో చదువుకునే నేను ఈ స్థాయికి వచ్చాను పాఠశాల విద్యార్థులు ప్రతి రోజు లైబ్రరీని సందర్శించి కొత్త పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలి అని అన్నారు ముందుగా విద్యార్థులు ఫోన్ కి దూరం గా ఉండాలి ఉంటేనే మీ భవిష్యత్తు బాగుంటుంది అని అన్నారు నేను జిల్లా పరిషత్తు సి ఈ ఓ గా ఉన్న సమయంలో జడ్పీ నిధులతో ప్రత్యేక లైబ్రరీ ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ స్కూల్ పిల్లలలు వారానికి ఒకసారి అయిన లైబ్రరీ కి వచ్చి చందమామ పుస్తకాలు,పిల్లలలో చదువుకునే అలవాటు ఉంటే భవిష్యత్తులో ఒక స్థాయికి చేరుకుంటారు అని సూచించారు,కాసుల రవికుమార్ మాట్లాడుతూ, గ్రంథాలయంలో దశాబ్దాల నాటి విలువైన, అరుదైన గ్రంథాలతో పాటు పోటీ పరీక్షలకు ఉపయోగపడే ప్రామాణిక పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నేటి యువత, విద్యార్థులు ఇటువంటి అరుదైన పుస్తక సంపదను సద్వినియోగం చేసుకుని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాపోలు జయకర్ తెలంగాణ జన జీవితం గ్రంథాలయానికి పుస్తకాలు అందజేశారు అదే విధంగా పౌర గ్రంథాలయ శాఖ వారు ఆదేశానుసారం నల్లగొండ జిల్లాలోని మొత్తం పాఠశాలలో గ్రంథాలయాలు ఏర్పాటు చేశారు .అందులో భాగంగా స్థానిక ప్రభుత్వ బాయ్స్ హై స్కూల్ లో ప్రత్యేక లైబ్రరీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జి.గ్ర.సం ఉద్యోగుల సంఘం అధ్యక్షులు యం.ఎస్ శ్రవణ్ కుమార్,గ్రంథపాలకురాలు ఆర్. కుసుమశ్రీ,సీనియర్ అసిస్టెంట్ యం.రాజేష్ జూనియర్ అసిస్టెంట్ బి.శ్రీనివాస్,రికార్డ్ అసిస్టెంట్ కె.సృజన రావు,అనిత,మల్లేష్,శారద,యామిని, పాఠకులు పాల్గొన్నారు.

హాజీపూర్ పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల హాజీపూర్ పోలీస్ స్టేషన్‌ను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను,వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను కమిషనర్ పరిశీలించారు.పోలీస్ స్టేషన్ ఆవరణను ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు.అనంతరం పోలీస్ స్టేషన్‌లోని ఫిర్యాదుల స్వీకరణ కేంద్రాన్ని సందర్శించి,అక్కడ ఉన్న బాధితులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఫిర్యాదులు స్వీకరించిన వెంటనే చట్టపరిధిలో విచారణ జరిపి,తగిన చర్యలు తీసుకోవాలని ఎస్ఐ కిరణ్ కుమార్‌ను ఆదేశించారు.ఫిర్యాదుల స్వీకరణ కేంద్రంలోని రికార్డులను పరిశీలించి పనితీరుపై వివరాలు తెలుసుకున్నారు.స్టేషన్ రైటర్,సీసీటీఎన్ఎస్ రైటర్లతో మాట్లాడి కేసుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం,సంబంధిత సమాచారాన్ని అప్‌లోడ్ చేసే విధానం తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు.పెండింగ్ కేసుల దస్త్రాలు,నేర రికార్డులు తదితరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. నమోదైన కేసులు, దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసుల వివరాలపై ఎస్ఐ కిరణ్ కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతు రౌడీషీటర్ల కదలికలపై నిరంతరం నిఘా ఉంచడంతో పాటు,వారిని క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని సూచించారు.పోలీస్ సిబ్బంది ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉండాలని,శాంతిభద్రతల పరిరక్షణలో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరచుగా సందర్శించి ప్రజలతో సత్సంబంధాలను పెంపొందించుకోవడంతో పాటు,స్థానిక సమాచార వ్యవస్థను మరింత పటిష్టం చేసుకోవాలని సూచించారు.అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు రాత్రి వేళల్లో గస్తీని మరింత సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తు వారి సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరించేందుకు కృషి చేయాలని,ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలను అందించాలని సిబ్బందికి సూచించారు.